తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ : fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
14-10-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 254, పేజీలు : 10+4 వెల : 6.50



ఆదివారం గత వారంలోకి ఒకసారి
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



ఆంగ్‌శాన్ సూకీకి 25 యేళ్ల జైలు పొడిగింపు
నడిరోడ్డుపై కాలిన బస్సు 21 మంది సజీవ దహనం
5లో


## వచ్చే జనవరి-ఫిబ్రవరికి అన్ని స్కూళ్లలో ఇంటర్నెట్



- పేద, సామాన్య,మధ్య తరగతి విద్యార్థులకు ఖరీదైన విద్యను అందిస్తున్నాం: సిఎం జగన్
- విద్యా, ఆరోగ్యం, వ్యవసాయరంగాల్లో ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు
- ఎటువంటి వక్రీకరణలను పట్టించుకోం, మా బాటలో లక్ష్యాల వైపు అడుగులు వేస్తాం
- ప్రతి మండలంలో 17 నుంచి నాన్ అకడమిక్ అధికారి నియామకం

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:**విద్యా, ఆరోగ్యం, వ్యవసాయరంగాల్లో తమ ప్రభుత్వ మూడేళ్ళ పాలనలో విప్లవాత్మక మార్పులను తీసుకుని వచ్చామని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఎన్నడులేని రీతిలో ఈ మూడు రంగాలపై డబ్బు ఖర్చుచేసామన్నారు. ప్రభుత్వం తలెత్తుకుని గర్వంగా చెప్పుకునేట్లుగా ఈ మూడు రంగాల్లో పనులు చేసామన్నారు. విద్యారంగంలో కార్పొరేట్‌రంగంలో లేని సంస్కరణలను తీసుకుని వచ్చామన్నారు, పేద, సామాన్య, మధ యతరగతి కుటుంబాల విద్యార్థులు ఖరీదైన విద్యను అభ్యసించేందుకు వీలు కల్పించామన్నారు. దురదృష్టవశాత్తు విపక్షాలు, కొన్ని ప్రసార, ప్రచురణ మాధ్యమాలు తమ ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంను చదవలేక మానేస్తున్నారంటూ వక్రీకరణ చేస్తున్నారన్నారు. ఇలాంటి వక్రీకరణ చేయడం వెనుక ఉద్దేశం ఏంటన్నారు. మంచి మాటలు చెప్పి. పిల్లల భవిష్యత్తుకు నైతిక స్థైర్యాన్నివ్వాలన్నారు. అయినప్పటికి వారు బాధ్యతయుతంగా వ్యవహారించకుండా వక్రీకరిస్తున్నారంటే ఆశ్చర్యం వేస్తోందన్నారు. ఇటువంటి వాటిని ఎదుర్కొంటూ తమ లక్ష్యాల వైపుకు ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. గురువారం తన వ్యక్తిగత కార్యాలయంలో సిఎం జగన్ పాఠశాల విద్యపై సమీక్షను నిర్వహించారు. ముఖ్యమంత్రి ఆదేశాలను అనుసరించి గత సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఈ సమావేశంలో అధికారులు ≫2

# 'అనంత'కు భారీగా వరద నష్టం

## మూడు రోజులుగా ఎడతెరిపిలేని వర్షం
## నిండుకుండలా చెరువులు
## ఆక్రమణలకు గురైన నడిమివంక


నీటిలో కొట్టుకపోతున్న సిమెంట్ ట్యాంకర్

**అనంతపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం జిల్లా అంటేనే కరువులకు ప్రసిద్ధి. ఎప్పుడూ వర్షాభావంతో విలవిలలాడుతుండేది. ఈ ఏడాది అందుకు విరుద్ధం, వద్దుబాబోయ్ వర్షాలు అనే రీతిలో వర్షాలు పడుతున్నాయి. అనంతపురం జిల్లాలో ఎక్కడ చూసినా చెరువులు నిండుకుండలా తయారయ్యాయి. ఏ చెరువు ఎప్పుడు తెగుతుందో అన్న భయం చెరువులోతట్టు ప్రాంతాల్లో వున్న ప్రజల్లో ఆందోళన నెలకొంది. ముఖ్యంగా గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల అనంతపురం నగరం శివారు ప్రాంతాలు జలమయ మయ్యాయి. పట్టణ నడిబొడ్డున వున్న 4,5,6 రోడ్లలోకి నీరు వచ్చాయంటే పరిస్థితి ఎలా వుందో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా గురువారం రాత్రి జిల్లాలో భారీవర్షాలు కురిశాయి. అనంతపురంలో 152 మిల్లీ మీటర్లు, బుక్కరాయసముద్రం 120, రాయదుర్గం 136, పెద్దపప్పూరు 116, గుత్తి 98, యాడికి 83, పుట్లూరు 85, డి.హీరేహాళ్ 65, విడపనకల్లు 58, ఉరవకొండ 56, బొమ్మనహాల్ 50 మిల్లీ మీటర్ల వర్షం కురిసింది. ఈ విధంగా ఎక్కడ చూసినా మంచి వర్షాలు పడ్డాయి. ఈ వర్షాల ప్రభావం అనంతపురం నగరానికి సమస్యగా తయారైంది. ఇందులో భాగంగా బుక్కరాయసముద్రం వద్ద అనంతపురం చెరువు ప్రవాహం ఎక్కువై ఓ సిమెంట్‌ట్యాంకర్ నీటి ప్రవాహంలో కొట్టుకపోయింది. ఈ సంఘటనలో డ్రైవర్‌ను ప్రాణాలతో పోలీసులు రక్షించారు. ప్రధానంగా పట్టణ నడిబొడ్డున వున్న నడిమివంక నిలువునా ఆక్రమణకు గురైంది. నడిమి వంక పెద్దస్థాయివంకలావుంది. 6వరోడ్డు ప్రాంతంలో 120 మీటర్లు వెడల్పు వుండేది. ఎగువభాగాన, ≫2

## తక్షణ సాయం రెండు వేలు: సిఎం

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** అనంతపురంలో భారీవర్షాల కారణంగా ముంపు సమస్యను ఎదుర్కొంటున్న బాధితులందరిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. వారందరికి పునరావాసం కల్పించడంతో పాటుగా బాధిత కుటుంబాలోక్కింటికి తక్షణ సాయంగా రూ. రెండువేల చొప్పున అందించాలని ఆదేశించారు. అనంత పురంలో కురిసిన భారీ వర్షాలు, అనంతర పరిస్థితులపై సిఎం జగన్మోహనరెడ్డి తన వ్యక్తిగత కార్యాలయంలో అధికారులతో అత్యవరస సమావేశాన్ని నిర్వహించారు. అక్కడి కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులతోను ≫2

## నేటినుంచి విజయవాడలో
# సిపిఐ జాతీయ మహాసభలు

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో ఈ నెల 14 నుంచి 18వ తేది వరకు సిపిఐ జాతీయ మహాసభలు జరగను న్నాయి. 47 ఏళ్ల విరామం తరువాత విజయవాడ నగరం వేదికగా ఈ సభలు జరుగుతున్నాయి. సభల ప్రారంభ రోజైన శుక్రవారం విజయవాడ నగరంలో ఎర్రదండు కవాతు, భారీ ప్రజా ప్రదర్శన, బహిరంగ సభలు జరుగుతాయి. దేశం నలుమూలలనుంచి ఈ సభకు భారీగా కార్యకర్తలు హాజరు కానున్నారు. 15వ తేది నుంచి 18వ తేది వరకు ప్రతినిధుల సభలు జరుగుతాయి, ఈ సందర్భంగా అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్రీయ పరిణామాలపైన, పార్టీ భవిష్యత్తు వ్యవహార సరళిపైన చర్చిస్తారు. పార్టీ నూతన కార్యవర్గ ఎన్నిక కుడా జరుగుతాయి. ఈ సభల గురించి మాజీ ఎంఎల్ఎ, సీపీ రాష్ట్ర సమితి కార్యదర్శి కె. రామకృష్ణ మాట్లాడుతూ నిరుపేదలు, బడుగు బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ పని చేస్తోందన్నారు. రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం తమ పార్టీ 97 ఏళ్లుగా అహర్నిశలు శ్రమిస్తోందన్నారు. విజయవాడలో 1961లో తొలి సారిగా సిపిఐ ఆరవ మహాసభలు, ఆ తరువాత 1975లో 10వ మహాసభలు జరిగాయన్నారు. సుదీర్ఘ విరామం అనంతరం విజయవాడలో తిరిగి 24వ జాతీయ మహాసభలు జరుగుతున్నాయ న్నారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిణామాల నేపథ్యంలో జరుగు తున్న ఈసభలకు అత్యంతప్రాధాన్యత సంతరించు కుందన్నారు. 12 దేశాల నుంచి కమ్యూనిస్టు నాయ కులు, వామపక్ష పార్టీలనేతలు, విపక్షాల నాయకులు ఈ మహాసభలకు హాజరవుతారని తెలిపారు.

**భవసారూప్యపార్టీలు ఏకం కావాలి: సిపిఐ నారాయణ**

కాంగ్రెస్, బిజెపిలకు వ్యతిరేకంగా రాజకీయ ప్రత్యామ్నయం ఏర్పాటుకు భావసారూప్యం కలిగిన పార్టీలన్ని ఐక్యం కావాల్సిన అవసరం ఉందని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ వ్యాఖ్యానించారు. ప్రా ంతీయ పార్టీలో బలమైన



శక్తిగా ఉన్న పార్టీ వైకాంగ్రెస్ అన్నారు. అంతటి గట్టిగా ఉన్న పార్టీ భారతీయ జనతాపార్టీకి ఎందుకు సహకిస్తున్నారనే విషయం అర్థం కావట్లేదన్నారు. కేంద్రం ఆడించినట్లు ఎపి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. విజయవాడలో శుక్రవారం నుంచి సిపిఐ 24వ జాతీయ మహా సభలు జరుగుతున్న నేపథ్యంలో ఆయన మీడి యాతో మాట్లాడుతూ జాతీయ స్థాయిలో బిజెపికి ప్రత్యామ్నయ శక్తులను ఏకం ≫2

## 'గర్జన' సక్సెస్
# చేయండి
## వైవి సుబ్బారెడ్డి

**విశాఖపట్నం (అల్లిపురం), అక్టోబరు 13, ప్రభాత వార్త :** విశాఖ పాలనా రాజధానిగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిర్ణయించారు. ఆ నిర్ణయం కార్య రూపం దాల్చవలసిన అవసరం ఎంతైనా ఉందని ఉమ్మడి విశాఖ జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి అన్నారు. ఈనెల 15వ తేదీన విశాఖలో నిర్వహించ నున్న విశాఖ గర్జన కార్యక్రమం సన్నాహక సమావేశం మద్దిలపాలెం వైఎస్సార్సీ కార్యాలయంలో గురువారం సాయంత్రం జరి గింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది లోనే అధికార వికేంద్రీకరణకు శ్రీకారం చుట్టారని, దీనికి ప్రతిపక్ష పార్టీ అడుగడుగునా అడ్డు పడు తోందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రం లోని అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలన్న సంకల్పంతో వికేంద్రీకరణ నిర్ణయం తీసుకున్నారని అన్నారు. రాష్ట్ర ≫2

## విద్య, వైద్యంలో
# ఎపి విధానం భేష్
## బ్రిటీష్ డిప్యూటీ హైకమిషనర్


బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్‌తో మాట్లాడుతున్న మంత్రి విడదల రజని

**సచివాలయం, అక్టోబరు13, ప్రభాతవార్త:** విద్య, వైద్య రంగాల అభివృద్ధి విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు అద్భుతంగా ఉన్నాయని బ్రిటీష్ డెప్యూటీ హై కమిషనర్ హెచ్ఇ గారెత్ విన్ ఓవెన్ తెలిపారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజినితో బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ గురువవారం ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ యూకే-భారత్ మధ్య విద్యార్థుల పరస్పర మార్పిడి విధానం అమలులోఉందని, ఈ విధా నంతో భారతీయవిద్యార్థులకు ఎంతోమేలు జరుగు తుందని వివరించారు. ముఖ్యంగా వైద్య విద్యలో అత్యాధునిక విధానాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానంపై భారతీయ విద్యార్థులకు కావాల్సినంత పట్టు లభిస్తుందని తెలిపారు. ఎపి వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యాలయంలో 104, 108 కాల్ సెంటర్లను సందర్శించానని, అద్భుతంగా పనిచేస్తున్నాయని ఇలాంటి వ్యవస్థలను యూకేలోనూ నెలకోల్పేలా చూస్తామని తెలిపారు. కొత్తగా 17 మెడికల్ కాలేజీలు ఎపిలో నిర్మిస్తుండడం ప్రశంసనీయమన్నారు. యాంటీ మైక్రోబియల్ రెసిస్టెన్స్(ఏఎంఆర్) యాక్షన్ ≫2




SAATCHI & SAATCHI



ప్రాణాలకు తెగించి ప్రజలను కాపాడుతున్న డిఎస్‌పి శ్రీనివాసులు, తదితరులు



నడిమివంక ఉధృతంగా పారుతున్న దృశ్యం

# భారీగా వరద నష్టం

≫ దిగువభాగాన 20 మీటర్లు కూడా లేదంటే పరిస్థితి ఎలా వుందో అర్థం చేసుకోవచ్చు. పెరిగిపోతున్న నగర జనాభాకు తగ్గట్లు పాలకులు ఇళ్లపట్టాలు ఇవ్వకపోవడం వల్ల నడిమివంకను ఎగువభాగం, దిగువభాగాన్ని పేదలు ఆక్రమించుకుని ఇళ్లు నిర్మించుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఈ విధంగా నిర్మించుకున్న ఇళ్లకు పట్టాలు కూడా ఇచ్చారు. 6వరోడ్డు వద్ద 120 మీటర్లు వెడల్పు వున్న నడిమివంక రుద్రంపేట వద్ద 20 మీటర్లు కూడా లేదంటే పరిస్థితి ఎలా వుందో అర్థం చేసుకోవచ్చు. నడిమివంక పైభాగం నుండి కింద భాగం వరకు ఆక్రమణలు తొలగించాల్సిన అవసరం ఎంతైనావుంది. ఆక్రమణలు తొలగించి నిరాశ్రయులకు జగనన్న కాలనీల్లో ఇళ్లపట్టాలు ఇచ్చి ఇళ్లు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా వుంది. భారీ వర్షాలవల్ల నడిమివంక ఆక్రమణకు గురికావడం వల్ల ఎన్నో కాలనీలు నీట మునిగాయి. ముఖ్యంగా రుద్రంపేట, చంద్రబాబు కాలనీ, వికలాంగులకాలనీ, ఆదర్శనగర్, జాకీర్‌కొట్టాల్, సుందరయ్యకాలనీ, 5వ రోడ్డు, 6వరోడ్డు, రజకకాలనీ, రంగస్వామినగర్, మహదేవకాలనీ, శ్రీశ్రీనగర్, ప్రశాంతినగర్, తదితర కాలనీలు నీట మునిగాయి. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి గురువారం దగ్గరుండి రుద్రంపేట వద్ద వున్న మరువవంక ఆక్రమణలను తొలగించాల్సి వచ్చింది. రుద్రంపేట పైభాగంలో ఆలుమూరు చెరువు, కాట్నేకాలువచెరువు, కక్కలపల్లిచెరువు నిండుకుండలా వున్నాయి. ఆ చెరువులు తెగితే భవిష్యత్తులో పెద్ద ప్రమాదం అనంతపురం శివారు కాలనీలకు నష్టం జరిగే అవకాశం వుంది. గతంలో ఎప్పుడూలేని విధంగా అనంతపురం శివారు కాలనీల్లో పడవలు, రబ్బర్‌ట్యూబులపై వెళ్లి బాధితులను పిలుచుకుని రావడం, ఆహారం పొట్లాలు పంపిణీ చేయడం లాంటివి చేస్తున్నారు. ఈ వరద నష్టాన్ని దృష్టిలో వుంచుకుని నడిమివంక, మరువవంక ఆక్రమణలు తొలగించే విషయంలో తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.

# 'గర్జన' సక్సెస్ చేయండి

≫ విభజన సమయంలో ఏర్పాటు చేసిన శివరామకృష్ణన్ కమిషన్ రాష్ట్ర తర్వాత సర్వతోముఖాభివృద్ధికి అధికార వికేంద్రీకరణ అవసరమని పేర్కొన్నప్పటికీ అప్పటి ప్రభుత్వం అమరావతినే రాజధానిగా నిర్ణయించిందని సుబ్బారెడ్డి అన్నారు. అమరావతి కొంతమందికి మాత్రమే ఉపయోగ పడుతుందని దాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకునేందుకు అనువుగా మార్చుకున్నారని ఆయన అన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి అమరావతి వాసులు ఎందుకు అడ్డుకుంటున్నారని సుబ్బారెడ్డి ప్రశ్నించారు. అమరావతి ప్రాంత అభివృద్ధికి ఉత్తరాంధ్ర ప్రజలు అడ్డుకోవడం లేదు కదా అని ఆయన అన్నారు. ఉత్తరాంధ్ర పౌరుడిగా ప్రతి ఒక్కరూ విశాఖ గర్జనకు స్పందించాల్సి అవసరం ఎంతైనా ఉందన్నారు. 15వ తేదీ ఉదయం 9 గంటలకు ఎల్ఐసి కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్దకు హాజరుకావాలని అక్కడి నుంచి పార్క్ హోటల్ వద్ద ఉన్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వరకు పాదయాత్ర సాగుతుందని మార్గమధ్యంలో ఎవరికీ ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆయా ప్రాంత ఇన్‌చార్జి చర్యలు తీసుకుంటారని సుబ్బారెడ్డి తెలిపారు. మాజీ మంత్రి, వైసీపీ జిల్లా అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ పాదయాత్రగా వస్తున్న అమరావతివాసులు ఉత్తరాంధ్రప్రజలను రెచ్చగొడుతున్నారని అన్నారు. విశాఖను ఎందుకు రాజధాని చేయాలనే విషయాన్ని పాదయాత్ర చేస్తున్న వారికి తెలిసేలా విశాఖ గర్జన ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్, అనకాపల్లి ఎంపీ సత్యవతమ్మ, ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, ఎలమంచిలి ఎమె ్మల్యే కన్నబాబురాజు, పెందుర్తి ఎమ్మెల్యే ఆదీప్‌రాజ్, నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి మాజీ మంత్రి బాలరాజు, ఎమ్మెల్సీ వరుదుకళ్యాణి, మాజీ ఎమ్మెల్యేలు పంచకర్ల రమేష్‌బాబు, తిప్పల గురుమూర్తి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎస్‌ఏ రెహమాన్, విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఇన్‌చార్జి ఆడారి ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:13/10/22

DAY - SINGAM SERIES Dr No:156
1st Prize Rs.100000/- 574683
2nd Prize Rs.7000/- 06934
3rd Prize Rs.3500/-
02949 13824 14775 25176 33574
45528 92754 92881 94494 97737
4th Prize Rs.200/-
0439 1002 1287 1921 2105 2390 3110
5141 5864 6523
5th Prize Rs.100/-
0492 2500 2601 5357 6331 6858 7391
8216 8548 9182
6th Prize Rs.50/-
0023 1177 2491 3798 4753 6426 8510
0079 1227 2731 3809 4813 6521 8543
0223 1340 2791 4060 4938 6594 8907
0467 1350 2819 4141 5010 6637 9205
0504 1358 2897 4178 5155 6777 9354
0556 1439 3025 4239 5473 7013 9485
0590 1832 3083 4253 5497 7420 9717
0803 1901 3142 4257 5640 7560 9731
0901 2150 3203 4290 5670 7582 9742
0946 2193 3209 4365 6028 7747 9984
1012 2285 3343 4406 6093 7872
1042 2299 3389 4408 6213 8132
1085 2347 3601 4599 6246 8152
1144 2377 3626 4600 6248 8272
1173 2430 3738 4686 6371 8501

DAY - KUIL SERIES Dr No:156
1st Prize Rs.100000/- 338467
2nd Prize Rs.7000/- 10346
3rd Prize Rs.3500/-
06446 20509 44876 47452 53520
70006 74447 88263 95890 99780
4th Prize Rs.200/-
1599 2100 3994 4099 4104 5511 6144
7260 8158 9244
5th Prize Rs.100/-
1456 2282 2890 3392 7297 7412 7597
8123 8198 9873
6th Prize Rs.50/-
0030 2599 4162 5683 6682 7915 9375
0090 2676 4244 5815 6686 8116 9540
0172 2810 4560 5851 6700 8276 9550
0334 3001 4686 5972 6752 8311 9626
0414 3095 4761 6044 6866 8415 9638
0850 3230 4799 6058 6916 8549 9687
1208 3254 4801 6065 7181 8777 9700
1469 3261 4865 6098 7213 8782 9845
1590 3413 4969 6104 7322 8855 9881
1743 3484 4974 6274 7343 8919 9996
2225 3507 5061 6309 7467 9151
2271 3728 5106 6348 7473 9153
2420 3731 5393 6373 7646 9184
2483 3824 5539 6589 7783 9249
2572 3912 5619 6655 7871 9328

### ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:13/10/22

DAY - ROSA SERIES Dr No:156
1st Prize Rs.100000/- 162159
2nd Prize Rs.7000/- 58398
3rd Prize Rs.3500/-
01926 07995 13071 36776 37880
46970 54136 73152 81361 85134
4th Prize Rs.200/-
1827 3958 4001 4204 4859 5444 6271
6610 6694 7366
5th Prize Rs.100/-
0013 0916 1782 5765 6659 7939 8640
8711 9043 9329
6th Prize Rs.50/-
0012 2231 3925 4798 6515 7618 8952
0274 2425 4047 4986 6558 7621 9079
0416 2597 4049 5016 6583 7814 9220
0598 2743 4177 5034 6629 7897 9234
0717 3015 4181 5076 6660 7984 9544
0938 3064 4225 5287 6749 8054 9675
1002 3343 4249 5346 6818 8246 9738
1111 3357 4326 5347 6820 8381 9808
1178 3405 4460 5470 7042 8626 9859
1550 3630 4619 5489 7166 8644 9980
1669 3634 4623 5599 7227 8658
1753 3717 4666 5659 7255 8787
1829 3787 4669 5764 7299 8824
1889 3817 4721 5841 7469 8869
1987 3849 4763 6448 7551 8910

DAY - DEER SERIES Dr No:156
1st Prize Rs.100000/- 917234
2nd Prize Rs.7000/- 49992
3rd Prize Rs.3500/-
09000 16831 38827 46977 49439
68141 73307 73923 74220 86733
4th Prize Rs.200/-
0045 0567 0704 1045 1529 3288 3433
3709 4432 4542
5th Prize Rs.100/-
0816 3019 3345 5088 6087 6810 7026
7673 7881 8183
6th Prize Rs.50/-
0144 1400 3212 4603 5618 7946 8946
0255 1432 3304 4618 5724 7954 8977
0281 1526 3460 4683 5735 8179 9056
0305 1951 3542 4685 5782 8201 9129
0396 2069 3634 4791 6086 8261 9161
0422 2280 3691 4793 6497 8353 9172
0470 2419 3708 5073 6648 8373 9315
0540 2486 3876 5084 6843 8390 9320
0618 2503 3899 5097 6868 8417 9352
0819 2578 3940 5181 7168 8446 9557
0895 2794 4092 5213 7196 8672
1040 2800 4159 5339 7233 8781
1200 3136 4212 5397 7590 8824
1249 3146 4570 5404 7671 8892
1304 3149 4596 5469 7942 8911

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:13/10/22

DAY - THANGAM SERIES Dr No:156
1st Prize Rs.100000/- 456482
2nd Prize Rs.7000/- 23008
3rd Prize Rs.3500/-
00934 38654 39766 52602 58708
65762 82141 84756 84766 98737
4th Prize Rs.200/-
0578 1709 1794 2746 4141 6932 7065
7274 8228 8357
5th Prize Rs.100/-
0705 1713 2411 4582 5514 5929 6342
8119 8311 8518
6th Prize Rs.50/-
0000 1724 3166 4825 6144 7446 8706
0372 1733 3466 4838 6206 7669 8847
0460 1905 3729 4941 6208 7835 8881
0568 2036 3831 4957 6216 7855 8999
0612 2131 4038 5163 6346 8058 9311
0681 2377 4070 5211 6408 8075 9356
0713 2529 4107 5261 6651 8081 9395
0878 2676 4159 5396 6680 8212 9407
0891 2706 4229 5751 6923 8233 9590
0977 2774 4278 5863 7107 8387 9691
1274 2897 4387 5892 7191 8447
1363 2966 4435 5970 7193 8449
1529 2969 4533 5990 7237 8556
1555 2977 4635 6033 7287 8643
1641 3071 4715 6072 7398 8690

DAY - VAIRAM SERIES Dr No:15
1st Prize Rs.50000/- 265741
2nd Prize Rs.7000/- 06407
3rd Prize Rs.3500/-
02323 13694 14427 19345 30777
51583 55671 68401 68690 89532
4th Prize Rs.200/-
0272 0386 1128 3503 3525 4431 4610
7998 8937 9467
5th Prize Rs.100/-
0519 0830 1071 1263 1778 2761 3038
3464 7562 8147
6th Prize Rs.50/-
0067 1881 3272 4328 5651 6547 8059
0319 1930 3275 4410 5662 6583 8514
0416 1970 3339 4589 5678 6703 8517
0509 1995 3365 4614 5705 6788 8542
0513 2072 3459 4693 5708 7024 9146
0607 2131 3500 4784 5714 7252 9165
0670 2285 3517 4837 5757 7405 9569
0874 2429 3519 4895 5917 7418 9725
1137 2453 3638 4921 5931 7434 9771
1175 2541 3640 5020 5936 7486 9844
1544 2591 3643 5075 6128 7607
1554 2707 3763 5148 6223 7757
1648 2818 3908 5295 6277 7819
1871 2900 3974 5416 6279 7938
1875 3198 4126 5494 6459 7988

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:13/10/22

DAY - NALLANERAM SERIES Dr No:156
1st Prize Rs.50000/- 678419
2nd Prize Rs.7000/- 17220
3rd Prize Rs.3500/-
03202 16887 29441 40506 59112
65432 69592 76686 83897 94436
4th Prize Rs.200/-
0285 1872 2078 2842 3148 4760 5746
6050 8582 9270
5th Prize Rs.100/-
0602 2704 3439 3756 4182 5106 5217
6581 7076 9153
6th Prize Rs.50/-
0271 1539 3280 4457 5992 7446 8987
0316 1789 3313 4473 6171 7611 9083
0488 1950 3519 4486 6207 7655 9106
0617 2005 3605 4560 6279 7968 9250
0654 2154 3772 4625 6413 8020 9279
0686 2179 3794 4740 6692 8078 9322
0714 2286 3908 4864 6757 8094 9630
0751 2302 3956 4879 6915 8213 9641
0762 2554 4181 5313 6917 8381 9757
0963 2677 4237 5485 6976 8435 9932
1016 2702 4267 5589 7065 8617
1246 2794 4299 5650 7139 8767
1248 2815 4364 5661 7144 8823
1390 3020 4437 5860 7217 8916
1452 3205 4439 5955 7230 8929

DAY - MANI SERIES Dr No:15
1st Prize Rs.50000/- 659617
2nd Prize Rs.7000/- 74613
3rd Prize Rs.3500/-
37793 41079 41806 53222 59195
61742 69569 70394 82317 90119
4th Prize Rs.200/-
0450 3081 3474 5828 7134 7487 7588
7940 8078 8812
5th Prize Rs.100/-
0031 2356 2966 3379 4772 4986 5238
6373 8654 9278
6th Prize Rs.50/-
0072 2044 3521 5540 7095 8512 9260
0098 2116 3720 6039 7117 8570 9284
0354 2123 3800 6083 7130 8753 9426
0415 2216 3843 6097 7234 8755 9488
0451 2335 4243 6167 7369 8864 9589
0531 2353 4447 6210 7388 8867 9728
0534 2446 4540 6270 7483 8902 9766
0837 2450 4828 6281 7531 8907 9813
0977 2490 4829 6347 7755 8942 9888
1032 2870 5082 6612 7814 8988 9890
1203 2882 5152 6665 7870 9035
1490 3009 5204 6746 8045 9084
1525 3106 5353 6767 8085 9143
1827 3140 5355 6939 8251 9179
1856 3243 5406 7069 8406 9224

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:13/10/22

DAY - KUMARAN SERIES Dr No:156
1st Prize Rs.50000/- 536832
2nd Prize Rs.7000/- 26105
3rd Prize Rs.3500/-
04766 08637 15536 27841 28562
29206 40756 45443 77265 89846
4th Prize Rs.200/-
0407 1114 2312 2781 4054 5746 5748
6082 8369 8588
5th Prize Rs.100/-
0600 1641 2489 3741 4227 4955 7122
7768 7870 9384
6th Prize Rs.50/-
0126 1592 2806 4009 5213 7076 8939
0207 1639 2833 4036 5301 7191 9013
0271 1848 3073 4143 5456 7337 9500
0340 1865 3085 4158 5700 7374 9506
0447 1868 3113 4209 5818 7881 9574
0463 1937 3254 4248 5849 8227 9576
0500 1979 3297 4260 5957 8334 9766
0780 2079 3382 4314 6002 8468 9782
1094 2096 3548 4316 6284 8500 9847
1331 2265 3618 4949 6397 8535 9960
1415 2314 3776 5007 6460 8673
1433 2496 3801 5054 6687 8680
1501 2516 3835 5116 6939 8757
1546 2629 3852 5126 6981 8791
1555 2754 3979 5160 7068 8875

DAY - VISHNU SERIES Dr No:156
1st Prize Rs.50000/- 132918
2nd Prize Rs.7000/- 47520
3rd Prize Rs.3500/-
17032 19156 21402 23675 51068
54306 55155 68437 98000 99093
4th Prize Rs.200/-
0418 2796 3758 3759 4469 4645 5199
5249 5275 6593
5th Prize Rs.100/-
2769 4944 5883 7626 8843 8972 9019
9049 9533 9848
6th Prize Rs.50/-
0042 1476 3022 4311 5540 7672 9020
0127 1748 3030 4362 5856 7679 9043
0442 1867 3204 4390 6159 7743 9193
0541 2117 3311 4404 6181 7749 9323
0607 2150 3419 4504 6360 7780 9351
0696 2153 3458 4629 6372 8093 9466
0728 2216 3463 4698 6427 8153 9469
0854 2424 3505 4747 6515 8218 9508
0912 2516 3729 4849 6609 8330 9510
1129 2568 3761 4936 6738 8409 9608
1141 2578 3827 5040 6879 8508
1235 2745 3860 5211 7051 8614
1239 2879 3889 5267 7063 8805
1419 2947 4078 5341 7415 8830
1427 2990 4294 5442 7598 8986

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:13/10/22

SWARNALAXMI SERIES Dr No:156
1st Prize Rs.50000/- 929413
2nd Prize Rs.7000/- 75488
3rd Prize Rs.3500/-
18414 29220 31107 31922 42505
53836 64606 75710 86516 97149
4th Prize Rs.200/-
0240 0641 1039 1124 3589 3787 4045
5105 6206 6413
5th Prize Rs.100/-
1113 1461 2851 4034 4103 5237 6426
6647 7588 9288
6th Prize Rs.50/-
0042 1301 3170 4944 5903 7416 8604
0049 1555 3370 4968 6031 7418 8637
0126 1582 3404 4969 6124 7431 8652
0429 1647 3602 4994 6141 7532 8659
0635 1648 3652 5122 6144 7551 8734
0675 1703 3931 5190 6162 7595 8803
0703 1854 4070 5410 6309 7635 8983
0817 1883 4124 5607 6433 7997 9037
0909 2136 4139 5635 6602 8030 9167
1016 2374 4225 5693 6951 8114 9678
1023 2736 4358 5701 6969 8317
1062 2741 4366 5798 7206 8399
1092 2898 4603 5799 7232 8408
1110 2922 4809 5852 7264 8488
1150 3149 4831 5872 7276 8517

DAY - LION SERIES Dr No:15
1st Prize Rs.50000/- 863105
2nd Prize Rs.7000/- 52123
3rd Prize Rs.3500/-
17559 28274 39323 41218 52373
63866 74379 74871 85755 96542
4th Prize Rs.200/-
0153 0915 2987 2996 3255 3820 4996
5812 6702 7064
5th Prize Rs.100/-
0022 0209 0914 2926 6590 6842 7926
8363 8684 9570
6th Prize Rs.50/-
0239 1792 3384 4368 6147 7753 9069
0276 1862 3390 4582 6165 7831 9185
0362 2087 3429 4661 6301 7951 9325
0374 2198 3468 4682 6333 8040 9387
0736 2427 3590 4685 6352 8086 9460
0953 2523 3612 4772 6457 8091 9577
1239 2771 3669 5076 6560 8122 9606
1406 2780 3948 5157 6643 8221 9660
1418 2898 3995 5221 6662 8294 9725
1432 2907 4043 5348 6782 8394 9882
1557 3061 4149 5859 7138 8529
1645 3067 4171 5869 7337 8749
1742 3263 4268 5898 7453 8783
1750 3267 4294 6059 7502 8924
1769 3376 4362 6145 7625 8986

# తక్షణ సాయం రెండు వేలు

≫ వర్చువల్ విధానంలో సీఎం జగన్ మాటా ్లడారు. అనుహ్యంగా భారీ వర్షాలకు అనంతపురం జిల్లాలో వరదలు రావడంతో నిర్వాసితులైన వారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. అధికారులు వెంటనే బాధిత కుటుంబాలకు తక్షణ ఆర్థిక చేయూతతో పాటుగా నిత్యావసర సరుకులు అందజేయాలన్నారు. బియ్యంతో పాటుగా పామాయిల్, కంది పప్పు. బంగాళాదుంపలు, ఉల్లిపాయాలు, వంటకు అవసరమైన వస్తువులన్నింటిని అందించాలన్నారు. ఈ వస్తువులు ప్రతి బాధిత కుటుంబానికి కచ్చితంగా అందజేయాలని స్పష్టం చేసారు. వరా ్షలు తగ్గుముఖం పట్టిన తరువాత ఆస్తి, పంట నష్టంపై అంచనాలు తయారుచేసి నిర్ణీత సమయంలో వారికి పరిహారం అందేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు.

# మహాసభలు

≫ చేసే అంశంపై జాతీయ సమావేశాల్లో కీలకంగా చర్చిస్తామన్నారు. భారతీయ జనతాపార్టీని వ్యతిరేకించేందుకు ఎవరు ముందు కొచ్చినా మేము సహకరిస్తామన్నారు. కేంద్ర విధానమైన, వ్యవసాయ మోటార్లుకు విద్యుత్తు మీటర్లను బిగించాలనే నిర్ణయాన్నిఎందుకు అమలు చేయడ మని ప్రశ్నించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే వ్యవసాయ మోటార్లకు బిగించడం లేదన్నారు. విశాఖలో అధికార పార్టీ నేతలే పెద్ద ఎత్తున భూ అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. విశాఖలో అధికారపార్టీ ఎంపీ భూములు ఎలా అక్రమించుకుంటున్నారో విజయ సాయిరెడ్డి చెప్పారన్నారు. దేశంలో మంచి సిఎంగా పేరు తెచ్చుకుంటున్న జగన్ తమ పార్టీ నేతల భూకబ్జాలపై సమాధానం చెప్పాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ నిర్వహిస్తు న్నామన్నారు.




గురువారం గవర్నర్ బిశ్వభూషణ్‌తో భేటీ అయిన సిఎం జగన్

# గవర్నర్‌తో సిఎం జగన్ భేటీ

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి, భారతీరెడ్డి దంపతులు గురువారం సాయంత్రం గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌తో మర్యాద పూర్వకంగా సమావేశమయ్యారు. తాడేపల్లి నుంచి విజయవాడ రాజ్‌భవన్‌కు సతీసమేతంగా చేరుకున్న సిఎం జగన్‌కు రాజ్‌భవన్ సంయుక్త కార్యదర్శి సూర్యప్రకాశ్ స్వాగతం పలికారు. వారిని గవర్నర్ హరిచందన్, ఆయన సతీమణి సుప్రవ హరిచందన్‌లు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సిఎం జగన్ దంపతులు, గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ దంపతులను ఘనంగా సత్కరించారు. వారికి వృక్ష జ్ఞాపికతో పాటుగా శ్రీవెంకటేశ్వరస్వామి ప్రతిమను అందించారు. సిఎం దంపతులను గవర్నర్ దంపతులు సముచిత రీతిన సత్కరించారు. అనంతరం గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అర్ధ గంటకు భేటీ పైగా అయ్యారు. పలు అంశాలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలు, పురోగతిపైన, సమకాలీన రాజకీయ అంశాలపైన ఇరువురు చర్చించినట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలులోకి తీసుకుని రానున్న కొన్ని పథకాల గురించి, తాజా రాజకీయ పరిణామాల పైన సిఎం జగన్ గవర్నర్ వద్ద ప్రస్తావించినట్లు సమాచారం.

అయితే వీరి ఇరువురి భేటీలో చోటు చేసుకున్న అంశాల గురించి అధికారికంగా ఎటువంటి సమాచారం వెలవడలేదు. రాజ్‌భవన్‌లో సిఎం జగన్‌ను స్వాగతించిన వారిలో ఆయన కార్యక్రమాల సమన్వయకర్త తలశిల రఘురామ్, సాధారణ పరిపాలన శాఖ రాజకీయ కార ్యదర్శి ముత్యాల రాజు, జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు, నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా, ఉప కమీషనర్ విశాల్ గున్ని, నగర పాలక సంస్థ కమీషనర్ స్వప్నిల్ దినకర్, ప్రోటోకాల్ డైరెక్టర్ బాల సుబ్రహ్మణ్య రెడ్డి తదితరులున్నారు.

# సిఎం జగన్‌ను కలిసిన క్రిబ్‌కో చైర్మన్



**విజయవాడ, అక్టోబరు13, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను క్రిబ్‌కో చైర్మన్ డాక్టర్ చంద్రపాల్ సింగ్ యాదవ్ కలిసారు. ఈ ఏడాది డిసెంబర్‌లో నెల్లూరు జిల్లా సర్వేపల్లిలో క్రిబ్‌కో బయో ఇథనాల్ ప్లాంట్ శంఖుస్థాపనకు సిఎంను ఆహ్వానించారు. రూ.300 కోట్లతో మొదటి దశ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఎపిలో పెట్టుబడులు అవకాశాలపై వీరుద్దరు చర్చించారు. దీనితోపాటు డిఏపీ కాంప్లెక్స్ ఎరువుల తయారీకి సంబంధించిన ప్రాజెక్ట్ ఏర్పాటుపై కూడ సిఎం జగన్‌తో క్రిబ్‌కో చైర్మన్ ప్రస్తావించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతూ ఎలాంటి సహకారాలందించడానికైనా సిద్దంగా ఉన్నామని సీఎం జగన్ తెలిపారు. రాష్ట్రంలో పారిశ్రామికంగా అనుసరిస్తున్న పారదర్శక విధానాలను సిఎం జగప్ ఈ సందర్భంగా క్రిబ్‌కో చైర్మన్ డాక్టర్ చంద్రపాల్ సింగ్ యాదవ్ వివరించారు. సుశిక్షుతులైన మానవ వనరులు, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయన్నారు. సమావేశంలో క్రిబ్‌కో వైస్ చైర్మన్ వల్లభనేని సుధాకర్ చౌదరి, క్రిబ్‌కో ఎండీ రాజన్ చౌదరి, మార్కెటింగ్ డైరెక్టర్ ఏఎస్ఆర్ ప్రసాద్, సిఎంవో అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్నెట్

≫ ఆయనకు వివరించారు. పాఠశాలల మెరుగైన నిర్వహణ కోసం మండల విద్యాశాఖాధికారితో పాటుగా మరో అధికారిని పెడుతున్నామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. సెర్ప్‌లో పనిచేస్తున్న ఏపీఎంలను నాన్ అకడమిక్ వ్యవహారాలను పర్యవేక్షించడానికి నియమిస్తున్నామని అధికారులు వ్యాఖ్యానించారు. ఈ విధానం ఈ నెల 17 నుంచి అమలులోకి వస్తోందన్నారు. నాడు, నేడుకోసం ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ.1120కోట్లు విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరం పాఠశాలలు తెరిచే నాటికి విద్యాకానుకలను అందించేందుకు కచ్చితమైన ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని ఈ సందర్భంగా సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి టెండర్లు ప్రక్రియ జరుగుతుందని అధికారులు సిఎం జగన్‌కు వివరించారు. పాఠశాలల నిర్వహణపై క్రమం తప్పకుండా సచివాలయ ఉద్యోగుల నుంచి నివేదికలను తెప్పించుకోవాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఈ నివేదికల్లో లోటుపాట్లు ఉండ కూడదన్నారు. ఎక్కడా నివేదికలు ముక్తసరిగా ఉండకూడదన్నారు. కచ్చితమైన సమాచారం నివేదికల్లో ఉంటే, మనం తీసుకుని వస్తున్న మార్పులపై మరిన్ని ఫలితాలను సాధించవచ్చునన్నారు. క్రమ తప్పకుండా నివేదికలు వస్తున్నట్లు అధికారులకు సీఎం జగన్‌కు తెలిపారు. అందుకు అనుగుణంగా స్పందిస్తున్నామన్నారు. అది మంచి అంశమని సీఎం జగన్ వ్యాఖ్యానిస్తూ సరిగ్గా పనితీరులేని పాఠశాలల నిర్వహకులపై అలసత్వం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. 8వ తరగతి విద్యార్దులకు ట్యాబ్‌లు ఇచ్చే స్కీం విజయవంతంగా అమలు చేయాలన్నారు. మొత్తంగా ఈ విధానంలో మనం టీచర్లతో కలిపి 5,18,740 మంది విద్యార్దులకు ట్యాబ్‌లు ఇవ్వాలనుకున్నామన్నారు. ఎంత వరకు ఇందులో పురోగతి ఉందని అధికారులను ప్రశ్నించారు. ఈ ప్రక్రియలో ట్యాబ్‌ల రాకడ మొదలైందని అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు. ఇప్పటి వరకు లక్షన్నరకుపైగా ట్యాబ్‌లు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. ట్యాబ్‌లు వచ్చాక కంటెంట్‌ను లోడ్ చేసే కార్యక్రమం వెంటనే ప్రారంభం కావాలని సిఎం జగన్ అధికారులకు ఆదేశించారు. ట్యాబ్‌లను ముందుగా టీచర్లకు పంపిణీ చేసి, అందులో కంటెంట్‌పై వారికి అవగాహన కల్పిస్తామన్నారు. అంతే కాకుండా బైజూస్ ఇ- కంటెంట్‌ను నాలుగవ తరగతి నుంచి 10వ తరగతి వరకు అందిస్తామని అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు. ట్యాబ్‌లు పొందిన వారు కాకుండా ఈ తరగతులకు చెందిన మిగిలిన విద్యార్థులు కుడా కంటెంట్‌ను అందుబాటులోకి తీసుకుని రావడానికి ఏర్పాట్లు చేసామన్నారు. తమ ఇంట్లో సొంత ఫోన్లలోఈ- కంటెంట్‌ను డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. దీంతో పాటుగా పాఠ్యపుస్తకాల్లోను ఈ కంటెంట్ ఉండాలని సిఎం జగన్ ఆదేశించారు. 1వ తరగతి నుంచి 6వ తరగతి విద్యార్దులకు మీడియం సైజు, ఆపై తరగతుల విద్యార్దులకు పెద్ద బ్యాగులు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నాణ్యతను పెంచేందుకు కేంద్రప్రభుత్వ సంస్థను థర్డ్ పార్టీగా పెడతామన్న అధికారులకు సీఎం జగన్ అనుమతినిచ్చారు.

షూ సైజులను ముందుగానే తీసుకుని తదనుగుణంగా వాటిని తెప్పించాలన్నారు. జగనన్న గోరు ముద్ద కార్యక్రమంలో కచ్చితంగా సార్టెక్స్ బియ్యం కచ్చితంగా పంపిణీ చేయాలని సీఎం జగన్ అధికారులకు ఆదేశించారు. కోడి గుడ్లు పాడైపోకుండా ఉండేందుకు వీలుగా మంచి విధానాలను పాటించాలన్నారు. మధ్యాహ్న బోజనం నాణ్యతలో లోపం ఉండకూడదన్నారు. విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, పాఠశాల విద్యాశాఖ ఎస్‌సీఎస బుడితి రాజశేఖర్, కమీషనర్ ఎస్.సురేష్‌కుమార్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమీషనర్ ఎంవి శేషగిరిబాబు, ఎస్ఎస్ఏ డైరెక్టర్ బి శ్రీనివాసులు, ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ బి,ప్రతాపరెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఎపి విధానం భేష్

≫ప్లాన్‌పై నవంబర్ 25, 26 తేదీల్లో ఏపీ వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జరగబోతున్న కాన్ఫరెన్సులో తాముకూడా భాగమవుతామని తెలిపారు.

**జగనన్న పాలనలో నూతన అధ్యాయం**

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని మాట్లాడుతూ అతి త్వరలో తాము ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య విధానాన్ని రాష్ట్రంలో అమలు చేయబోతున్నట్టు తెలిపారు.

ఈ విధానానికి సంబంధించిన వివరాలను డిప్యూటీ హై కమిష నర్‌కు వివరించారు. ఆశ్చర్యపోయిన హై కమిషనర్ యూకేలోనూ జనరల్ ప్రాక్టీషనర్స్ సర్వీసెస్ పేరుతో ఇలాంటి విధానాన్నే అమలు చేస్తున్నామని, ఇప్పుడు ఏపీలో అమలు చేయబోతున్న విధానానికి తమవంతు సహకారం అందిస్తామన్నారు.

రాష్ట్రంలో వైద్య ఆరోగ్యరంగం బలోపేతానికి సిఎం జగన్ ఏకంగా రూ.16 వేల కోట్లకుపైగా నిధులు ఖర్చు చేస్తు న్నారని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకంద్వారా కార్పోరేట్ వైద్యాన్ని పేద లకు పూర్తి ఉచితంగా తమ ప్రభుత్వం అందజేస్తోం దన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రత్యేక కార్య దర్శి జీఎస్ నవీన్‌కుమార్, ఎపివివిపి కమిషనర్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

14-10-2022 శుక్రవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తి చిత్ర
పంచమి తె.03-20; రోహిణి రా.08-40
వర్జ్యం మ.12-05 ల 01-47
తిరిగి వర్జ్యం రా.02-46 ల 04-30
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ప్రత్యర్థులను చాకచక్యంతో ఎదుర్కొంటారు.

**వృషభం:** వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది. విద్యార్థులకు శుభయోగం.

**మిథునం:** ఉద్యోగులకు స్థాన చలనం. శుభ కార్యాలకు హాజరవుతారు.

**కర్కాటకం:** సంతానాభివృద్ధి బాగుంటుంది. బ్యాంకు రుణాలు మంజూరు.

**సింహం:** దుష్ట సాంగత్యం మంచిది కాదని స్వీయానుభవంతో తెలుసుకుంటారు.

**కన్య:** ఆకస్మిక ప్రయాణం లాభిస్తుంది. వ్యాపారులకు పోటీ పెరుగుతుంది.

**తుల:** క్రయ-విక్రయాలు సామాన్యం. పెట్టుబడులు లాభిస్తాయి. గృహ యోగం.

**వృశ్చికం:** వ్యవసాయ భూమి కొనుగోలు చేస్తారు. సాహస నిర్ణయాలు అమలు.

**ధనుస్సు:** అనుకోని ఖర్చులు వచ్చి పడతాయి. విలువైన వస్తువులు లభిస్తాయి.

**మకరం:** విలువైన బహుమతులు లభిస్తాయి. వృత్తి వ్యాపారులకు సామాన్యం.

**కుంభం:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. అనుకోని ఖర్చులు ఉంటాయి.

**మీనం:** వ్యాపారులకు పోటీ అధికం. నూతన వస్త్రాభరణాలు కొనుగోలు చేస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు
62.84 కోట్లు
మరణాలు-65.66 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 2780
మరణాలు - 6

**తెలంగాణలో**

తాజా కేసులు- 84
మృతులు -0



## బివిఆర్‌ను అభినందించిన సిఎం జగన్

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైఎస్సార్సీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అమలులోనూ, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి ఉభయగోదావరి జిల్లాల బూత్ కమిటి రీజనల్ కోఆర్డినేటర్ బీవీఆర్.చౌదరికి సూచించారు. గురువారం సీఎం జగన్మోహన్‌రెడ్డిని ఆయన కార్యాలయంలో బివిఆర్ చౌదరి మర్యాదపూర్వకంగా కలిశారు. బివిఆర్ జన్మదినోత్సవం సందర్భంగా ఆయనకు సిఎం జగన్ స్వీట్ తినిపించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. వైఎస్సార్సీ ఆవిర్భావం నుంచి బివిఆర్ ఎంతో సేవలందించారని సిఎం జగన్ బివిఆర్‌ను అభినందించారు.

## ములాయం కుటుంబ సభ్యులను పరామర్శించిన యనమల



**మంగళగిరి, అక్టోబరు 13, ప్రభాతవార్త :** సమాజ్ వాది పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్ మృతిపట్ల టిడిపి సీనియర్ నేత, పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు విచారం వ్యక్తంచేశారు. ములాయం స్వగ్రామమైన ఉత్తరప్రదేశ్‌లోని ఇటావా జిల్లా సాయిఫాయి వెళ్లిన యనమల ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ములాయం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ములాయం కుమార్డు అఖిలేష్‌యాదవ్ తో మాట్లాడి ధైర్యం చెప్పారు. ములాయం మరణంతో దేశం ఒక దార్శనికుడిని, గొప్ప రాజకీయ నేతను కోల్పోయిందన్నారు. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన ఆయన సాధించిన విజయాలు అసాధారణమైనవని, తన జీవితకాలం పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసమే ములాయం పనిచేశారని ఈ సందర్భంగా యనమల గుర్తుచేసుకున్నారు.



## స్విమ్స్ ట్రస్ట్ పథకాలకు రూ.కోటి విరాళం

### విదేశీ భక్తుల విశ్వాసం

**తిరుమల,అక్టోబరు 13ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నడుస్తున్న స్విమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో పలు రకాల పథకాలకు వినియోగించుకునేందుకు వీలుగా యుఎస్‌ఎలో స్థిరపడిన భక్తులు కోటిరూపాయలు విరాళం ఇచ్చారు. గురువారం ఉదయం దేగా వినోద్ కుమార్, దేగా రాధికారెడ్డిలు ఈ కోటి రూపాయలు విరాళాల డిడిలను టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు. దాతలను ఈ సందర్భంగా అభినందించారు.

## ఎ కొండూరు మండలంలో కేశినేని శివనాథ్ పర్యటన

**ఎ కొండూరు, అక్టోబరు 13, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఐసిఎంఆర్ రిసెర్చ్ సెంటర్ ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరులో ఏర్పాటు చేయాలని ఐసిఎంఆర్ బృందంచే నియోజకవర్గంలో పర్యటించాలని చంద్రబాబు నాయుడు కోరిన పిమ్మట తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలోని కిడ్నీ బాధితుల సహాయార్థం ఈ నెల 14న శుక్రవారం ఉదయం పర్యటించి బాధితులను పరామర్శించి సేవలందిస్తారని కేశినేని ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ కేశినేని శివనాథ్ (చిన్ని) మండలంలోని 21మంది డయాలసిస్ రోగులను పరామర్శించి, వారికి ఆర్థిక సహాయం అందచేసి, అనంతరం 190మంది కిడ్నీ బాధితులకు 3 నెలలకు సరిపడ మందులు 15 రోజులలోపు అందచేసే విధంగా కార్యాచరణ తయారు చేస్తున్నట్లు కార్యాలయ వర్గం తెలిపారు. మండలంలోని రామచంద్రాపురం, చీమలపాడు, కృష్ణారావుపాలెం, దీప్లానగర, చైతన్యనగర్, రేపూడి తండా, కుమ్మరికుంట్ల తండా, గొల్లమందల, కంభంపాడు, గోపాలపురం, పోలిశెట్టిపాడు, కోదూరు, అట్లప్రగడ, మత్రియా తండా గ్రామాల్లో శుక్రవారం ఉదయం పర్యటిస్తారని కేశినేని ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ కేశినేని శివనాథ్ (చిన్ని) గురువారం స్థానిక విలేకరులకు చరవాణి ద్వారా తెలిపారు.

# స్వామి సేవకు రాజకీయ 'సిఫార్సు'!

## అంగప్రదక్షిణ టోకెన్లకు స్థానికుల తిప్పలు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** "దేవుడు వరమిచ్చినా పూజారి అనుగ్రహం ఉండాలి" కదా అనే చందంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి చెంత అంగప్రదక్షణచేయడానికి టిటిడి అధికారులు ఆచరిస్తున్న విధానంతో స్థానిక భక్తుల తిప్పలు తప్పడంలేదు. గతంలో కొండపై పిఎసి 1 వద్ద కౌంటర్లలో గంటలతరబడి నిరీక్షించి ఆఫ్‌లైన్‌లో ఉచితంగా అందుకునే ఈ టోకెన్లను ఆన్ లైన్ చేయడంతో స్థానికంగా ఉంటున్న ప్రియభక్తులు ఇక్కట్లు పడుతున్నారు. అనాదికాలం నుంచి తరతరాలుగా తిరుమల, తిరుపతి స్థానికులు వెంకన్న భక్తులు వారంలో శనివారంరోజు తెల్లవారుజామున అంగప్రదక్షణ చేయడం భక్తితో ఆచరిస్తున్నారు. కొందరు భక్తులు రెండు మూడుదశాబ్ధలుగా శనివారం రోజు తిరుమల ఆలయంలో అంగప్రదక్షిణ కొనసాగిస్తూ తమ ఇలవేల్పు వడ్డీకాసుల వెంకన్న మొక్కులు తీర్చుకుంటుడటం పరిపాటిగా వస్తోంది. అయితే తిరుమలేశుని అంగప్రదక్షిణ టోకెన్లను కూడా టిటిడి అధికారులు తమ ఇష్టానుసారం ఆఫ్‌లైన్‌లో జారీచేసే వాటిని కూడా నాలుగైదు నెలలుగా ఆన్‌లైన్‌లో కేటాయించారు. రోజుకు (శుక్రవారం అంగప్రదక్షిణలేదు)750 మంది భక్తులకు అవకాశంకల్పిస్తోంది. ఈ టోకెన్లను ఆయా నెలకు సంబంధించి వారం, పదిరోజుల ముందు టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. ఈ టోకెన్లను చాలావరకు తిరుమల, తిరుపతిలో నివాసముంటున్న స్థానికులు పొందలేకపోతున్నారు. రోజు వారీగా ఆన్‌లైన్‌లో విడుదలచేసిన అంగప్ర దక్షిణ టోకెన్లను పొందిన భక్తులు కూడా చాలావరకు బయటి ప్రాంతాలనుంచి ఆయా రోజుల్లో తిరుమలకు చేరుకోవడం లేదనేది టిటిడి వర్గాల సమాచారం. ఆ టోకెన్లు వృధాగానే పోతున్నాయి. ఆన్‌లైన్‌లో ఉచిత టోకెన్లు పొంది కొండకు వచ్చిన భక్తులను మాత్రం తిరుమలలోని స్వామివారి పవిత్ర పుష్కరిణిలో పుణ్యస్నానం ఆచరించిన భక్తులను తడిబట్టలతో తెల్లవారుజామున 1.30గంటలకు వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్ క్యూలైన్‌ల్లో ఆలయంలోనికి అనుమతినిస్తారు.

ఈ భక్తులు కంపార్టుమెంట్లలో వేచివుంటే శ్రీనివాసుడికి తెల్లవారుజామున 2.30గంటలకు జరిగే సుప్రభాత సేవసమయంలో ఆలయంలోనికి అనుమతించి బంగారువాకిలి సమీపంలోనుంచి అంగప్రదక్షిణ చేయిస్తారు. భక్తులు ఇదీఎంతో పుణ్యప్రదంగా భావిస్తారు. అయితే టిటిడి అధికారులు తీసుకున్న నిర్ణయంతో జీవితాంతం ప్రతి శనివారం తప్పకుండా అంగప్రదక్షణ చేయాల్సిన స్థానిక భక్తులు గత నాలుగునెలలుగా టోకెన్లు అందుకోలేక తంటాలుపడుతున్నారు. అంతేగాక అధికారపార్టీ నేతల పేరుచెప్పుకుని కొందరు చేతివాటం చూపుతున్నారనే ఆరోపణలు లేకపోలేదు.

**ఆపదమొక్కులవాడికి అంగప్రదక్షిణ ఇష్టం!:**

కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వెంకన్నకు తన ప్రియభక్తులు సమర్పించే నిలువుదోపిడీలు, తలనీలాలు, అంగప్రదక్షిణ చేయడం, కాలినడకన వచ్చి మొక్కులు తీర్చుకునే భక్తులంటే మహాప్రీతి అని పురాణాల్లో గాథ. అంతటి విశిష్టత ఉన్న అంగప్రదక్షిణ చేయడానికి ఎన్నోఏళ్ల నుంచి స్థానికులు శుక్రవారం రోజు మధ్యాహ్నం నుంచి గతంలో తిరుమలలో పడిగాపులు కాసి టోకెన్లను అందుకునేవారు. ఇప్పుడు ఆన్‌లైన్ చేయడంతో వందలాది మంది స్థానిక భక్తులు తొలిరోజుల్లోనే నిరసన తెలిపారు. దీంతో స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులు, టిటిడి అధికారులు స్థానికులకు ఆఫ్‌లైన్‌లో 250 టోకెన్లు జారీచేస్తామని హామీ ఇచ్చారు. గత నాలుగునెలలుగా తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామి ఆలయం వద్ద జారీచేస్తూ వచ్చిన ఈ టోకెన్లను ఏకంగా రెండువారాలుగా స్థానికులకు తికమకపెట్టిస్తున్నారు. ఓ దశలో టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి కూడా ఆన్‌లైన్‌లో మిగిలిన టోకెన్లను శనివారం ఉదయానికి అంగప్రదక్షణకు సంబంధించి స్థానికులకు జారీచేస్తామని ప్రకటించారు. అయితే ఇదీ అధికారికంగా ఆచరణ కావడంలేదని స్థానిక శ్రీవారి భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా టిటిడి అధికారులు, పాలకమండలిలో స్థానికంగా ఉన్న ముగ్గురు సభ్యులు జోక్యం చేసుకుని స్థానిక భక్తులు భక్తిభావంతో, స్వామివారిపై విశ్వాసంతో అంగప్రదక్షిణ ప్రశాంతంగా చేసుకునే అవకాశం కల్పించాలని శ్రీవారి భక్తులు కోరుతున్నారు.

## తిరుపతిలోని పాతహుజూర్ ఆఫీసు భవనాలు చారిత్రకంగా పరిగణింపు

### 'వార్త' కథనంపై స్పందించిన టిటిడి

**తిరుమల,అక్టోబరు 13ప్రభాతవార్తప్రతినిధి:** దాదాపు వందేళ్ళకుపైగా చరిత్ర ఉన్న ఆధ్యాత్మికనగరం తిరుపతిలోని తిరుమల తిరుపతి దేవస్థానాల పూర్వపు పరిపాలన భవనం(హుజూర్ ఆఫీసు)చారిత్రక కట్టడాలుగా పరిగణించేందుకు నిర్ణయించింది. ఇందుకు సంబంధించి ఈ భవనాలను ఆధునీకరించి సంగీత నృత్య కళాశాలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధిచేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయనున్నారు. ఈ పాత హుజూర్‌ఆఫీసులో స్వామివారి బంగారు ఆభరణాల తయారీ, బంగారు తాపడం వంటి (జ్యువలరీ విభాగం)పనులు చేపడుతున్నారు. ఇక్కడ విలువైన బంగారు, వస్తువులు ఉన్నాయి. ఎంతో పురాతన భవనం కావడంతో కూలిపోకముందే బాగుచేయాలని రెండు నెలల క్రిందట 'వార్త' దినపత్రిక కథనం ప్రచురించింది. ఈ కథనంపై తాజాగా టిటిడి అధికారులు ముందుకు కదిలారు. పురాతన హుజూర్ ఆఫీసు భవనాలను పరిరక్షించుకునేందుకు సిద్ధమయ్యారు. ఇందుకు గురువారం ఉదయం టిటిడి జెఇఓ సదాభార్గవి, చీఫ్ ఆడిట్ ఆఫీసర్ శేషశైలేంద్ర, డిఇఓ గోవిందరాజన్, విద్యుత్ ఎస్ఇ వెంకటేశ్వర్లు, రెవెన్యూ ఎఇఓ మునిరత్నం, సంగీత నృత్యకళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్‌తో కలసి ఆమె పురాతన భవనాలను పరిశీలించారు. వందేళ్ళకుపైగా చరిత్ర ఉన్న కట్టడాలను ,భవనాలను చారిత్రకంగా పరిగణించాలని సూచించారు.

## ప్రతి ఒక్కరికి జగనన్న కాలనీల్లో ఇళ్లు నిర్మిస్తాం: మంత్రి ఉషాశ్రీచరణ్



వరదముంపు ప్రాంత ప్రజలతో మాట్లాడుతున్న మంత్రి ఉషాశ్రీచరణ్

**అనంతపురం, అక్టోబరు 13 ప్రభాతవార్త బ్యూరో :** అధైర్యపడకండి మీకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా వుంటుందని, జగనన్న కాలనీల్లో ప్రతి ఒక్కరికి ఇళ్లు నిర్మిస్తామని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమశాఖామంత్రి ఉషాశ్రీచరణ్ బాధితులకు భరోసా కల్పించారు. అనంతపురం జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలకు రాప్తాడు నియోజకవర్గం అనంతపురం రూరల్ మండలం సుందరయ్యకాలనీలో నీట మునిగిన ప్రాంతాల్లో చేపడుతున్న సహాయక చర్యలను మంత్రి పరిశీలించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తక్షణసహాయంగా బాధిత కుటుంబాలకు ప్రకటించిన ఒక్కొక్క కుటుంబానికి 2 వేల రూపాయల చొప్పున కాలనీవాసులకు పంపిణీ చేశారు. అనంతరం దుప్పట్లు అందచేసి వారికి ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ఎంపి గోరంట్ల మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

**ఉచిత బోరును ప్రారంభించిన మంత్రి ఉషాశ్రీచరణ్**

అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు గ్రామంలో తోపుదుర్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద రైతులకు ఉచితంగా వేస్తున్న బోరును గురువారం రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమశాఖామంత్రి ఉషాశ్రీచరణ్ ప్రారంభించారు. ముందుగా మంత్రి పూజలు నిర్వహించి టెంకాయ కొట్టి బోరును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అండగా ఉంటాం.. అధైర్య పడొద్దు

### జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి



సహాయక శిబిరంలోని వారితో మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

**అనంతపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త బ్యూరో :** వరద ప్రభావం ఎదుర్కొంటున్న ప్రాంతాల ప్రజలకు జిల్లా అధికార యంత్రాంగం అండగా వుంటుందని అనంతపురం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని మూడవ రోడ్డులోని జిఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సహాయక శిబిరాన్ని కలెక్టర్ సందర్శించారు. శిబిరంలో వున్న వారికి కనీస వసతులు ఏర్పాటు చేశామన్నారు. సమయానికి భోజనం, చిన్నపిల్లలకు పాలు, శిబిరంలో వైద్యసేవలు అందించేందుకు డాక్టర్లు, పరిశుభ్రంగా వుంచేందుకు పారిశుద్ధ్య కార్మికులను అందుబాటులో వుంచామన్నారు. జిఆర్ ఫంక్షన్‌హాల్‌లోని సహాయక శిబిరం పరిశీలన అనంతరం నడిమి కాలువ మీదుగా సుందరయ్య కాలనీని సందర్శించారు. సుందరయ్యకాలనీలో అప్పటికే సహాయక చర్యల్లో పాల్గొన్న మంత్రి ఉషాశ్రీచరణ్‌తో రానున్న రోజుల్లో కార్యాచరణపై చర్చించారు. నీటి ప్రవాహం తగ్గిన తరువాత ప్రభుత్వం ప్రకటించిన తక్షణ సాయం 2 వేల రూపాయలను ప్రతి ఒక్క బాధిత కుటుంబానికి అందిస్తామన్నారు. 17వతేదీ వరకు వర్షసూచనవున్నందున కాలనీవాసులకు సియోన్‌పురం ప్రాథమిక పాఠశాలలో భోజన వసతి ఏర్పాటు కొనసాగిస్తామన్నారు. అంతకుముందు నడిమి కాలువ వద్ద మాజీ మంత్రి పరిటాల సునీతతో మాట్లాడి బాధితులకు అండగా వుంటామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధుసూదన్, మున్సిపల్ కమీషనర్ భాగ్యలక్ష్మి, తహశీల్దార్ శ్రీధర్‌మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా ఫలితాలను పెంచేందుకు పటిష్ట చర్యలు

### పదవ తరగతి, ఇంటర్‌కు ప్రణాళికలు సిద్ధం


#### తరగతి గదిలో పాఠాలు విన్న మంత్రి మేరుగు నాగార్జున



విద్యార్థులతో పాటు తరగతిగదిలో కూర్చోని పాఠాలు వింటున్న మంత్రి మేరుగు

**బి.మఠం, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ఎస్సీ గురుకులాల్లో పదో తరగతి, ఇంటర్ పరీక్షలలో మరింత మెరుగైన ఫలితాలను పెంపొందేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టామని, దీనికోసం ప్రత్యేక ప్రణాళికను అమలు చేస్తున్నామని రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున వెల్లడించారు. విద్యార్థులతో పాటు ఆయన తరగతి గదిలో కూర్చోని పదవ తరగతి పాఠాలను విన్నారు. కడప జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి మేరుగు నాగార్జున గురువారం బ్రహ్మంగారి మఠం మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల ఆశ్రమ పాఠశాలను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి నాగార్జున మాట్లాడుతతూ, ప్రస్తుతం ఎస్సీ గురుకులాలకు చెందిన విద్యార్థులు పదోతరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలలో మంచి ఫలితాలనే సాధిస్తున్నారని చెప్పారు. అయితే ఈ ఫలితాలతో సంతృప్తి చెందకుండా వంద శాతం ఫలితాలను సాధించాలన్న లక్ష్యంతో ప్రణాళికలను రూపొందించి వాటిని పటిష్టంగా అమలు చేస్తున్నామని చెప్పారు.

టీచర్లు పాఠ్యాంశ ప్రణాళిక ప్రకారంగానే విద్యార్థులకు పాఠాలను బోధించాలని, ఏడాదిలో పూర్తిచేయాల్సిన సిలబస్‌ను రెండు, మూడు నెలల్లో పూర్తి చేయకూడదని స్పష్టమైన ఆదేశాలను జారీ చేసామనివెల్లడించారు. విద్యార్థులకు వారాంతపు పరీక్షలను నిర్వహించి వాటిలో విద్యార్థులు సాధించిన ఫలితాల మేరకు తక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రత్యేకంగా తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగానే ఆయన పదవ తరగతి విద్యార్థులకు బోధిస్తున్న పాఠశాలను తరగతి గదిలో విద్యార్థులతో పాటుగా కూర్చోని ఆలకించిచారు. కాగా ఇటీవల ఇదే ఆశ్రమ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులను వారి తల్లిదండ్రుల వెంట మినహా ఒంటరిగా బయటికి పంపించకూడదని ప్రిన్సిపల్ చెన్నయ్యకు ఆదేశించారు. విద్యార్థులు పెన్నులు, పెన్సిళ్ల కోసం సమీపంలోని దుకాణాలకు వెళ్తున్నారని తెలియడంతో అక్కడికి కూడ విద్యార్థులను పింపించకూడదనికోరారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ వారికి తగిన సహాయం చేస్తామని మంత్రి నాగార్జున హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిఓ సుకన్య తదితరులు పాల్గొన్నారు.



గవర్నర్‌కు జ్ఞాపిక అందజేస్తున్న విసి రాజశేఖర్

# గవర్నర్‌తో ఎఎన్‌యు విసి భేటీ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, అక్టోబరు13, ప్రభాతవార్త:** వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ గురువారం రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ ఛాన్సలర్ బిశ్వభూషణ్ హరిచందన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వీసి రాజశేఖర్ గవర్నర్‌ను జ్ఞాపిక, శాలువతో సత్కరించారు. ఏఎన్‌యుకు వైస్-ఛాన్సలర్‌గా నియమించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. విశ్వవిద్యాలయం అభివృద్ధికి అహర్నిశలు శక్తివంచన లేకుండా కృషిచేస్తానని, విశ్వవిద్యాలయాన్ని ఉన్నతమైన స్థితిలో ఉంచేందుకు పాటుపడతానని ఈ సందర్భంగా గవర్నర్‌కు తెలియజేశారు. అనంతరం విశ్వవిద్యాలయం సాధించిన ర్యాంకులు, రికార్డులు, అవార్డులు, సర్టిఫికెట్‌ల వివరాలను, భవిష్యత్ కార్యచరణ, ముందున్న లక్ష్యాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లారు. విసి రాజశేఖర్‌కు గవర్నర్ హరిచందన్ శుభాకాంక్షలు తెలిపారు. విశ్వవిద్యాలయాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు.

**విద్యాశాఖా మంత్రి బొత్స సత్యన్నారాయణతో భేటి**

వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్ గురువారం రాష్ట్ర విద్యాశాఖా మంత్రిబొత్స సత్యన్నారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. వీసిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత మంత్రిని కలిసి కృతజ ్ఞతలు తెలియజేశారు. విశ్వవిద్యాలయంలో జరుగుతున్న కార్య క్రమాలను, విద్యావిషయక అంశాలను మంత్రి దృష్టికి వీసి తీసుకెళ్ళారు. విశ్వవిద్యాలయం సర్వతోముఖాభివృద్ధికి మీవంతు సహకారం అందించాలని విసికోరారు. ఈ సందర్భంలో మంత్రి వీసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాష్ట్రంలో జిసిసి అభివృద్ధికి రవాణా కీలకం

### జిసిసి రాష్ట్ర రవాణాధికారి డియస్ నాయుడు

**రాజవొమ్మంగి, అక్టోబరు 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జిసిసి అభివృద్ధికి రవాణాయే కీలకమని జిసిసి రాష్ట్ర రవాణాధికారి డి.యస్.నాయుడు అన్నారు. గురువారం అల్లూరి జిల్లాలో రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి జిసిసి బ్రాంచ్ పరిధిలో వినియోగించే వాహన తనిఖీల పరిశీలన నిమిత్తం ఆయన వచ్చారు. ఈసందర్భంగా డి.యస్.నాయుడు ప్రభాతవార్తతో మాట్లాడుతూ 36 సం.లపాటు ఆర్టీసీ డిపో మేనేజర్‌గా యస్.కోట, మద్దిలపాలెంల్లో పనిచేసానన్నారు. రాష్ట్రంలో జిసిసి సంస్థ ఆధ్వర్యంలో 9 డివిజన్ ఆఫీసులు, 26 బ్రాంచ్‌ల్లో వినియోగించే లారీలు, టాటా 207 వాహనాలు, ఐసర్, బోలేరా, కార్లు, టూవీలర్స్ కలిపి 79 వాహనాలను వినియోగిస్తున్నారని తెలిపారు. ఈవాహనాల మరమ్మత్తులను గుర్తైతే వాటిని తిరిగి వినియోగంలోకి తేవడానికి రూ.10 వేలు ఖర్చు దాటిన వాటిని స్వయంగా పరిశీలించిన పిదప వాటికి మరమ్మత్తులు చేయడం జరుగుతుందని అన్నారు. జిసిసి ఆధ్వర్యంలో రాష్ట్రంలో 14 హెచ్.పి.సి.యల్ రిటైల్ పెట్రోల్ బంకు ఉన్నాయన్నారు.

రంపచోడవరం, అడ్డతీగలల్లో ఐ.ఓ.సి రిటైల్ పెట్రోల్ బంకు మార్పు జరుగుతుందన్నారు. జెడ్డంగిలో పెట్రోల్ బంకు నిర్మాణస్థలాన్ని పరిశీలించారు. రాజవొమ్మంగి, అడ్డతీగల బ్రాంచ్‌లు, రంపచోడవరం డివిజన్ ఆఫీసు పరిధిలో వాహనాలను చూసారు. ఈకార్యక్రమంలో రాజవొమ్మంగి జిసిసి బ్రాంచ్ మేనేజర్ విజయలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ గౌరమ్మ, జూనియర్ అసిస్టెంట్ జె.శ్రీనివాస్, టైపిస్ట్ వీరభద్రరావు పాల్గొన్నారు.

## మిడ్ లెవల్ హెల్త్ సూపర్ వైజర్ పోస్టుల భర్తీ ప్రక్రియపై హైకోర్టు డివిజన్ బెంచి స్టే

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 1681 మిడ్ లెవల్ హెల్త్ సూపర్ వైజర్ పోస్టులు (ఎంఎల్‌హెచ్‌పీ) భర్తీ ప్రక్రియపై హైకోర్టు డివిజన్ బెంచి స్టే విధించింది. సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును నిలిపేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. డాక్టర్ వైఎస్‌ఆర్ గ్రామీణ ఆరోగ్య క్లినిక్‌లు, వెల్‌నెస్ సెంటర్లో 1681 ఎంఎల్‌హెచ్‌సీ పోస్టుల నియామకానికి ఈ ఏడాది ఆగస్టు9న ప్రజా ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ మిషన్ డైరెక్టర్ నోటిఫికేషన్ ఇచ్చింది. నిబంధనలకు విరుద్ధంగా ఈ నోటిఫికేషన్ ఇచ్చారంటూ ఆయుర్వేదం వైద్యులు పి.అనిల్‌కుమార్, శివకృష్ణ ఎపి హైకోర్టు ఆశ్రయించారు. సింగిల్ బెంచి కోర్టు దీనిపై విచారణ చేపట్టింది. అయితే నియామక ప్రక్రియలో ముందుకు వెళ్లడానికి ప్రభుత్వానికి వీలు కల్పించింది. దీంతో పిటిషనర్లు హైకోర్టు డివిజన్ బెంచిని ఆశ్రయించారు. మన పొరుగు రాష్ట్రం తెలంగాణాతో సహా ఇతర రాష్ట్రాల్లో ఈ పోస్టుల్లో ఆయుష్ పరిధిలోని వైద్యవిద్యార్హతల గల వైద్యులను ఎంఎల్‌హెచ్‌పీగా నియమిస్తున్నారని డివిజన్ బెంచికి పిటిషనర్లు వివరించారు. ఏపీలో మాత్రం ఇందుకు భిన్నంగా ఆయుష్ డాక్టర్ల పేర్లను పరిశీలన చేయకుండా, ఇంటర్వ్యూలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఈ పోస్టుల భర్తీకి కేవలం బిఎస్సీ(నర్సింగ్)ను విద్యార్హతను మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం ఏమిటనీ ఫిటిషనర్ తరపు న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ వాదించారు. ఇప్పటికి భర్తీ ప్రక్రియను కొనసాగనివ్వాలని ప్రభుత్వం తరపు న్యాయవాది హైకోర్టును కోరారు. వచ్చే ఎంపికల్లో వారి పేర్లు పరిశీలనలోకి తీసుకుంటామని తెలిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత హైకోర్టు డివిజన్ బెంచి మార్గదర్శక సూత్రాలకు భిన్నంగా ఎలా వ్యవహరిస్తారని ప్రశ్నించింది. ఎంఎల్‌హెచ్‌పీ పోస్టుల భర్తీ ప్రక్రియపై స్టే విధిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.

## పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** రహదారులు, నౌకాయానం, పౌరవిమానయానం, పర్యాటక, సాంస్కృతిక పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి గురువారం ఢిల్లీలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ట్వీట్ చేస్తూ ఆయా రంగాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటికి సరైన పరిష్కార మార్గాలను కేంద్ర ప్రభుత్వానికి సూచించి అవి అమలయ్యే విధంగా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. కలియుగదైవం శ్రీవెంకటేశ్వరుని ఆశీస్సులు పొంది పదవీ బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. గతంలో కామర్స్ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా విజయసాయిరెడ్డి విశేష సేవలందించారు. వాణిజ్య రంగానికి సంబంధించి పలు జాతీయ అంతర్జాతీయ అంశాలను పరిశో ధించి కేంద్ర ప్రభుత్వానికి విలువైన సూచనలు అందించి పార్లమెంటరీ కమిటీలస్థాయికి మరింతవన్నె తెచ్చారు. ఈసందర్భంగా తనపై నమ్మకంతో ఎంతగానో ప్రోత్సహించి ఈపదవి వరించడానికి కారణమైన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నట్టు ఆయన పేర్కొన్నారు.

## రాయలసీమ విశ్వవిద్యాలయానికి హైకోర్టులో ఊరట

**విజయవాడ,అక్టోబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు రాయలసీమ విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీలకు పెద్ద ఊరటను ఇచ్చింది. ట్యూషన్ ఫీజు రీఎంబర్సు మెంట్ విషయంపై ఈ విశ్వవిద్యాలయంలో 2019-20కి సంబంధించి బకాయిలు చెల్లింపులు జరగలేదనే పిటిషన్‌ను గురువారం ఏపీ హైకోర్టు విచారించింది. విద్యార్థులకు రీఎంబర్స్‌మెంట్ ఇస్తామన్న నేపథ్యంలో ఆ దిశలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి వుందని న్యాయమూర్తి అభిప్రాయపడ్డారు. సాంకేతిక కారణాలు చూపి స్కాలర్‌షిప్‌ను నిలిపివేయడం సరైన చర్య కాదన్నారు.

**నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్**

(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

జోనల్ కార్యాలయం: 3-6-666, బార్వేల్ ఛాంబర్స్, వీధినెం.10, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500029, తెలంగాణ రాష్ట్రం. ఫోన్ నెం.040-29701389. మొబైల్: 8885002445.

**నిర్వహణ మరియు రవాణా కాంట్రాక్టర్ల నియామకం కోసం టెండరు ఆహ్వాన ప్రకటన (ఇ-టెండరు)**

M/s నేషనల్ ఫర్టిలైజర్స్ కార్పొరేషన్, పేరొందిన CPSU, NFL కోసం దిగువ తెలుపబడిన రేక్ పాయింట్ల వద్ద రెగ్యులర్ ప్రాతిపదికన 2 సం॥ల కాలానికిగాను నిర్వహణ మరియు రవాణా కాంట్రాక్టర్ల నియామకం జరపాలని ఆశిస్తున్నది. ప్రతీ రేక్ పాయింట్ టెండరు వివరాలను వెబ్‌సైట్:www.nationalfertilizers.com and http://etenders.gov.in/eprocure/app వద్ద వీక్షించి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

| రాష్ట్రం | రేక్‌పాయింట్ | చివరి తేదీ |
| --- | --- | --- |
| తెలంగాణ | ఖమ్మం, వరంగల్ | 05.11.2022 |
| ఆంధ్రప్రదేశ్ | పడుగుపాడు, చీరాల | 05.11.2022 |
| ఆంధ్రప్రదేశ్ | ఒంగోలు, చిత్తూరు, విజయనగరం, శ్రీకాకుళంరోడ్ | 14.11.2022 |

ఇ-టెండరు మాత్రమే అంగీకరింపబడతాయి. ఒకవేళ, టెండరునకు సవరణ/చేర్పుగానీ ఉన్న పక్షంలో అట్టిది వెబ్‌సైట్లలో తెలుపబడతాయి.

జోనల్ మేనేజరు

వార్త

దూరతీరాలు చేర్చేందుకు పుస్తకాన్ని మించిన నౌకలేదు.

-డికిన్సన్

# ధరల మంటలు!

సన్నాయినొక్కులే కానీ సంగీతం లేదన్నట్లుగా ఉంది ధరల విషయంలో పాలకులు వ్యవహరిస్తున్నతీరు. అదుపుఆజ్ఞ లేకుండా పెరిగిపోతున్న ధరలను నియంత్రిస్తాం, నల్లబజారులపై ఉక్కుపాదం మోపుతామని పాలకులు పదేపదే ప్రకటనలు, హెచ్చరికలు చేస్తున్నారే తప్ప ఆచరణలో మాత్రం ఏమీ చేయలేకపోతున్నారు. అధికారంలోకి ఎవరు వచ్చినా ఇదే పరిస్థితి. స్వరం మారుతున్నదే తప్ప పాటమాత్రం పాతదే అన్నట్లుగా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ధరల విషయంలో ఆవేదన, ఆందోళనలు వ్యక్తం చేసి, రోడ్లపైకి వచ్చి, ఉద్యమాలు చేపడుతున్న పెద్దలే అధికారంలోకి రాగానే మారిపోతున్నారు. ఇటీవల పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్యులు విలవిల్లాడిపోతున్నారు. ముఖ్యంగా పండుగ సీజన్‌లో ప్రజల అవసరాలను ముందుగానే పసిగట్టి కృత్రిమ కొరత సృష్టించి ఇష్టానుసారంగా ధరలను పెంచుకుంటున్నారు. ఒక్కరోజు ఉన్న ధర మరుసటి రోజు ఉండడంలేదు. ఈ ధరలు కొండెక్కడానికి కారకులు ఎవరో? కారణాలు ఏమిటో? ఎవరికి చెప్పుకోవాలో ? చర్యలు ఎవరు తీసుకుంటారో దిక్కుతోచక సన్నజనంతోపాటు మధ్యతరగతి కుటుంబాలు కొట్టుమిట్టాడుతున్నాయి. మరొకపక్క గతంలో ఎన్నడూలేని విధంగా ద్రవ్యోల్బణం పరిస్థితి ఆందోళనకరంగాఉన్నట్టు ఆర్థికనిపుణులే వ్యక్తం చేస్తున్నారు. రీటైల్ ద్రవ్యోల్బణం వరుసగా తొమ్మిదో నెల రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియాకు కేంద్రం నిర్దేశిస్తున్న ఆరుశాతం వద్ద కట్టడి పరిధి దాటిపోయింది. ఆగస్టులో ఏడు శాతం ఉంటే, సెప్టెంబరులో 7.4శాతానికి పెరిగింది. గత యేడాది సెప్టెంబరులో రీటైల్ ద్రవ్యోల్బణం 4.35 శాతంమాత్రమే. ఆగస్టులో పారిశ్రామిక ఉత్పత్తి సూచీ వృద్ధిలేకపోగా దాదాపు 0.8 శాతానికి తగ్గిపోయింది. పారిశ్రామిక ఉత్పత్తి గత ఒకటిన్నర సంవత్సరాల్లో ఎన్నడూలేనంతగా తీవ్ర పతనానికి క్షీణించింది. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, చైనాలో కరవు పరిస్థితులు దీనికితోడు అనాలోచిత నిర్ణయాలు ఈ పరిస్థితికి కారణమనే ఆరోపణలను తోసిపుచ్చలేం. పెట్రోల్, డీజిల్ లాంటి ఇంధనాల ధరలు అకాశాన్ని అంటడంతోనే వాటి ప్రభావం అన్నిరంగాలతోపాటు వ్యవసాయరంగంపై తీవ్రంగా పడింది. దీంతో వ్యవసాయరంగంలో పెట్టుబడులు పెరిగిపోతున్నాయి. పండించిన పంటలకు ధరలు తగ్గిపోతున్నాయి. గిట్టుబాటు ధరరాక అన్నదాతలే అల్లాడిపోతున్నారు. రైతుల వద్ద పంటలు ఉన్నప్పుడు వాటి ధరలు విపరీతంగా తగ్గి, వారి వద్ద నుంచిప్రైవేట్ వ్యక్తుల గోదాముల్లోకి చేరుకోగానే అందుకోలేనంతగా పెరిగిపోతున్నాయి. ఇదేదో ఇప్పటికిప్పుడు కొత్తగా వచ్చిందని చెప్పడం లేదు. ఏనాటి నుంచో జరుగుతున్నది. రానురాను పెరిగిపోతున్నది. ఈ విషయాలన్నీ పాలకులకు తెలియందికాదు. కొందరు దళారులు, కమిషన్‌ల రూపంలో కోట్లాది రూపాయలు భోంచేస్తున్నారు. చట్టప్రకారం లైసెన్సులు పొందినా నిబంధనలను అతిక్రమించి అటు రైతులను, ఇటు వినియోగదారులను దోపిడీ చేస్తున్నారు. ఇలా దళారుల దోపిడీకి గురికాకుండా నివారించి రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించి ఇటు వినియోగదారులకు సరైన ధరలకు నిత్యాసవర వస్తువులను అందించడంలో కీలక పాత్ర వహించాల్సిన మార్కెట్ కమిటీలు, ఇటు రైతులు, వినియోగదారులకు భక్షక కంపెనీలుగా రూపాంతరం చెందాయి. అందుకు ప్రధాన కారణం ప్రజాస్వామ్యం, ప్రజా స్వామ్యం అంటూ వేదికలెక్కి అరిచే పెద్దలే మార్కెట్ కమిటీల విషయంలో ఇదే ప్రజాస్వామ్యాన్ని భూస్థాపితం చేస్తున్నారు. నామినేషన్ పద్ధతి ఎవరు, ఎప్పుడు ప్రవేశపెట్టారో కానీ ఈ మార్కెట్ కమిటీలు రైతుల పాలిట శాపాలుగా పరిణమించాయి. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక కావాల్సిన రైతు ప్రతినిధులకు బదులు అధికారంలో ఉన్న పార్టీనేతల బంధుమిత్రులనో, లేక తమ తోకాలుగానో, బాకాలుగానో ఉన్న రాజకీయ కార్యకర్తలనో ఈ కమిటీల్లో నియమించుకున్నారు. మార్కెట్ కమిటీలు రాజకీయ పునరావాస కేంద్రాలుగా రూపాంతరం చెందాయి. ఇందులో ప్రజలచే తిరస్కరించబడిన వారు, ఎన్నికల్లో పోటీ చేసే సత్తా లేనివారు, ప్రజాసేవ అంటే ఏమిటో తెలియనివారిని ఈ కమిటీల్లో చొప్పిస్తున్నారు. పాలకుల దయాదాక్షిణ్యాల మీద ఎంపికైన పాలక మండళ్ల ఉనికి నామమాత్రమేకాదు దళారుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాయి. దీంతో రైతుల నుంచి వచ్చే సరుకుల ధరలను నియంత్రిస్తున్నారు. అవసరమైతే ఇతర ప్రాంతాల నుంచి సరుకులను తెప్పించి రైతుల ఉత్పత్తులను దెబ్బతీస్తున్నారు. ఈ భాగోతం అంతా బహిరంగంగా జరుగుతున్నా కోట్లాది మంది రైతులు, ప్రజలు అల్లాడుతున్నా పాలకులు ప్రకటనలు, హెచ్చరికలు, సమీక్షలు, సమావేశాలతో కాలం గడుపుతున్నారే తప్ప ఏమీ చేయలేకపోతున్నారు. ప్రైవేట్ సంస్థలు పెంచితే ఏదో అనుకోవచ్చు. అయినా వారి మీద చర్యలు తీసుకుంటామని పాలకులు హెచ్చరిస్తూనే ఉంటారు. కానీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వఆధీనంలో నడుస్తున్న రైల్వేలు, మరి కొన్నిసంస్థలు ఛార్జీలు భారంగా పండగ సీజన్‌లో మరింత పెంచి సొమ్ముచేసుకోవడం ఎంతవరకు సమంజసం?రైల్వే శాఖ పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని ఫ్లాట్‌ఫారం టిక్కెట్టుధర ఏస్థాయిలో పెంచారో వేరే చెప్పక్కర్లేదు. ఇది ప్రజల అవసరాలతో వ్యాపారం చేయడం కాదా? మేము చేస్తే తప్పేంటని దళారుల ప్రశ్నలకు జవాబులు లేవేమోననే చెప్పొచ్చు. అదుపులేకుండా పెరిగిపోతున్న ఈధరలు జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. బడుగు, పేద వర్గాలే కాదు మధ్యతరగతి ప్రజలు అల్లాడిపోతున్నారు. రెక్కాడితేకానీ డొక్కాడని ప్రజలు, నెలసరి జీతగాళ్లు, పరిమిత ఆదాయవర్గాల పరిస్థితి అయోమయంగా తయారైంది. ఇతర మార్గాల్లో ఆదాయం ఉంటే తప్ప సంసారం నడపలేని దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి.

తను చేసే ప్రతి పనికి పదిమంది నుంచి ప్రశంసలు అందుకోవాలని ఆరాటపడటమే మనిషి యొక్క గొప్ప బలహీనత.



విలియం జేమ్స్

పరిస్థితులు మానవుడి ఆధీనంలో ఉండవు. అయితే అతడి ప్రవర్తన మాత్రం అతడి ఆధీనంలోనే ఉంటుంది.



బెంజమిన్ డిజ్రాయిలి

## ప్రజావాక్కు



### అధికారులేం చేయగలరు?

గడపగడపకు కార్యక్రమంలో ఆయాగ్రామాల్లో ప్రజలు సమస్యలపై నిలదీస్తుంటే నేతలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిధులు కేటాయించకుండా, బిల్లులు చెల్లించకుండా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తే సమస్య పరిష్కారం అవుతుందా? మంత్రులు రాష్ట్ర సచివాలయానికి రావడం మానేశారు. ఇక పాలన అంతా బటన్ నొక్కుడుతోనే సరిపోతుంది. మూడు సంవత్సరాలపాటు గ్రామాలవైపు తొంగిచూడకుండా, ఇప్పుడు అధికారులపై వీరంగం వేస్తే వారు మాత్రమే ఏమి చేయగలరు? నేతలు వివిధ శాఖలు చెల్లించవలసిన బకాయిలకు చెల్లింపు జరిగేలా చూస్తే అధికారులు పనులు చేయించగలరు. ప్రభుత్వం ప్రాధాన్యతలను విస్మరించడంతో ఉద్యోగులకు పనిలేకుండాపోయింది.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### బస్టాండ్లలో సమస్యల తిష్ట

నిత్యం లక్షలాది మంది ప్రయాణికులను చేరవేస్తూ కోటాది రూపాయలను ఆర్జిస్తున్న ఆర్టీసీ ప్రయాణికులు వేచి ఉండేబస్టాండ్లలో కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమవుతుందనే విమర్శలువినిపిస్తున్నాయి. తాగునీరు, మొదలు వినోదంవరకు అన్నీసమస్యలే. దాహం తీర్చుకునేందుకు శుద్ధజలం అందుబాటులో ఉండడం లేదు. ఉక్కపోతకు ఉపశమనం పొందేందుకు ఏర్పాటు చేసిన ఫ్యాన్లు, వినోదం కోసంఏర్పాటుచేసిన టీవీలు, భద్రత కోసం ఏర్పాటు చేసిన సీసీకెమెరాలు అలంకారప్రాయంగానే దర్శనమిస్తున్నాయి. రాత్రిసమయాలలో విద్యుత్ దీపాల నిర్వహణ సరిగా ఉండట్లేదు. పారిశుధ్యం, టాయిలెట్స్ నిర్వహణ అంతంత మాత్రమే. దోమల బెడద ఎక్కువగా ఉంటుంది. బస్టాండ్ ఆవరణలోని దుకాణాలలో వస్తువులు కొనాలంటే అధిక ధరలు చెల్లించాల్సివస్తుంది. ఆర్టీసీ ఉన్నతాధికారులు సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

కొందరు ఎక్కడపడితే అక్కడ చెత్తను వేస్తూ పరిసరాలను పాడు చేస్తున్నారు. ఇలా చెత్తను ఎక్కడబడితే అక్కడ వేయడం వల్ల అక్కడ దోమలు, ఈగలు చేరి వాటివల్ల ప్రజలు అనారోగ్యపాలవుతున్నారు. పర్యావరణం కలుషితం అవుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరు ఇంటి ముందుకు వచ్చే చెత్త బండిలోనే చెత్తను వేయాలి. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### దిశ చట్టం కాలేదు?

పట్టపగలు నడిరోడ్డుపై యువతిని దారుణంగా హత్య చేస్తే ముఖ్యమంత్రి పోలీసులను దిశచట్టం కింద చర్యలు తీసుకోమని ఆదేశించారు. 2019లో అనేక లోపాలతో దిశ బిల్లు ఆమోదం కోసం కేంద్రానికి పంపితే వారు లోపాలు సవరించి పంపమని తిప్పి పంపారు. ఆ పైన బిల్లు చట్టంగా రూపొందడానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవచూపలేదు. ఆబిల్లు ఇంతవరకు చట్టంగా రూపొంద లేదు. ఇలా మహిళలపై అఘాయిత్యాలు రోజురోజుకు పెరిగిపోతున్నా నిందితులకు శిక్షపడిన దాఖలాలు లేవు. ఇంకా చెప్పాలంటే కేసులను నీరుగార్చడానికి పోలీసులపై రాజకీయ ఒత్తిళ్లు పెరిగిపోతున్నాయి. రాష్ట్రంలో మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### న్యాయం నాలుగు కాలాలు బతకాలి

న్యాయాన్యాయాలను తూచిచెప్పే న్యాయస్థానంలో చట్టం అందరికీ చుట్టంకావాలి. ఐటీయాక్టులోని సెక్షన్ 66ఏను 2015లోనే సుప్రీంకోర్టు కొట్టివేసి ఏడేళ్లు అవుతున్నా దేశంలోని చాలా ప్రాంతాల్లో పోలీసులు ఇదే సెక్షన్ ఆధారంగా కేసులు నమోదు చేస్తున్నారని యూనియన్ ఫర్ సివిల్ లిబర్టీస్ దాఖలు చేసిన పిటిషన్ విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు సిజెఐ జస్టిస్ యూయూలలిత్, జస్టిస్ ఎస్ రవీంద్ర భట్, జస్టిస్ అజయ్ రస్తోగీల నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపడుతూ ఇటీవల చట్టంలో రద్దుచేసినసెక్షన్ల ఆధారంగా కేసులుఎలానమోదు చేస్తారని, నిలదీయడమే కాక రద్దు చేసిన సెక్షన్ల ఆధారంగా కేసులు పెడుతున్న వైనంపై అన్ని రాష్ట్రాలకు సమాచారం చేరవేయాలని, రద్దు చేసిన సెక్షన్‌పై ఇకపై ఎలాంటి కేసులు నమోదు కాకుండా ఉత్తర్వులు జారీ చేయాలని కూడా కేంద్రానికి సుప్రీంకోర్టు సూచించడంశుభపరిణామం. దీనివలన న్యాయవ్యవస్థపై సామాన్యునికి సైతం విశ్వాసం పెరుగుతుంది.

-డా.దన్నాన అప్పలనాయుడు, విజయనగరం

### అధికారం ఒక్కరిదేనా!

పాలన బాగోలేకపోయినా పాలకులుతమను ఎన్నితిప్పలు పెడుతున్నా తెలుగురాష్ట్రాల ప్రజలు వీరికే జేజేలు పలుకుతున్నారు. ఏ ఎన్నికలు జరుగుతున్నా వీరినే గెలిపిస్తున్నారు. అది కూడా ఏకపక్షంగా. గుజరాత్, హిమాచల్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలోను ఇలానే జరుగుతోంది. ఆయా రాష్ట్రాలలోని బిజెపి ప్రభుత్వాలు ఎన్ని తప్పులు చేస్తున్నా ప్రజలు క్షమిస్తున్నారు. పాలకులుగా మళ్లీ వారినే ఎన్నుకుంటున్నారు. ప్రజలు ఆలోచాన విధానంలో మార్పురావాలి. పాలించే అవకాశం అందరికి ఇవ్వాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆహార భద్రతలో నిల్వలను అరికట్టాలి

**సార్వజనీన ఆహార భద్రతకు కేంద్ర రాష్ట్రాలు కృషి చేయాలి. పిడిఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేయకుండా బయోమెట్రిక్ క్రాప్స్ టెక్నాలజీని మరింత సమర్థవంతంగా వినియోగించాలి. అక్రమ బియ్యం, సరఫరాదారులపై పిడి కేసులు పెట్టాలి. రేషన్ డీలర్ల కమిషన్ పెంచాలి. ఆహార సబ్సిడీకి బదులు డిబిటిఎల్ ప్రత్యక్ష నగదు బదలీ ప్రయత్నం మరింత ఆకలి మరణాలకు కారణం కావచ్చు. ఎందుకంటే చట్టం అమలైన నాడు ప్రపంచ ఆకలి సూచిలో 55వ స్థానంలో ఉన్న భారత్ 2021లో 116 దేశాలలో 101వస్థానంలో ఉంది.**



తండ ప్రభాకర్

మానవుని ప్రాథమిక కనీస అవసరాలలో ముఖ్యమైనది ఆహారం. ఆకలి దప్పులతో అలమటించేవానికి అభివృద్ధి లెక్కలు చెవికెక్కవు. ఏ దేశ అభివృద్ధి అయినా ఆ దేశ మానవాభివృద్ధిపై ఆధారపడి ఉంటుంది. నాణ్యమైన మానవ వనరులతోనే ఎక్కువ మానవాభివృద్ధి జరిగి తద్వారా దేశాభివృద్ధి సాధ్యమవుతుంది. నాణ్యమైన ఆహారం, నీరు ఆరోగ్య సమాజ నిర్మాణంలో కీలక పాత్ర వహిస్తాయి. స్వాతంత్య్ర అమృతోత్సవాల వేళ నేడు దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు మూడుపూటల భోజనం చేసేలా చేయడం పెనుసవాలే. 2013 జాతీయ ఆహార భద్రతా చట్టం ఈ సవాలును సుసాధ్యం చేస్తూ దేశంలో ఎక్కడా ఆకలికేకలు వినిపించకుండా చేస్తూ రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కును ప్రతి భారతీయుడు పొందేలా చేస్తుంది. స్వాభావికంగా వ్యవసాయ ప్రధాన దేశమైన భారత్ వలసపాలన వల్ల 1943లో తీవ్ర ఆహార కొరతను ఎదుర్కొంది. ప్రపంచ యుద్ధాల ప్రభావం, బ్రిటిషు వారు వ్యవసాయ, నీటిపారుదల రంగాల పట్ల వహించిన నిర్లక్ష్యం, కరవులు, కృత్రిమ కొరత, నల్లబజారు వ్యాపారం తదితర కారణాలతో 40 లక్షల మంది బెంగాల్, ఇతర ఉత్తరఈశాన్య రాష్ట్రాలలో అసువులు బాసారు. స్వరాజ్యం సిద్ధించాక బహుళార్థ సాధక పథకాల నిర్మాణం జరిగి ఆహారోత్పత్తి పెరిగినప్పటికీ కరవు కాటకాలు, ఆహార సరఫరా గొలుసు వైఫల్యాలు, దిగుమతులపై ఆధారపడే పరిస్థితులు ప్రజల ఆకలి కేకలకు కారణమయ్యాయి. 2010 నాటికి దేశంలోని ఎఫ్‌సిఐ గోడౌన్లలో పుష్కలమైన ధాన్యాలున్నా అనేక రాష్ట్రాలలో ఆహారం కొరత వల్ల మరణాలు, ముక్కిపోయిన ధాన్యాన్ని సముద్రం పాలు చేసిన ఉదంతాలు సుప్రీం దృష్టినాకర్షించాయి. ఆహార ధాన్యాల ఉత్పత్తి, సరఫరాను మెరుగుపరిచి ఆహార భద్రత ప్రతి ఒక్కరికి పార్లమెంటు ఆమోదించిన జాతీయ ఆహార భద్రత చట్టం అమలులోకి వచ్చింది. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో మొదటిది ఆకలి నివారణ కావడం. ఐ.రా.స యునిసెఫ్, డబ్ల్యుహెచ్‌ఒ, ఎఫ్‌ఎఒల సూచనలు, సుప్రీంకోర్టు ఆదేశాలు దేశవ్యాప్తంగా ప్రజల నుండి వచ్చిన సూచనలతో ఈ చట్టాన్ని నాటి యుపిఎ ప్రభుత్వం పటిష్టంగా రూపొందించింది. రాజ్యాంగంలోని 21వ నిబంధన 39వ నిబంధనల ప్రకారం ఆహారం ప్రధానాంశంగా 13చాప్టర్లు, 45 సెక్షన్లు, 4 షెడ్యూల్డులో చట్ట రూపకల్పన జరిగింది. 1వ షెడ్యూల్‌లో లబ్ధిదారుల నిర్వచనం, 2వ షెడ్యూల్‌లో వారికందించవలసిన ఆహారం, కెలరీలు, 3వ షెడ్యూల్‌లో చట్టం అమలులో పాల్గొనే విభాగాలు, 4వ షెడ్యూల్‌లో విధివిధానాలు ఉన్నాయి. దేశంలో ఎక్కడా ఆకలి మరణాలు ఉండకూడదనే ఉదాత్త ఆశయంతో ప్రవేశపెట్టిన ఈ చట్టం గ్రామీణ భారతంలో 75శాతం మందికి, పట్టణ ప్రాంతాల్లో 50 శాతం మందికి ఆహార ధాన్యాలనందిస్తున్నది. మన తెలంగాణలో 61 శాతం మందికి అనగా రెండు కోట్ల ఎనభై లక్షల మందికి ఆహార భద్రతను సమకూరుస్తున్నది. కేంద్రం, రాష్ట్రాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ చట్టం అమలుపథకాలలో పిడిఎస్ ప్రధానమైనది. జాతీయ ప్రజాపంపిణీ వ్యవస్థగా చెప్పే ఈ కార్యక్రమంకింద కేంద్రం ఆహార భద్రతకార్డులు, అంత్యోదయ కార్డులు, రాష్ట్రకార్డుల ద్వారా బియ్యం, ఇతర నిత్యావసరాలను సరఫరా చేస్తున్నాయి. కేంద్రం ఐదు కేజీలు మూడు రూపాయల చొప్పున ఇస్తుండగా రాష్ట్రం అదనంగా ఒక కేజీ కలిపి ఆరుకేజీలు రూపాయికి కిలోలాగా ప్రజలకు అందేలా చేస్తుంది. ఇందులో కేంద్రం 32 రూపాయలకు కిలోకి సేకరించి 29కిరాష్ట్రాలకు ఇవ్వగా, మిగిలిన మూడు రూపాయలలో ఒకరూపాయి లబ్ధిదారుడు ఇస్తుండగా రెండు రూపాయలు రాష్ట్రం భరిస్తున్నది. కేంద్రం సేకరణ ఎఫ్‌సిఐ ద్వారా, రాష్ట్రం సరఫరా బాధ్యతలను పంచుకున్నాయి. ప్రతి సంవత్సరం కేంద్రం 1,30,000 కోట్ల రూపాయలు సబ్సిడీలో ఈ ఆహార ధాన్యాలను పిడిఎస్ ద్వారా సమకూరుస్తుండగా, రాష్ట్రాలలో విస్తరించిన రేషన్ దుకాణాల ద్వారా బయోమెట్రిక్



క్రాప్స్ సాంకేతికత ద్వారా అవినీతిరహితంగా అందించేలా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నది. దేశంలోని 25 కోట్లమంది పాఠశాల పిల్లలకు, తెలంగాణలోని 26 లక్షల మంది బాలలకు ఎమ్‌డిఎమ్ మధ్యాహ్నభోజనం అందించడం, ఐసిడిఎస్ అంగన్‌వాడీ కేంద్రాలద్వారా 0-3సంవత్సరాల పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు పౌష్టికాహారం అందించే బృహత్ కార్యక్రమం ఈ ఆహారభద్రత చట్టం -2013ద్వారా దేశంలో అమలువుతుంది. పేదరికం, పౌష్టికాహారం లేకపోవడం, గిడసబారిపోవటం, వృధా, చదువులో ధారణలేకపోవడం, గ్వైత్రాజురు, రక్తహీనత, తదితర సమస్యల నివారణ లక్ష్యంలో ఈఎమ్‌డిఎమ్ కార్యక్రమం అమలవుతుంది. స్త్రీ సాధికారతను పెంచేలా గ్రామీణ దళితమహిళలు, ఒంటరి వితంతు మహిళలకు ఉపాధి కల్పించేలా వారితోనే వండించి, వేడి, నాణ్యమైన వైవిధ్యమైన మెనూను అందించడం జరుగుతుంది. కులవివక్ష నిర్మూలన లక్ష్యం కూడా ఇందులో ఉంది. గ్రామీణ పట్టణ ప్రాంతాలలో పేద, మధ్యతరగతి స్త్రీలలో సహజ ప్రసవాలను ప్రోత్సహించడం, హిస్టరెక్టమాలను తగ్గించడం, ఆసుపత్రి ఖర్చులనుండి ప్రజలను కాపాడటం, సురక్షిత ప్రసవాలు తదితర లక్ష్యంతోఇస్తున్న కెసిఆర్ కిట్‌లు ప్రభుత్వ ఆస్పత్రుల పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పొందుకొల్పాయి. 2013 ఆహార భద్రతచట్టం పేదలకు ఆహార భద్రతతోపాటు దేశ ప్రజలందరికి ఆకలి సమస్య లేకుండా చేస్తున్నది. ఈచట్టం అమలుకు విస్తృత వ్యవస్థ ఏర్పాటు జరిగింది. చట్టంలోని సెక్షన్-4,5 లబ్ధిదారుల హక్కులు బాధ్యతలను వివరిస్తున్నాయి. లబ్ధిదారులు ఎన్‌ఎఫ్‌ఎస్‌ఎ కార్డు, అంత్యోదయకార్డుల కోసం ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవచ్చు. రాకపోతే డిజిఆర్‌ఒ, ఎమ్ఆర్‌ఒ రాష్ట్ర ఆహార భద్రత కమిషన్‌ను నేరుగా సంప్రదించవచ్చు. పిడిఎస్ ద్వారాగాని, ఎమ్‌డిఎమ్, ఐసిడిఎస్, కెసిఆర్‌కిట్ తదితర పథకాల ద్వారా తాను తగిన లబ్ధిపొందలేదని భావించినప్పుడు, తగిన కెలరీల పౌష్టికాహారం తనకు అందడం లేదని భావించినప్పుడు లబ్ధిదారులు న్యాయస్థానాలను సంప్రదించవచ్చు. సెక్షన్-8 ప్రకారం లబ్ధిదారులు తమకు జరిగిన నష్టానికి తగిన అలవెన్స్ పొందవచ్చు. సెక్షన్ 14 ప్రకారం చట్టం అమలులో ఎదురయ్యే సమస్యలను నివారించడానికి ఒక అంతర్గత సమస్య నివారణ వ్యవస్థ ఉంటుంది. సెక్షన్-29 ప్రకారం గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు విజిలెన్స్ కమిటీలను నియమించడం జరిగింది. సెక్షన్-15 ప్రకారం డిజిఆర్‌ఓ జిల్లాస్థాయి పిడిఎస్ తదితర సమస్యలను పరిష్కరించాలి. మండలస్థాయిలో ఎమ్ఆర్‌ఓ, ఎమ్‌డిఒలు నోడల్ అధికారులుగా చట్టం అమలునుపర్యవేక్షించాలి. విద్యాశాఖలో ఎమ్‌డిఎమ్‌ను ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, ఎమ్‌ఇఒ, డిఇఒలు పర్యవేక్షించాలి. చట్టం ఆశయం మంచిదే అయినా అమలులో పిడిఎస్‌ను సంస్కరించాల్సి ఉంది. ఒకదేశం- ఒకే కార్డు వలస కూలీలకు, ఉపాధికోసం పట్టణాలకు వెళ్లేవారికి ఉపయోగపడుతున్నా, తెలంగాణలో ఒక కోటి 91లక్షలమందికే కేంద్రం సబ్సిడీ ఇస్తుండగా 86 లక్షల మందికి రాష్ట్రమే ఇవ్వాల్సి వస్తున్నది. ఇది ఫెడరల్ స్ఫూర్తికి దెబ్బగా చెప్పాలి. సార్వజనీన ఆహార భద్రతకు కేంద్ర రాష్ట్రాలు కృషి చేయాలి. పిడిఎస్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేయకుండా బయోమెట్రిక్ క్రాప్స్ టెక్నాలజీని మరింత సమర్థవంతంగా వినియోగించాలి. అక్రమ బియ్యం, సరఫరాదారులపై పిడి కేసులు పెట్టాలి. రేషన్ డీలర్ల కమిషన్ పెంచాలి. ఆహార సబ్సిడీకి బదులు డిబిటిఎల్ ప్రత్యక్ష నగదు బదలీ ప్రయత్నం మరింత ఆకలి మరణాలకు కారణం కావచ్చు. ఎందుకంటే చట్టం అమలైన నాడు ప్రపంచ ఆకలి సూచిలో 55వ స్థానంలో ఉన్న భారత్ 2021లో 116 దేశాలలో 101వస్థానంలో ఉంది. నేడు దేశంలో 22 శాతం మందిరోజుకు 160 రూపాయల కంటే తక్కువ ఆర్జిస్తున్నారు. 2022 ఆగస్టులో 7.7 శాతం గ్రామీణ నిరుద్యోగం, 9.4 శాతం పట్టణ నిరుద్యోగం నమోదైంది. ఆహార భద్రతపై మరిన్ని పరిశోధనలను ప్రోత్సహించాలి. ఎమ్‌డిఎమ్‌లో నాణ్యతను పెంచాలి. ఉదయం అల్పాహారం అందించాలి. గ్రామాలలో 2400 కెలరీలు, పట్టణాలలో 2100 కెలరీలు ఇచ్చే కనీసఆహారధాన్యాలు అందేలా, ప్రజలు ఆహారంగా తీసుకునేలా పర్యవేక్షించాలి. ప్రజలు ఆహారాన్ని కొనుగోలు చేసేలా, సమతుల ఆహార బాస్కెట్ కలిగి ఉండేలా ఆహార ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయాలి. బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించాలి. పిడిఎస్ ద్వారా ఇచ్చే సరుకుల సంఖ్యను పెంచాలి. ప్రతినియోజకవర్గంలో ఒక సామూహిక వంటశాలలు, వృద్ధులకు ఆహార కేంద్రాలను నెలకొల్పాలి. పిడిఎస్ సరఫరా, నిల్వలో వృధాను అరికట్టాలి. అనర్హులకు బిపిఎల్, ఎన్ఎఫ్ఎస్ఎ కార్డులు అందకుండా కఠిన నిబంధనలు చేర్చాలి. ●

# రష్యా ప్రతీకార చర్య అమానుషం!

కనుమ ఎల్లారెడ్డి

అందరూ ఊహించినట్లుగా రష్యా, ఉక్రెయిన్‌పై ప్రతీకార చర్యకు దిగింది. దీనితో యుద్ధం ఇంకా పెచ్చరిల్లే ప్రమాదం ఉంది. ఉక్రెయిన్‌లోని జపొర్జియాలో రష్యా విధ్వంసం సృష్టించింది. ఆ దాడికి అక్కడి పౌరులు బెంబేలెత్తారు. దీనికి కారణం రష్యాలో కీలకమైన రైలు వంతెనపై ఉక్రెయిన్ దాడి చేసిందనే రష్యా అనుమానం. దానితోరష్యా క్షిపణులతో దాడి చేసింది. ఈ దాడిలో ఉక్రెయిన్‌లోని జపొర్జియాలో అనేకమంది నిరాశ్రయులయ్యారు. ఇందులో పసిపిల్లలు ఉండటం బాధాకరం. అర్ధరాత్రి వేళ రష్యాదాడి చేయడం తీవ్ర అమానుష చర్యగా ఉక్రెయిన్ పేర్కొంది. రష్యా తన పాపాన్ని ఇంకా విడనాడినట్లు కనిపించడం లేదు అని ఉక్రెయిన్‌పేర్కొంది. ఉక్రెయిన్ నాశనానికే రష్యా కట్టుబడి ఉన్నట్లు ఉంది. ఇలా పరస్పర దాడులతో ఇరువురికి ఏమి లాభం వస్తుందో అర్థం కాని ప్రశ్న. దాడులు, ప్రతిదాడులు చేసుకుంటూపోతే పౌరభద్రత ఎక్కడ ఉంటుంది? ఇప్పటికే రష్యాదాడిలో ఉక్రెయిన్ దెబ్బతిన్నా వెనక్కి తగ్గకపోవటం గమనార్హం. ఉక్రెయిన్, కూడా రష్యాను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నా రైలు వంతెన కూలడం రష్యాకు ఆగ్రహం కలిగించింది. ఇక్కడ రష్యా సంయమనం పాటించి ఉంటే బాగుండేది. ఊహించినట్లుగా ప్రతీకార చర్యకు దిగి తన బలం ఏమిటో నిరూపించుకున్నట్లయింది. రష్యా ఆరు క్షిపణులతో దాడి చేసింది. అపార పౌరనష్టం సంభవించింది. దీనికి ప్రతీగా ఉక్రెయిన్ ఏమైనా ప్రతీకారచర్యలకు దిగవచ్చు. ఇప్పటి వరకు దాడి, ప్రతిదాడులలో ఎవరు పెద్దగా లాభపడింది లేదు. ఆయా దేశాలలోని పౌరులు రష్యా, ఉక్రె యిన్ దేశాధినేతలను ఈసడించుకుంటున్నారు. సువిశాల విశ్వంలో ఎవరూ తమ



సమస్యని పరిష్కరించలేరా! దాడులు ఇలాగే కొనసాగవలసిందేనా! అని పౌరులు ఆవేదనతో ఉన్నారు. ఇక కొత్త సంవత్సరం రావడానికి రెండు నెలలకుపైగా సమయం ఉంది. ఈ లోగా యుద్ధం సమాప్తి అవుతే మేలు. నూతన సంవత్సరంలో రెండు దేశాలు కలిసిపోతాయని, కలసిపోవాలని అందుకు రెండు దేశాలు చొరవ చూపాలని ప్రజల అభిప్రాయంగా ఉంది. యుద్ధం ఆపడానికి ఏదేశం ముందుకు వస్తుందో కానీ, రెండు దేశాలు దాడులు చేయకుండా ఉంటే బాగుంటుంది. కొద్ది రోజులపాటు అటు రష్యా, ఇటు ఉక్రెయిన్ దాడులకు చరమగీతం పాడితే యుద్ధం ఆగిపోవచ్చు. ఎక్కడ దాడులు జరిగిన యుద్ధం సమాప్తి కాదు. శాంతి, శాంతి అని చెప్పుకునే ఐక్యరాజ్యసమితి కూడా ఈయుద్ధానికి ఓ పరిష్కారం కనుగొనలేకపోవడం దురదృష్టకరం. ఇక ఐక్యరాజ్య సమితి ఏమి చేస్తున్నట్లు? ఐక్యరాజ్యసమితికి ఇప్పుడు కావాల్సినంత పనిఉంది. ఉట్టిగా వివిధ సమావేశాలలో ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి గుటెర్రస్ పాల్గొని సుస్థిర అభివృద్ధి, శాంతి అని మాటలు వల్లెవేస్తే చాలదు. అందుకు చర్యలు చేపట్టాలి. లేకపోతే ఐక్యరాజ్యసమితికి గుర్తింపు, విలువ ఉండదు. ఈ దిశలో ఐక్యరాజ్యసమితి బలమైన ప్రణాళిక రూపొందించుకోవాల్సి ఉంది. మరోసారి ఐక్యరాజ్యసమితి కృషి చేయాలి. ఇక ఇరు దేశాలు పరస్పర దాడులు, ప్రతిదాడులు చేయకుండా మౌనంగా ఉంటే యుద్ధం సమాప్తిగానే భావించవచ్చు. ఇక అప్పుడు రెండు దేశాలు తమ దేశ పునర్నిర్మాణానికి తగిన ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలి. రష్యా ప్రతీకారదాడులు ఆపు తుందని, ఆదిశలో ఉక్రెయిన్ కూడా దాడులు చేయదని రెండూ కూడా సమన్వయంతో ఉంటాయని, ఉండాలని ఆశిద్దాం. ●

# ప్రాణాలు తీస్తున్న నాసిరకం ఔషధాలు!



మేకిరి దామోదర్

మనుషులకు జబ్బు చేస్తే వైద్యుని దగ్గరకి వెళ్లి ఔషధాలు వాడి ప్రాణం కాపాడుకోవడం పరిపాటిగా జరుగుతుంది. ఆధునిక వైద్యశాస్త్రం ఎంతో అభివృద్ధి చెందింది. మనుషుల ఆయుప్రమాణం పెంచుకున్నాం. కానీ ఈ మధ్య కొండనాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడిందన్న చందంగా ఆధునిక వైద్యశాస్త్రం అభివృద్ధి చూస్తుంటే? వ్యాధులను నివారించే మందులే వికటించి ప్రాణాలు తీస్తున్న సంఘటనలు పెరిగిపోతున్నాయి. దీనికి కారణం ఔషధాలు తయారు చేసే ఫార్మా కంపెనీలా, నియంత్రణ చేసే నియంత్రణ అధికారులా, ఆరోగ్యాన్ని పరిరక్షించే వైద్యులా, వీటన్నింటిని నియంత్రణ చేసే ప్రభుత్వాలా! ఏదిఏమైనా ప్రజల ప్రాణానికి బాధ్యత ఎవరువహిస్తారు? పై అధికారులందరూ వారివారి విధులను చిత్తశుద్ధితో ఎలాంటి ప్రలోభలకు లోనుకాకుండా అన్ని సంస్థలు సమన్వయంతో పనిచేసి ఇక నుండైనా మనుషులకు ప్రాణభయం తొలగించి భరోసా, బాధ్యత నివ్వాల్సి ఉంది. ప్రపంచంలోనే ఎక్కడ లేనంత వైద్య ఖర్చులు సామాన్య, మధ్యతరగతి వారికి పెనుభారంగా మారుతుంది. దీనికి తోడు మనదేశంలో వైద్యచికిత్సకయ్యే ఖర్చులో మూడోవంతు సొంతంగా జనమే భరిస్తున్నారు. ఇదిలా ఉంటే మరోవైపు ప్రభుత్వాలు ఔషధాల నాణ్యత తనిఖీల్లోనిర్లక్ష్యం తోడవడంతో ఫార్మా సంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. ఇలా 2014-16లో వచ్చిన 'జాతీయ ఔషధ సర్వే' ప్రకారం మనదేశంలో 3.16 శాతం, తెలంగాణలో 2.91 శాతం ఔషధాలు నాసిరకం అని తేలింది. అలాగే సర్కారు వైద్యంలో 12.57 శాతం ఔషధాలలో నాణ్యత ప్రమాణాలు కొరవడినట్లు తేలింది. అంతేకాదు ఈ సర్వే కొన్ని స్పష్టమైన సిఫారసులు చేసింది. ఔషధాల కొనుగోలుకు ముందే ఉత్పత్తి సంస్థల్లో నాణ్యత ప్రమాణాలపై తనిఖీలు చేయాలని సూచించింది. ఔషధాలను ఎప్పటికప్పుడు జాతీయ గుర్తింపు పొందిన ప్రయోగశాలలో పరీక్షించాలంది. ఫార్మాసిస్టులకు ఔషధాలు నిల్వ చేయడంలో శిక్షణ ఇప్పించాలని సూచించింది. అన్నింటికంటే అతి ప్రధానమైన కార్యక్రమం ఔషధాల నాణ్యత ప్రమాణాల తనిఖీ వ్యవస్థను పటిష్టం చేయాలని స్పష్టం చేసింది. దేశం, రాష్ట్రాలలోని ఔషధ ఉత్పత్తి సంస్థలకు, ఔషధ దుకాణాల సంఖ్యకు అనుగుణంగా ఔషధ నియంత్రణ అధికారులను (డ్రగ్ ఇన్స్పెక్టర్లను) నియమించాలి. ఆ వైపుగా కేంద్ర, రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖలు నియామకాలు చేపట్టాలి. నేడు మన రాష్ట్రం నుండే విదేశాలకు ఔషధాల ఎగుమతులు, ముడిసరుకులు ఉత్పత్తి చేసే సంస్థలు



ఉన్నాయి. ఔషధ నియంత్రణ అధికారులు ఉత్పత్తిలో మరోవైపు విక్రయాల్లో నియంత్రణ, నాణ్యత ప్రమాణాలను పర్యవేక్షించాల్సి ఉన్నది. వీరి నియామకాలను తగినంత చేపట్టాలి. గతంలోని అధికారులు ఏళ్లతరబడి ఒకచోట ఉద్యోగం చేస్తూ ఫార్మా సంస్థలకు, ఔషధాధికారులకు సంబంధాలు బలపడి ముడుపులు తీసుకుంటూ తనిఖీలు తూతూమంత్రంగా చేస్తున్నట్లు తెలుస్తుంది. అందుకోసం వీరికి మూడేళ్లకో మారు బదలీలు చేపట్టాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా నకిలీ ఉత్పత్తి వాడకం పెరిగిపోయి ప్రజారోగ్యాన్ని కాపాడవలసిన ఔషధాలే మనుషుల ప్రాణాలు తీస్తున్నాయి. స్వార్థం, నిర్లక్ష్యం, వెరసి మనదేశ ప్రతిష్టకు భంగం కలుగుతుంది. ఈ మధ్య మనదేశంలోని హర్యానా రాష్ట్రంలోని సోనెపట్ కేంద్రంగా మైడన్ ఫార్మా సంస్థ ఉత్పత్తి చేసిన నాలుగు సిరప్ల కారణంగానే సెప్టెంబర్‌లో 66 మంది చిన్నారులు మృతి చెందారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. ఈ విషాదం ఆఫ్రికా దేశంలోని గాంబియాలో సంభవించింది. చనిపోయిన చిన్నారుల్లో కిడ్నీలు దెబ్బతినడానికి ఇవే కారణమని తెలిసింది. ప్రోమోథామేజైన్ ఓరల్ సొల్యూషన్, కోపేక్స్‌మాలిన్ బేబి కాఫ్ సిరప్, మాకోఫ్ బేబీ కాఫ్ సిరప్, మ్యాగ్రిఫ్ఎన్ కోల్ట్ సిరపులు వాడినట్లు తేలింది. ఈ మందుల వినియోగం, సరఫరాను తక్షణమే నిలిపివేయాలని ప్రపంచ దేశాలకు ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆదేశాలు జారీ చేసింది. ఈ జలుబు, దగ్గు సిరప్‌లను వాడొద్దంటూ గాంబియా ప్రభుత్వం ఇంటింటా ప్రచారం చేస్తుంది. ఈ సిరప్‌లను ప్రయోగశాలల్లో పరీక్షించగా ప్రమాదకరస్థాయిలో డైతీలిన్ గ్లైకాల్, ఇతిలిన్ గ్లైకాల్ ఉన్నట్టు తేలింది. దీని తయారీ సంస్థ మైడేన్ ఫార్మా సిటికల్స్ సంస్థ ఇంకా స్పందించలేదని తెలుస్తుంది. దీనిపై భారత డ్రగ్స్ కంట్రోలర్ జనరల్ ఆఫ్ ఇండియాను ప్రపంచ ఆరోగ్యసంస్థ అప్రమత్తం చేసింది. హర్యానా రాష్ట్రంలో మైడేన్ ఫార్మాస్యిటికల్స్ తయారు చేసిన దగ్గు, జలుబు సిరప్‌లు ఎగుమతి కోసం మాత్రమే అనుమతి పొందాయని, వాటిని భారత్‌లో విక్రయించడానికి, మార్కెటింగ్ చేయడానికి వీలులేదని ఆ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి తెలిపారు. ఈ ఔషధాలను కోల్‌కతాలోని సెంట్రల్ డ్రగ్స్ లేబరేటరీ పరీక్షించాల్సి ఉందని తెలిపారు. ఇలా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల సమన్వయ లోపంతో పర్యవేక్షణ, ఔషధ నియంత్రణ లోపంతో ప్రపంచదేశాల ముందు మన దేశం అప్రతిష్టపాలయింది. అభంశుభం తెలియని 66 మంది చిన్నారుల మృతికి ప్రభుత్వాలు, నియంత్రణాధికారులు, ఫార్మా సంస్థలు కారణం కాదా! ఖడ్గంతో పెన్సిల్ చెక్కుకోలేం. బ్లేడుతో కూరగాయలను కోసుకోలేం. గుండు సూదితో సుత్తిని కొట్టలేం. ఇలా దేనికి పనికి వచ్చే వస్తువుల్ని అంతే పద్ధతిగా దానికి మాత్రమే వాడుతాం. కాని మనకు ప్రాణం పోయగల, ఏ కొద్ది పాటి తేడా వచ్చినా ప్రాణాలు తీయగల ఔషధాల్ని తయారు చేయడంలో ఫార్మాకంపెనీలు, ఔషధ నాణ్యత నియంత్రణ అధికారులు, అనుమతులు ఇచ్చే ప్రభుత్వాలు ఇంత నిర్లక్ష్యంగా, ఉదాసీనంగా వ్యవహరించడం భావ్యమా! ఇది ప్రపంచంలో ఎక్కడో జరిగినా భారత్‌లోనే ఔషధాలు తయారు చేయడం జరిగింది. కావున మనం బాధ్యతను విస్మరించరాదు. విలువకట్టలేనిది విశ్వంలో ఏదైనా ఉన్నదంటే అది ప్రాణం ఒక్కటే. అత్యంత ప్రధానమైన ప్రాణాన్నికాపాడవలసిన వారే స్వార్థంతోనో, నిర్లక్ష్యంతోనో కాటేస్తుంటే ఈ సమాజం ఏమైపోవాలి? ●

# ఆర్టెమిస్ 1 ప్రయోగానికి
# మూడోసారి ముహూర్తం!



**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** ప్రపంచమంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తోన్న ఆర్టెమిస్ 1 ప్రయోగానికి ముచ్చటగా మూడోసారి షెడ్యూల్ ఖరారైంది. అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ప్రయోగం ఇప్పటికే రెండుసార్లు వాయిదా పడిన విషయం తెలిసిందే. మూడో ప్రయత్నంగా నవంబరు 14న ఈ రాకెట్‌ను ప్రయోగించేందుకు నాసా సిద్ధమైంది. ఇటీవల ఫ్లోరిడాలో హరికేన్ సంభవించడంతో ఈ రాకెట్‌ను లాంఛ్‌ప్యాడ్ నుంచి హాంగర్‌కు తరలించారు. అక్కడ ఇంజనీర్లు తనిఖీలు పూర్తయిన అనంతరం ఈ కొత్త తేదీని ఖరారు చేసినట్లు నాసా ఓ బ్లాగ్‌లో వెల్లడించింది. గతవారం జరిపిన పరిశీలనలు, తనిఖీల అనంతరం రాకెట్, వ్యోమనౌకను లాంచ్‌ప్యాడ్‌కు తరలించేందుకు ఇంకొంత పనే మిగిలి ఉందని ఇంజినీర్లు ధృవీకరించారు అని నాసా తెలిపింది. నవంబరు 4 నాటికి రాకెట్‌ను తిరిగి లాంఛ్ ప్యాడ్ వద్దకు తీసుకురానున్నారు. నవంబరు 14న 69 నిమిషాల లాంఛ్ విండోలో నాసా ఈ ప్రయోగం చేపట్టనుంది. ఒకవేళ ఆ రోజున కుదరని పక్షంలో బ్యాకప్ తేదీని కూడా సిద్ధం చేసుకున్నారు. నవంబరు 16 లేదా 19న మరో లాంఛ్ విండోలో ప్రయోగం చేపట్టేందుకు అవకాశాలున్నాయని నాసా తెలిపింది. చంద్రుడిపైకి మనిషిని పంపే ప్రాజెక్టులో భాగమే ఆర్టెమిస్ 1. నాసా చేపడుతోన్న ఈ యాత్రలో శక్తిమంతమైన రాకెట్‌తో సహా వ్యోమనౌకలను నింగిలోకి పంపేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఆగస్టు 29న ఫ్లోరిడాలోని కెనెడీ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లాల్సి ఉండగా చివరి గంటలో ఇంధన లీకేజీలో సమస్య తలెత్తడంతో ప్రయోగాన్ని నిలిపివేశారు. ఆ తర్వాత సెప్టెంబరు 3న మరోసారి షెడ్యూల్ చేయగా అప్పుడు కూడా ఇంధన లీకేజీ సమస్య వచ్చింది. దీంతో వాహకనౌకకు ఇంజనీర్లు మరమ్మతులు చేస్తున్నారు. తొలుత లాంఛ్‌ప్యాడ్‌పైనే ఉంచి మరమ్మతులు చేయగా ఇటీవల హరికేన్ కారణంగా హ్యాంగర్ వద్దకు తీసుకొచ్చారు. చంద్రుడిపై శాశ్వత నివాసానికి పునాదులు వేసే ప్రయత్నాల్లో భాగంగా నాసా ఈ ప్రయోగాన్ని చేపడుతోంది. అయితే ప్రస్తుతం మాత్రం అందులో ఉన్న ఓరియన్ క్యాప్సూల్ మానవరహితంగానే చంద్రుడి కక్ష్యలోకి వెళ్లి రానుంది. 2024లో ఆర్టెమిస్ 2, 2025లో ఆర్టెమిస్ 3 ప్రయోగాలను నాసా చేపట్టనుంది.



# హిజాబ్ వివాదంపై
# సుప్రీం భిన్న స్వరాలు!

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** కర్ణాటకలో హిజాబ్ బ్యాన్ వివాదంపై సుప్రీంకోర్టులో భిన్న తీర్పులు వెలువడ్డాయి. ఈ అంశంపై గతంలో సుదీర్ఘంగా విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం తీర్పును రిజర్వ్‌లో ఉంచింది. తాజాగా దానిపై ద్విసభ్య ధర్మాసనంలోని న్యాయమూర్తులు వేర్వేరు అభిప్రాయాలు వ్యక్తం చేస్తూ భిన్న తీర్పులు వెలువరించారు. వివాదంపై కర్ణాటక హైకోర్టు ఇచ్చిన తీర్పును జస్టిస్ హేమంత్ గుప్తా సమర్థించగా విద్యార్థుల చదువులకే అధిక ప్రాధాన్యం ఇవ్వాలని జస్టిస్ సుధాంశు ధులియా అభిప్రాయపడ్డారు. దీంతో తుది తీర్పు కోసం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనానికి ఈ కేసును సిఫార్సు చేస్తున్నట్లు జస్టిస్ హేమంత్ గుప్తా వెల్లడించారు. విద్యాసంస్థల్లో హిజాబ్ వస్త్రధారణపై కొద్దినెలల క్రితం కర్ణాటకలో పెద్ద ఎత్తున ఉద్రిక్తతలు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. పలు జిల్లాల్లో హిజాబ్‌కు మద్దతుగా, వ్యతిరేకంగా నిరసనలు కొనసాగాయి. ఇదే సమయంలో హిజాబ్ వస్త్రధారణకు అనుమతి ఇవ్వాలంటూ పలువురు విద్యార్థినులు కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. విచారణ అనంతరం హిజాబ్ ధరించడం మతపరంగా తప్పనిసరి కాదంటూ తుది తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే.

### ఉగ్రవాదుల్ని పట్టించిన
# సైనిక జాగిలం మృతి

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** అనంతనాగ్ జిల్లాలో ఇద్దరు ఉగ్రవాదుల్ని సైన్యానికి పట్టించిన 'జూమ్' ఇకలేదు. ఉగ్రదాడిలో రెండు తూటాలు తగలడంతో సైనిక ఆసుపత్రిలో చేర్పించి శస్త్రచికిత్స చేయగా చికిత్స పొందుతూ గురువారం ప్రాణాలు విడిచింది. సైనిక జాగిలం జూమ్ అడ్వాన్స్‌డ్ ఫీల్డ్ వెటర్నరీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సైన్యం వెల్లడించింది. ఈ రోజు ఉదయం బాగానే స్పందించిందని అకస్మాత్తుగా ఎగ ఊపిరి రావడంతో కుప్పకూలిపోయిందని తెలిపారు. మాతృదేశాన్ని రక్షించుకొనే క్రమంలో తమ ప్రాణాలు మీదకు వచ్చినా వెనకడుగు వేయని సైనికుల మాదిరిగానే వారి శిక్షణలో ఆరితేరిన జూమ్ ముష్కరుల్ని పట్టించడంలో తన నిబద్ధతను చాటుకుంది. జమ్మూకాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లా తంగపావా ప్రాంతంలో ఇద్దరు లష్కరే తొయిబా ఉగ్రవాదులు నక్కినట్లు సమాచారం అందడంతో భద్రతా బలగాలు రంగంలోకి దిగాయి. ముష్కరులను గుర్తించే పనిని అధికారులు జూమ్ అనే జాగిలానికి అప్పగించారు. దీంతో అది ఉగ్రవాదులను గుర్తించి, వారిపై దాడి చేసింది. ఈ క్రమంలో రెండు తూటాలు శరీరంలోంచి దూసుకెళ్లినా అది తన పోరాటాన్ని ఆపలేదు. ఇంతలో భద్రతా దళాలు అక్కడికి చేరుకుని, ఉగ్రవాదులను హతమార్చాయి. ఈ ఘటనలో జూమ్‌తో పాటు ఇద్దరు సైనికులు కూడా గాయపడ్డారు. ఉగ్రవాదులను గుర్తించి మట్టుబెట్టడంలో జూమ్ ప్రదర్శించిన తెగువకు ప్రశంసలు వెల్లువెత్తాయి. కఠినమైన సైనిక శిక్షణ పొందిన ఈ జాగిలం గతంలోనూ అనేక ఆపరేషన్లలో ఎంతో నిబద్ధతను ప్రదర్శించింది.





# నడిరోడ్డుపై కాలిపోయిన వరద బాధితుల బస్సు

**ఇస్లామాబాద్, అక్టోబరు 13:** పాకిస్థాన్‌లో ఘోర ప్రమాదం జరిగింది. నడిరోడ్డుపై ఓ బస్సులో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 21 మంది సజీవ దహనమయ్యారు. మరికొందరికి గాయాలయ్యాయి. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సింధ్ ప్రావిన్స్‌లోని జంషోర్ జిల్లా నూరియాబాద్ సమీపంలో ఎం9 మోటార్ వేపై బుధవారం అర్ధరాత్రి ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఏసి బస్సులో షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగిందని స్థానిక అధికారులు వెల్లడించారు. మృతులంతా వరద బాధితులని, కరాచీ నుంచి తమ స్వగ్రామానికి వెళ్తుండగా, వారు ప్రయాణిస్తున్న బస్సు ప్రమాదానికి గురయిందని తెలిపారు. అధికారులు చెప్పిన వివరాల ప్రకారం ఆగస్టు నెలలో పాకిస్థాన్‌ను వరదలు ముంచెత్తడంతో వరద బాధితులను కరాచీలోని పునరావాస కేంద్రాలకు తరలించారు. ప్రస్తుతం పరిస్థితులు కొంత చక్కబడడంతో వారంతా తిరిగి స్వగ్రామాలకు వెళ్తున్నారు. ఈక్రమంలో సింధ్ ప్రావిన్స్ ఖైర్‌పూర్‌నాథన్ షా ప్రాంతానికి చెందిన 45 మంది ఏసి బస్సులో తమ ఇళ్లకు బయలుదేరారు. అయితే బస్సు నూరియాబాద్ సమీపానికి చేరుకోగానే, ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. చూస్తుండగానే బస్సు మొత్తం వ్యాపించాయి. అందులో ఉన్న వారంతా ప్రాణాలు దక్కించుకునేందుకు ప్రయత్నించారు. ఏసి బస్సు కావడం, కిటికీలన్నీ మూసి ఉండడంతో చాలా మంది ప్రయాణికులు బయటకు వెళ్లలేకపోయారు. మంటల్లో కాలిపోయి కొందరు, దట్టమైన పొగతో ఊపిరాడక మరికొందరు మరణించారు. కొంతమంది మాత్రం అతి కష్టం మీద బస్సు మెయిన్ డోర్ నుంచి బయటకు వచ్చారు. స్వల్ప గాయాలతో బయటపడ్డారు. మంటలు చెలరేగిన నిమిషాల వ్యవధిలోనే బస్సంతా కాలిపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికులు కూడా వారికి సాయం చేశారు. కానీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. దాదాపు 20 మంది ప్రయాణికులు బస్సులోనే మరణించారు. వారి మృతదేహాలను బయటకు తీశారు. గాయపడ్డ వారిని జంషోర్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు చెప్పారు. ఈ ఘటనతో మృతుల స్వగ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

**21 మంది సజీవ దహనం**

### బ్రిటన్ పార్లమెంట్‌నుద్దేశిస్తూ 'రోబో' ప్రసంగం
# ఊహాశక్తితో కళను సృష్టించగలనన్న రోబో ఐడా

**లండన్, అక్టోబర్ 13:** ఆధునిక యుగంలో అద్భుతాలు జరుగుతున్నాయి. కృత్రిమ మేధస్సుతో మనుషులు చేసే పనులను కూడా రోబోల(హ్యూమానాయిడ్ రోబోట్స్) ద్వారా చేయిస్తున్నారు. తాజాగా బ్రిటన్ పార్లమెంట్‌లో(హౌస్ ఆఫ్ లార్డ్స్‌లో) ఓ రోబో ప్రసంగించి అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఓ రోబో పార్లమెంట్‌లో ప్రసంగించడం ఇదే మొదటిసారి. 2019లో ఐడాన్ మెల్లర్ రూపొందించిన ఈ రోబోను బ్రిటన్ గణిత శాస్త్రవేత్త అడా లవ్‌లేస్ పేరిట ఐడ్డా గా పిలుస్తున్నారు. ఇప్పటికే అమెరికాకు చెందిన బోస్టన్ డైనమిక్స్ రూపొందించిన రోబో కుక్క, హాంకాంగ్‌కు చెందిన హ్యాన్సన్ రోబోటిక్స్ అభివృద్ధి చేసిన సోఫియా ప్రపంచం దృష్టిని ఆకర్షించాయి. సోఫియాకు సౌదీ అరేబియా పౌరసత్వం కూడా కల్పించింది. తాజాగా ఐడా ఆ జాబితాలో చేరింది. తాను జీవిని కాదు..కానీ, కళను ఉత్పత్తి చేయగల సామర్థ్యం తనకు ఉంది అంటూ బ్రిటన్ పార్లమెంట్‌నుద్దేశించి ఆ రోబో ప్రసంగించిన తీరు అందరినీ ఆకట్టుకుంది. 'మీకు ఉన్న ఆలోచనాశక్తి వేరు. అయితే, నాకు కూడా ఊహాశక్తి ఉంది. ఆ ఊహల నుంచి కళను సృష్టించగలను. మీకున్నట్లు నాకు ఆత్మాశ్రయ అనుభవాలు లేవు' అంటూ తనకున్న పరిమితులతోపాటు మానవుల వలె తాను చేయగల పనులను ఆ రోబో వివరించింది. సాంకేతికత, కృత్రిమ మేథ వల్ల మానవుల సృజనాత్మకతపై దాడి జరగనున్నదా..? అనే అంశంపై కమ్యూనికేషన్స్, డిజిటల్ కమిటీ సభ్యులనుద్దేశిస్తూ ఐడా ఎక్కువగా మాట్లాడింది. ఐడా..ప్రపంచంలోనే మొదటి 'అల్ట్రా రియలిస్టిక్ ఎఐ హ్యూమనాయిడ్ రోబోట్ ఆర్టిస్ట్'.. ఈ రోబో రూపకల్పనలో జరిగిన ఓ సాంకేతిక తప్పిదం వల్ల ప్రసంగం మధ్యలో ఐడాకు మెల్లకన్ను వచ్చింది.



### ఆంగ్‌సాన్‌సూకీ
# జైలుశిక్ష
### 26 యేళ్లు పొడిగింపు

**బ్యాంకాక్, అక్టోబరు 13:** మయన్మార్ ప్రజాస్వామ్య ఉద్యమకారిణి, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత ఆంగ్‌సాన్‌సూకీ(77) జైలుశిక్షను ఆ దేశంలోని కోర్టు 26 ఏళ్లకు పొడిగించింది. డ్రగ్స్ తరలిస్తున్న వ్యాపారవేత్త నుంచి లంచం తీసుకున్నట్లు సూకీపై వచ్చిన ఆరోపణలపై దాఖలైన కేసులో ఆమెను కోర్టు దోషిగా తేల్చింది. ఈ కేసులో కోర్టు ఆమెకు మూడేళ్ల శిక్ష విధించింది. ఇప్పటికే ఆమెకు పలు కేసుల్లో 23 ఏళ్ల జైలు శిక్ష విధించారు. అక్రమంగా వాకీటాకీలు దిగుమతి చేసుకున్నారని, కరోనా నిబంధనలను ఉల్లంఘించారని, అధికార రహస్యాలను బహిర్గతం చేశారని, ఎన్నికల్లో అవినీతికి పాల్పడ్డారని, దేశద్రోహంసహా పలు కేసుల్లో ఆమెను మయాన్మార్ కోర్టులు దోషిగా తేల్చాయి. మయన్మార్‌లో సూకీ నేతృత్వంలోని నేషనల్ లీగ్ ఫర్ డెమోక్రసీ 2020 నవంబర్‌లో జరిగిన ఆ దేశ సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొంది ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఆ ప్రభుత్వం సైనిక నియంతృత్వానికి వ్యతిరేకంగా పలు సంస్కరణలు తీసుకు వచ్చేందుకు యత్నించింది. ఆ క్రమంలో 2021 ఫిబ్రవరి 1న అక్కడి సైన్యం ఆ ప్రభుత్వాన్ని కూల్చివేసి, సూకీని నిర్బంధించింది. అప్పటి నుంచి ఆమె జైలులోనే ఉంటున్నారు. తన దేశంలో సైనిక నియంతృత్వానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య ఉద్యమాన్ని నడిపినందుకు ఆంగ్‌సాన్ సూకీ 1989 నుంచి 2010 వరకు గృహ నిర్బంధ శిక్ష అనుభవించారు. ఆమె పోరాటాన్ని గుర్తించిన అంతర్జాతీయ సమాజం సిఫారసుమేరకు ఆమెకు 1991లో నోబెల్ శాంతి బహుమతిని ప్రకటించారు.

# గుజరాత్ ఆప్ చీఫ్ అరెస్ట్

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** గుజరాత్ ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ గోపాల్ ఇటాలియా గురువారం అరెస్ట్ అయ్యారు. ప్రధాని మోడీతో పాటు మహిళనుద్దేశించి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలపై ఆప్ నేతకు జాతీయ మహిళా కమిషన్ సమన్లు జారీచేసింది. దీనికి వివరణ ఇచ్చుకునేందుకు దేశరాజధానిలోని కమిషన్ కార్యాలయానికి వెళ్లగా ఆయనను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే ఆప్ నేతలు కార్యాలయం బయట ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకునేలా ప్రవర్తించారని కమిషన్ చీఫ్ రేఖ శర్మ ట్వీట్ చేశారు. దీంతో పోలీసులు ఇటాలియాను అరెస్ట్ చేశారు. 'అంతకుముందు జాతీయ మహిళ కమిషన్ చీఫ్ నన్ను జైలుకు పంపిస్తారని బెదిరిస్తుంది. మోడీ ప్రభుత్వం పటేల్ వర్గానికి జైలు కన్నా ఏం ఇస్తుంది. పాటిదార్ వర్గాన్ని బిజెపి అసహ్యించుకుంటుంది. నేను జైలుకు భయపడను' అని ఇటాలియా ట్వీట్ చేశారు. దీనిపై ఢిల్లీ మంత్రి స్పందిస్తూ ఆప్ నేత అనే కారణంతోనే అరెస్టు చేశారని విమర్శించారు. అంతకుముందు వివాదాస్పదమైన విడియోలో మోడీనుద్దేశించి తీవ్రంగా వ్యాఖ్యానించారు. అంతేకాకుండా మహిళలు ఆలయాలకు వెళ్లడం ద్వారా ఎలాంటి ప్రయోజనం లేదని అన్నారు. వారికి గౌరవం కావాలంటే ఆలయాలకు వెళ్లొద్దని పేర్కొన్నారు. దీనిపై ఎన్సీడబ్ల్యూ సమన్లు జారీచేసింది.

# అభ్యర్థుల పట్ల తారతమ్యం చూపుతున్నారు
## శశిథరూర్ ఆగ్రహం



**న్యూఢిల్లీ, అక్టోబరు13:** కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థుల విషయంలో కొందరు నాయకులు తారతమ్యత చూపుతున్నారని, అంతర్గతంగా సమాన అవకాశాలు లేవని శశిథరూర్ విమర్శించారు. ఆయా రాష్ట్రాల్లో అభ్యర్థుల పట్ల నాయకులు, కార్యకర్తలు వ్యవహరిస్తున్నతీరు సరీగ్గా లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు నేతలు అధ్యక్ష రేస్‌లో తనకు ప్రత్యర్థిగా ఉన్న మల్లికార్జునఖర్గేకు బహిరంగంగానే మద్దతు ప్రకటిస్తున్నారని, ఆయన కోసం సమావేశాలు కూడా నిర్వహిస్తున్నారని థరూర్ గుర్తు చేశారు. ఇలాంటి చర్యలు బరిలో నిలిచిన అభ్యర్థులకు సమాన అవకాశాలు దక్కకుండా ఇబ్బందికలిగిస్తాయని ఆయన అన్నారు. ఈ విషయంలో తాను తమ పార్టీ ఎన్నికల అధికారి మధుసూదన్‌మిస్త్రీని నిందించడంలేదని థరూర్ అన్నారు. 22 ఏళ్లుగా ఎన్నికలు జరగకపోవడం వల్ల వ్యవస్థలో లోపాలున్నాయన్నారు. ఆయా రాష్ట్రాల్లో ప్రచారానికి వెళ్లినపుడు పలువురు పిసిసి అధ్యక్షులు ఖర్గేకు మద్దతు ప్రకటించారని, తన విషయంలో మాత్రం అలా జరగలేదని థరూర్ అన్నారు. తనకు ఎవరూ అందుబాటులో లేకుండా చేశారని థరూర్ విమర్శించారు. బరిలో నిలిచిన ఇద్దరు అభ్యర్థుల విషయంలో అగ్ర నేతలు తామతమ్యత చూపడం ఎంతవరకు సరైందని ఆయన ప్రశ్నించారు. రాహుల్‌గాంధీ చెప్పినట్లుగా' భయపడకుండా ఓటు వేయండ్ని అని తాను కూడా చెబుతున్నానని థరూర్ అన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్ష స్థానానికి ఈ నెల 19న పోలింగ్ జరగనున్నది. ఈ నెల 12న కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల అధికారి మిస్త్రీ మాట్లాడుతూ.. రహస్య బ్యాలెట్ ద్వారా ఎన్నికలు జరుగుతాయని, ఓటింగ్ సమయంలో ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఎవరు ఎవరికి ఓటు వేసింది తెలియదన్నారు. ఒక రాష్ట్రంలో ఎవరికి ఎన్ని ఓట్లు లభించాయో కూడా బహిర్గతం కాదన్నారు. అభ్యర్థులకు సమాన అవకాశాలుంటాయని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ అధ్యక్ష స్థానానికి జరుగుతున్న ఎన్నిక కోసం 36 పోలింగ్ స్టేషన్లు, 67 పోలింగ్ బూతులను ఆ పార్టీ ఏర్పాటు చేస్తోంది. ఈ ఎన్నికకు 9000 మంది పార్టీ డెలిగేట్లకు ఓటు హక్కు ఉంది.

### నేటి నుంచి 17వ తేదీ వరకు
# గుజరాత్‌లో అఖిల భారత న్యాయసదస్సు

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** న్యాయ శాఖ మంత్రులు, కార్యదర్శులతో ఈ నెల 14 నుంచి 17 వరకు అఖిల భారత సదస్సును కేంద్ర న్యాయ శాఖ మంత్రిత్వ శాఖ నిర్వహించనున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో మొత్తం న్యాయ వ్యవస్థను ఉన్నతీకరించడానికి చర్చలు జరపనున్నట్లు ఆ ప్రపకటనలో పేర్కొన్నది. గుజరాత్‌లోని ఏకత్తానగర్‌లో ఈ న్యాయ సదస్సు నిర్వహించనున్నారని, ప్రారంభ సదస్సు శనివారం ఉదయం నిర్వహించనున్నట్లు కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖ తెలిపింది. దేశ న్యాయ వ్యవస్థకు సంబంధించిన వివిధ రకాల అంశాలపై చర్చలు జరపడానికి ఒక ఫోరం ఏర్పాటు చేయడానికి కేంద్ర మంత్రిత్వ శాఖ చొరవ తీసుకున్నది. తద్వారా విధానకర్తలు దేశ భవిష్యత్ కోసం ఓ రోడ్‌మ్యాప్‌ను అభివృద్ధి పరచడానికి అవకాశం కలుగుతుందని ఆ ప్రకటన తెలిపింది. ఈ సదస్సు వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలితాల న్యాయ శాఖ మంత్రులు, కార్యదర్శులు తమ ఆలోచనలను పరస్పరం వెల్లడించుకునేందుకు ఓ వేదికలా ఉపయోగపడుతుందని, తద్వారా మొత్తం దేశ న్యాయ వ్యవస్థను అప్‌గ్రేడ్ చేసుకునేందుకు వీలు కలుగుతుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### 62.84 కోట్లకు పెరిగిన వైరస్ బాధితులు
## ప్రపంచలో వైరస్‌తో 65.66 లక్షల మంది మృతి


**జెనీవా, అక్టోబరు 13:** ప్రపంచదేశాల్లోకరోనాకేసులు పెరుగుతున్నాయి. బుధవారం నాటికి మొత్తం 62.84 కోట్లమందికి కరోనాసోకితే వారిలో 65.66 లక్షలమంది చనిపోయారు. మరో 38,603 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 60.77 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.42 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.06 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 19.27 లక్షలమంది చనిపోయారు. మరో 10,036 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.32 కోట్లకుపైగా నమోదుకాగా మరో 55.38 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.71 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.45 లక్షలమంది చనిపోయారు. మరో 7744 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.22కోట్లకుపైగా రికవరీలుంటే వారిలో 32.93 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.14 కోట్లమందికిపైగాకరోనా బాధితులుంటే వారిలో 14.83 లక్షలమంది చనిపోయారు.మరో 9523 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 18.55 కోట్లకుపైగా నమోదుకాగా మరో 44.53 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 6.42కోట్లకుపైగా నమోదుకాగా మరో 13.31 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు.



## టీమ్‌థాకరే అభ్యర్థికి హైకోర్టు క్లియరెన్స్
### అభ్యర్థి రాజీనామా ఆమోదించాలని కమిషనర్‌కు ఆదేశం

**ముంబయి, అక్టోబరు 13:** ముంబయి ఉప ఎన్నికల్లో శివసేన థాకరే వర్గం పోటీచేసేందుకు మార్గం సులువయింది. నగర స్థానిక సంస్థలనుంచి పోటీచేసే అభ్యర్థి రాజీనామాను అనుమతించాలని బాంబే హైకోర్టు ఆదేశించడంతో శివసేన థాకరే అభ్యర్థి ఉప ఎన్నికలో పోటీకి మార్గం ఏర్పడింది. ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వం అభ్యర్థిని నిలువరించేందుకుగాను బృహన్‌ముంబయి కార్పొరేషన్‌పై ఒత్తిడిచేస్తోందని థాకరే వర్గం ఆరోపిస్తూ బాంబే హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసింది. శుక్రవారంతో నామినేషన్ల దాఖలుకు చివరితేదీ కావడంతో రుతుజా లట్కే రాజీనామాను అంగీకరించకపోవడం కావాలనే జాప్యంచేయడంతో అసలు అభ్యర్థి పోటీచేసే వీలుందా అన్న సందేహాలు వ్యక్తం అయ్యాయి. చివరకు బాంబే హైకోర్టు ఉత్తర్వులు జారీచేయడంతో ఇపుడు నామినేషన్ దాఖలుకు మార్గం ఏర్పడింది. అయితే ముంబయి కార్పొరేషన్‌చీఫ్ ఆమె రాజీనామాను ఆమోదించాలంటే తనకు నిబంధన ప్రకారం నెలరోజుల గడువు ఉందని, ఆపైనే నిర్ణయం తీసుకోవచ్చని చెపుతూ తనపై ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేదని ఆయన తిరస్కరించారు. కమిషనర్ ఇక్బాల్ చాహల్ తనకు ఎలాంటి ఒత్తిళ్ల ఎదురుకాలేదని చెప్పారు. దీనిపై ఇక లత్కే బాంబే హైకోర్టులో పిటిషన్ దాఖలుచేయడంతో ఆమె రాజీనామాను ఆమోదించాలని ఉత్తర్వులు జారీచేసారు.

# టేకాఫ్ అయిన వెంటనే ఊడిపడిన విమానం టైరు



**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** టేకాఫ్ అయిన కొన్ని క్షణాల్లోనే వందకిలోల బరువుండే విమానం టైరి ఊడి కిందపడిపోయింది. ఈ విమానంకు సంబంధించిన విడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ఇటలీ విమానాశ్రయంలో ఈ సంఘటన జరిగింది. బ్రెజిల్‌కు చెందిన ఏవియేషన్ బ్లాక్ ఏరోయిన్ తన ట్విట్టర్‌ఖాతాలో ఈ విడియోను పోస్టుచేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద కార్గో విమానమైన బోయింగ్ 747:400 డ్రీమ్‌లైనర్ విమానాన్ని యుఎస్ కార్గో ఎయిర్‌లైన్ అట్లాస్ ఎయిర్ నిర్వహిస్తోంది. విమానం టేకాఫ్ అయిన కాసేపటికే దానిటైరు ఊడికిందపడింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 2780, మృతులు 6
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,21,319

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్13:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2780 కేసులు నమోదయ్యాయి. ఐదుగురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,21,319కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.

# జర్నలిస్టు ఆయూబ్‌రాణాపై ఇడి ఛార్జిషీట్

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** ధాతృత్వంపేరుతో అక్రమంగా నిధులు సంపాదించిందన్న కేసులో జర్నలిస్టు రాణా అయ్యూబ్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీట్‌దాఖలుచేసింది. ఆన్‌లైన్‌క్రౌడ్‌ఫండింగ్ ప్లాట్‌ఫామ్ కెట్టోద్వారా నిధులసమీకరణ ప్రచారాలద్వారాసేకరించిన సొమ్ముకు సంబంధించి ఘజియాబాద్‌పోలీసులు గత ఏడాది సెప్టెంబరులో కేసునమోదుచేసారు. ఐపిసి, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం, బ్లాక్ మనీచట్టంలోని వివిధనిబంధనలను ఉపయోగించారు. ఈ కేసు ఆధారంగా ఇడి మనీలాండరింగ్‌పై విచారణప్రారంభించింది. వృత్తిరీత్యా జర్నలిస్టు అయిన అయ్యూబ్ విదేశీ విరాళాల క్రమబద్దీకరణ చట్టంకింద రిజిస్ట్రేషన్ లేకుండానే విదేశీ విరాళాలు అందుకున్నారన్న ఆరోపణలు వచ్చాయి. అయూబ్ 2020 ఏప్రిల్‌నుంచి కెట్టోప్లాట్‌ఫామ్‌లో మూడు నిధుల సమీకరణప్రచారాలుప్రారంభించారు. సుమారు 2.69 కోట్లకుపైగా నిధులను సేకరించినట్లు తేలింది. మురికివాడల నివాసితులు, రైతులకోసం నిధులసేకరణ అస్సాం, బీహార్, మహారాష్ట్రలకు సహాయక చర్యలు, దేశంలో కొవిడ్‌తో ప్రభావితమైనవారికి సాయంకోసం ఈప్రచారాలుజరిగాయి. ఆన్‌లైన్‌ప్లాట్‌పామ్‌లలో సేకరించిన ఇధులు ఆమె తండ్రి, సోదరి ఖాతాల్లోకి వచ్చినట్లు తేలింది. తర్వాత వాటిని ఆమె వ్యక్తిగత ఖాతాలకు బదిలీచేసినట్లు ఏజెన్సీ ఆరోపించింది. అయూబ్ తనకోసం రూ.50 లక్షల ఫిక్సెడ్ డిపాజిట్ సృష్టించేందుకు మరో రూ.50 లక్షలను కొత్త బ్యాంక్ ఖాతాకు బదిలీచేసేందుకు యత్నించినట్లు ఇడి అభియోగాలునమోదుచేసింది. కేవలం 29 లక్షలుమాత్రమే సహాయ కార్యక్రమాలకు ఉపయోగించారని, సహాయ కార్యక్రమాలకోసం ఎక్కువ ఖర్చులను క్లెయిమ్‌చేయడానికి ఆయూబ్‌ద్వారా నికిలీ బిల్లులు ఇచ్చినట్లు ఇడి ఆరోపించింది. ఎఫ్‌డితోసహా 1.77 కోట్లకుపైగా ఉన్న ఖాతాల్లోని బ్యాంకునిల్వలను ఈఏడాది ఫిబ్రవరిలోనే ఇడి జప్తుచేసింది. తనపై వచ్చిన ఆరోపణలు నిరాధారమని, అభూతకల్పనలని ఎమ్మెల్యే గతంలోప్రకటించారు. నిధులు ఖర్చుల వివరాలను తెలియచేస్తూ రూ.40 లక్షల విలువైన సహాయక చర్యలకు సంబంధించిన బిల్లులు ఇన్‌వాయిస్‌లు అందించామన్నారు. 74.50 లక్షలను మహారాష్ట్ర సిఎంకేర్స్ ఫండ్; పిఎంకేర్స్ పండ్‌కు విరాళంగా అందించింది. 1.14 కోట్లకుపైగా సహాయకార్యక్రమాలకోసం ఉపయోగించామని తెలిపారు. ఆదాయపు పన్నుశాఖద్వారా 1.05 కోట్లు పన్ను వసూలుచేసారని మిగిలిన సొమ్ము ఆమెఖాతాలో ఎఫ్డీరూపంలో ఉందని ఆమె ప్రకటించారు.



## ఖలిస్థాన్ నేత పన్నూపై రెడ్‌కార్నర్ నోటీస్ జారీకి ఇంటర్‌పోల్ నిరాకరణ

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** ఖలిస్థాన్ వేర్పాటువాద నాయకుడు గురుపట్వంత్‌సింగ్‌పన్నూపై రెడ్‌కార్నర్ నోటీస్ జారీ చేయాలన్న సిబిఐ అభ్యర్థనను ఇంటర్‌పోల్(ది ఇంటర్నేషనల్ క్రిమినల్ పోలీస్ ఆర్గనైజేషన్) తిరస్కరించింది. భారత్‌లోని నిఘా సంస్థలు సేకరించిన సమాచారాన్ని ఇంటర్‌పోల్‌కు అందించారు. ఇంటర్‌పోల్ అనుమానాలు వ్యక్తం చేస్తూ అభ్యర్థనను తిప్పి పంపింది. కెనడా నుంచి పని చేస్తు న్న ఖలిస్థాన్ వేర్పాటు సంస్థ ఎస్‌ఎఫ్‌జె సహ వ్యవస్థాపకుడు, దానికి లీగల్ అడ్వైజర్‌గా పన్నూ వ్యవహరిస్తున్నాడు.

# శివయ్య సేవలో సంకటహార చతుర్దశి హోమాలు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 13 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతిగాంచిన తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యం ధార్మిక,ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పునీతమౌతుంటుంది.ఈ నేపథ్యంలో గురువారం సంకట హార చతుర్థశి' సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. చతుర్థశితో పాటు కిర్తిక రావటంతో ఇటు వినాయక ఆలయాలు, అటు సుబ్రమణ్యం స్వామి ఆలయాలు భక్తులతో కిట కిట లాడాయి. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని అంజంజి వినాయక



ఆలయం వద్ద,పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అంజంజి వినాయక ఆలయం ఎదురుగా ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో ఇఓ వికెసాగర్‌బాబు ప్రత్యేక పూజలు హోమాలు ఏర్పాటు చేసారు. మహిమాన్వితమైన ఆలయంలో శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి నెల ఆలయంలో పూజలు నిర్వహించుటకు ధర్మకర్తల మండలి చైర్మెన్ శ్రీనివాసులు పాల్గొంటున్నారు.ఆయన సారధ్యంలో నిర్వహిస్తున్నారు.ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేదమంత్రాలను పఠిస్తుండగా అర్చకులు శాస్త్రోక్తంగా హోమాలు నిర్వహించారు.వేదమంత్రాలతో స్వామిని ప్రసన్న చేసుకోవటానికి ప్రయత్నించగా హోమాలు నిర్వహించారు. తరువాత దీపారాధన,నైవేద్యం వితరణ గావించారు.అలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, వేదపండితులు పేరాగ్రాజు,అర్చకులుచిన శర్మ, గోవిందశర్మ పూజలు నిర్వహించారు. ఈ హోమాలకు స్థానిక భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. గురువారం పట్టణంలోని తేరువీధిలో వెలసిన షణ్ముఖ స్వామి ఆలయంలో కిర్తిక సందర్భంగాస్వామి వారికి ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలునిర్వహించారు. వందలాది లీటర్ల పాలుతోపాటు పన్నీరు,పంచామృతం,అభిషేకాలు నిర్వహించారు.

పట్టణంలోని మూల మూలల్లోని భక్తులు ఇక్కడ స్వామివారికి పాలను సమర్పించి తమమొక్కులను తీర్చుకున్నారు.ఇక్కడ స్వామికి కన్నులు మిరుమిట్లు గోల్పునట్లు అలంకారాలు నిర్వహించారు.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే పలు పూజలు,అభిషేకాలు,సేవలకు దేవస్థానం దిట్టం ఏర్పాటు చేసారు.అయితే దిట్టంలో పేర్కొన్న కొన్ని సరకులను స్టోర్స్‌లో నిల్వ ఉంచటం లేదు.

దాంతో అర్చకులు వాటిని పూజల ప్రాధాన్యతను బట్టి బయట కొనుగోలు చేయాల్సి వస్తుంది.దాంతో ప్రాధాన్యత రోజుల్లో నిర్వహించే ప్రత్యేక పూజల సమయంలో అర్చకులు మార్కెట్లో వాటిని కొనుగోలు చేయాల్సి వస్తుంది. ఉదాహరణకు సంకటహర చతుర్థశి సందర్భంగా నిర్వహించే పూజల్లో అటుకులు వాడాల్సి ఉంటుంది, దానిని దిట్టంలో పొందుపరచారు. కానీ వస్తువులు స్టోర్స్‌లో ఉండదు. దాంతో అర్చకులు తిప్పలు పాడాల్సి వస్తుంది.ఈ విధానాలకు స్వస్తి చెప్పాలని కోరుతున్నారు.



# విఆర్‌ఓ, విఆర్‌ఎ చేతివాటం.. రికార్డులు తారుమారు!

## నకిలీ పాసు పుస్తకాలు పంపిణీ, న్యాయం కోసం అధికారులను ఆశ్రయించిన రైతులు

**గంగవరం, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** ఓ విఆర్‌ఓ,ఓ విఆర్‌ఎల చేతివాటంతో రెవెన్యూ రికార్డులు తారుమారయ్యాయి.లక్షలాది రూపాయలు చేతులు మారాయి.ఒకరి పేరట ఉండాల్సి న రెవెన్యూ రికార్డులు విఆర్‌ఓ తన ఇష్టం వచ్చిన విధంగా తారుమారు చేయడంతో బాధిత రైతులు బోరున విలపిస్తూ గురువారం పోలీసులకు,తహశీల్దారుకు ఫిర్యాదు చేశారు.బాధిత రైతుల కథనం మేరకు వివరాలిలా.. చిత్తూరు జిల్లా గంగవరం మండలం జీడిమాకులపల్లె పంచాయతీకి చెందిన విఆర్‌ఓ సుధాకర్, విఆర్‌ఎ మాధవిలు కొంగోళ్ళపల్లెకు చెందిన రెడ్డెప్పరెడ్డి అనే దళారీతో కుమ్మకై ప్రతి చిన్న పనికి భారీ మొత్తంలో లక్షలాది రూపాయల వసూళ్ళకు పాల్పడుతున్నట్లు రైతులు పేర్కొన్నారు. ప్రధానంగా పట్టాదారు పాసుపుస్తకాల్లో, మ్యుటేషన్లు,1బిలు,అడంగల్ మార్పిడి,నూతనంగా రెవెన్యూ రికార్డులలో పేర్లు నమోదు విషయాలలో భారీ ఎత్తున అక్రమాలకు పాల్పడి వాస్తవ యజమానుల స్థానంలో నకిలీ పేర్లను సృష్టించారని, దీంతో తాము లక్షలాది రూపాయలు విలువ చేసే భూములతో పాటు జీవనోపాధిని కూడా కోల్పోతున్నామని వాపోయారు.నెలలు,సంవత్సరాల తరబడి కార్యాలయాలు చుట్టూ కాళ్ళరిగేలా తిరుగుతున్న తమకు న్యాయం జరగడం లేదని బాధితులు ఆరోపించారు.దీంతో విసిగిపోయిన జీడిమాకులపల్లె, కొంగోళ్ళపల్లెకు చెందిన సుమారు 50 మంది రైతులను తమకు న్యాయం చేయాలని అధికారులను ఆశ్రయించారు.జీడిమాకులపల్లెకు చెందిన రామక్రిష్ణారెడ్డి వద్ద రూ.7 లక్షలు తీసుకొని మామడుగు వద్ద 35 సెంట్లు పట్టాభూమి ఇస్తామని సామలగడ్డ వద్ద ఇతర రైతుకు చెందిన డికెటి భూమిని ఇచ్చారని,నడింపల్లెకు చెందిన పాపన్న అనే రైతుకు పంట రుణాలు ఇప్పిస్తామని ఓ బ్యాంక్ ద్వారా రూ.70 వేలు మంజూరు చేయించి అదే భూమిని గ్రామానికి చెందిన ఈశ్వరమ్మ అనే మహిళకు రిజిస్ట్రేషన్ చేయించాడని,అదే గ్రామానికి చెందిన సుబ్బయ్య అనే రైతు ఇటీవల మృతి చెందడంతో ఆయన పేరుపై గల భూమిని మృతుడి భార్య సాలమ్మపై నమోదు చేయిస్తామని చెప్పి ఆ భూమిని కూడా రాగిణి అనే మహిళ పేరున రిజిస్ట్రేషన్ చేయించాడని, అదే గ్రామానికి చెందిన బాల్‌రెడ్డికి చెందిన సర్వే నెంబరు 88లో గల 50 సెంట్ల పట్టా భూమిని కూడా రాగిణి అనే మహిళ పేరున రిజిస్ట్రేషన్ చేయించాడని వాపోయారు.ఇదే విధంగా సుమారు 50 మంది రైతులను విఆర్‌ఓ,విఆర్‌ఎలతో కలిసి దళారీ రెడ్డెప్పరెడ్డి మోసం చేశాడని బాధితులు ఆరోపించడంతో బాగోతం బయట పడింది.ఈ విషయంపై తహశీల్దారు మురళీని వివరణ కోరగా మామూళ్ళ విషయం తన దృష్టికి రాలేదని, విచారణ జరిపి రికార్డులను పరిశీలిస్తామన్నారు.

# భర్తపై భార్య హత్యాయత్నం

**నెల్లూరురూరల్, అక్టోబరు13 ప్రభాతవార్త** భర్తపై భార్య హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరురూరల్ మండలం సౌత్‌మోపూరు గ్రామంలో గురువారం జరిగింది. పోలిసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. సౌత్‌మోపూరు గ్రామానికి చెందిన ప్రసన్నకుమార్ చిట్టమూరు మండలం మల్లాం గ్రామానికి చెందిన లక్ష్మీప్రసన్నను నాలుగేళ్ల క్రితం వివాహం చేసుకున్నారు. లక్ష్మీప్రసన్నకు అంతకు ముందుగా పెళ్ళి అయి ఇరువురు బిడ్డలున్నారు. రెండవ వివాహానంతరం లక్ష్మీప్రసన్నకు మరో కుమారుడు జన్మించాడు. ఆ బిడ్డ సౌత్‌మోపూరు గ్రామంలోని నాయనమ్మ ఇంట్లో ఉంటున్నాడు. ఈమధ్యకాలంలో భార్యాభర్తల నడుమ అభిప్రాయభేదాలు తలెత్తాయి. ఈనేపథ్యంలో కుమారుని చూచేందుకు గురువారం భార్యాభర్తలు ఇరువురు నెల్లూరు - పొదలకూరు మార్గంలో మోటారుసైకిల్‌పై సౌత్‌మోపూరుకు బయలుదేరారు. మార్గమధ్యలో వీరువురి మధ్య వాగ్వాదం జరిగిన నేపథ్యంలో కొత్తూరు వద్ద లక్ష్మీప్రసన్న ఒక చాకును కొనుగోలు చేశారు. అనంతరం ప్రయాణంలో తనను వదిలేస్తే చంపేస్తానంటూ లక్ష్మీప్రసన్న భర్తను గొంతుపై చాకు పెట్టి బెదిరించింది. ఈనేపథ్యంలో జరిగిన పెనుగులాటలో భర్త ప్రసన్నకుమార్ గొంతుకు గాయమయింది. గాయపడిన బాధితుణ్ణి చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నెల్లూరురూరల్ పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రసన్నకుమార్

# గిద్దలూరులో ఎసిబికి చిక్కిన అవినీతి చేప

## రూ.40 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన టి.పి.వో సతీష్

**గిద్దలూరు టౌన్, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** గిద్దలూరులో ఓ అవినీతి అధికారిని అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. గిద్దలూరు నగర పంచాయితీ కార్యాలయ పట్టణ ప్రణాళిక విభాగంలో ఏ.సీ.బీ అధికారులు గురువారం సాయంత్రం ఆకస్మికంగా దాడులు చేశారు. ఈ దాడుల్లో పట్టణ ప్రణాళిక విభాగం అధికారి రూ.40 వేలు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఓ స్థలంలో నిర్మాణం చేపట్టేందుకు కావాల్సిన ప్లాన్ అనుమతుల మంజూరుకు లంచం డిమాండ్ చేయడంతో బాధితుడు ఏ.సీ.బీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో ఫిర్యాదు మేరకు ఒంగోలు ఏ.సీ.బీ డీ.ఎస్పీ టి.వి.వి ప్రతాప్‌కుమార్ ఆధ్వర్యంలో చేపట్టారు. పక్కాగా పకడ్బందీగా దాడి చేశారు. దాడిలో అధికారి పట్టుబడిన వెంటనే కార్యాలయం ప్రధాన గేట్‌ను మూసి వేశారు. లోపలివారు బయటకు వెళ్ళకుండా, బయటి వారు లోపలికి రాకుండా కట్టుదిట్టం చేసి దాడి కొనసాగించారు. టౌన్ ప్లానింగ్ సెక్షన్‌లోని రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం వివరాలను ఒంగోలు ఏ.సీ.బీ డీ.ఎస్పీ టి.వి.వి ప్రతాప్‌కుమార్ పాత్రికేయులకు వివరించారు. ఆ వివరాలు ఇలా ఉనా ్నయి. గిద్ ్దలూరులోని హీరో హోండా మోటారు సైకిళ్ళ విక్రయదారుడైన నన్నెబోయిన రాజశేఖర్ యాదవ్ స్థానిక అయ్యప ్పస్వామి దేవాలయం సమీపంలో షోరూం నిర్వహిస ్తున్నాడు. వ్యాపారాభివృద్ధిలో భాగంగా ఇటీవల ఆర్టీసి బస్టాండ్ సమీపంలో ప్రధాన రహదారి పక్కనే ఓ స్థలం లీజుకు తీసుకొని అందులో షెడ్ నిర్మించి వాహనాల వి క్రయాలు చేపట్టారు.



అయితే ఈ క్రమంలో సదరు స్థలంలో నూతన షెడ్, భవన నిర్మాణానికి కావాల్సి న అనుమతుల మం జూరు కోరుతూ రాజ శేఖర్.. దర ఖాస్తు చేసు కొన్నాడు. అను మతుల మంజూరుకు పట్టణ ప్రణాళిక విభాగం అధికారి ఏ.సతీష్ కుమార్ రూ.50 వేలు డిమాండ్ చేశారు. రూ.40 వేలు ఇచ్చేందుకు ఒప్పందం జరిగింది. లంచం ఇవ్వడం ఇష్టం లేని రాజశేఖర్ ఏ.సీ.బీ అధికారులను ఆశ్రయించారు. దీంతో ఏ.సీ.బీ అధికారులు రంగంలోకి దిగారు. గురువారం సాయంత్రం రాజశేఖర్ .. టౌన్ ప్లానింగ్ విభాగం అధికారి సతీష్‌కు లంచం ఇచ్చేందుకు వెళ్ళారు. ఆ అధికారి సూచన మేరకు కార్యాలయంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పని చేస్తున్న షేక్ అజీజ్‌కు రూ.40 వేలు లంచం అందజేస్తుండగా ఏ.సీ.బీ అధికారులు పట్టుకున్నారు. టి.పి.వో ఏ. సతీష్‌కుమార్, ఔట్ సోరి ్స ంగ్ ఉద్యోగి షేక్ అజీజ్‌ను అదుపులోకి తీసుకున్నారు. దాడుల్లో ఏ.సీ.బీ విభాగం సి.ఐలు శేషు, శ్రీనివాసరావు, అపర్ణ, ఎస్సై ్లలు జేవిఎన్ ప్రసాద్, షేక్ షరీఫ్ సిబ్బంది పాల్గొనా ్నరు. పభుత్వం అధికారి లంచం అడిగితే ఫిర్యాదు చేయాలి : రాష్ట్రంలో అవినీతి నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం కొత్తగా 14400 యాప్‌ను తీసుకొని వచ్చిందని ఏ.సీ.బీ డీ.ఎస్పీ టి.వి.వి ప్రతాప్‌కుమార్ తెలిపారు. ప్రభుత్వ అధికారి లంచం అడినప్పుడు దానికి సంబంధించిన పత్రాలు లేదా సంభాషణ రికార్డులను యాప్‌లో అప్‌లోడ్ చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఫిర్యాదులు అంది వెంటనే సదరు అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నగర పంచాయితీపై దాడి రెండో సారి : గిద్ ్దలూరు నగర పంచాయితీపై ఏ.సీ.బీ అధికారులు దాడులు చేయడం ఇది రెండో సారి. తొలి సారి 2015లో ఏ.సీ.బీ అధికారులు దాడి చేసి అప్పటి మేనేజర్ ఫణికుమార్‌ను పట్టుకున్నారు.

తరువాత గురువారం జరిగిన దాడిలో టి.పి.వో సతీష్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగి షేక్ అజీజ్ పట్టుబడ్డారు. రాష్ట్ర వ్యాప ్తంగా ప్రధానంగా మున్సిపల్ కార్యాలయాలపై ఏ.సీ.బీ దాడులు జరుగుతుండటంతో అవినీతి అధికారుల గుండెళ్ళో రైళ్ళు పరిగెత్తుతున్నాయి.



# దుర్గమ్మ ఆలయంలో నాలుగవ రోజు కొనసాగనున్న హుండీ లెక్కింపులు

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** దుర్గమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయి. ఈ ఉత్సవాల సందర్భంగా భక్తులు దుర్గమ్మకు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను గురువారం లెక్కింపు ప్రారంభించారు. మూడవ రోజు లెక్కింపుల్లో రు.2కోట్ల 53లక్షల 7వేల 950ల నగదుతో పాటు బంగారం 600 గ్రాములు, వెండి 6కేజీల 920 గ్రాములు కానుకల రూపకముగా భక్తులు సమర్పించినట్లు ఆలయ ఇవో ధర్భముళ్ళ భ్రమరాంబ తెలిపారు. రక్షణాధికారుల సమక్షంలో హుండీల లెకి ్కంపును ఇఓ స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ 14వ తేదీ కూడా హుండీ లెక్కింపులు జరుపుతామన్నారు. **- నిత్యన్నదాన పథకానికి విరాళం :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్యము నిర్వహించే నిరతాన్న పథకమునకు గుంటూరుకు చెందిన బి.రమాదేవి, సురేందర్ రెడ్డి దంపతులు రూ.1,00,000/-లు, బి.సాయికృష్ణ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు రూ.1,41,116/-లు విరాళమును ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబకు అందచేశారు. దాతలకు శ్రీస్వామి అమ్మవార్ల దర్శనానంతరం, వేద పండితుల ఆశీర్వచనం, అమ్మవారి ప్రసాదము అందచేయడం జరిగినది.

# జగనన్న పథకాలపై ప్రజలు సంతృప్తి

## ఎమ్మెల్యే బియ్యపుమధుసూధన్‌రెడ్డి

**తొట్టంబేడు, అక్టోబర్ 13 ప్రభాతవార్త:** జగనన్న పథకాలే ప్రజలకు అండగా ఉంటాయని, జగనన్న ప్రవేశపెడుతున్న పథకాలపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఎంఎల్ఏ తెలిపారు. ప్రభుత్వ పథకాలకు అర్హులందరికీ జగనన్న సంక్షేమ పథకాలు అందాలని ఎంఎల్ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి అధికారులను, వాలంటీర్లను ఆదేశించారు. గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా గురువారం తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలంలోని గుండేలిగుంట సచివాలయ పరిధిలోని సిద్దిగుంట, పెద్దగుంట, చోడవరం, హారిజనవాడ, యానాదిసెంటర్‌లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎంఎల్ఏ పర్యటించారు. ఈసందర్భంగా గ్రామాల్లో ఎంఎల్ఏకు ఘనస్వాగతం పలికారు. ఎంఎల్ఏ ఇంటింటికి తిరుగుతూ అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ సాగిన కార్యక్రమంలో అర్హత ఉన్న వారందరికీ త్వరలోనే ప్రభుత్వ పథకాలు అందించాలని వాలంటీర్లను ఆదేశించారు. అర్హులైన వారికి పథకాలు అందించాలని వాలంటీర్లను, అధికారులను ఎంఎల్ఏ కోరారు. గడపగడపకు పర్యటిస్తున్న ఎంఎల్ఏకు మహిళలు మంగళహారతులు, పూలతో స్వాగతం పలికారు. పలువురు వృద్దులను పలకరిస్తూ ఫించన్ అందుతోందా లేదా అని తెలుసుకుని 2024లో కూడా జగనన్నను ఆదరించాలని కోరారు. అనంతరం సంక్షేమ పథకాలపై కరపత్రాలను పంపిణీచేశారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ కార్యక్రమాలను కార్యకర్తలు, నాయకులు ప్రజల్లోకి తీసుకెళ్ళి అర్హులైన వారికి రాకుండే వారికి అందించాలని కోరారు. కార్యక్రమం అనంతరం ఎంఎల్ఏను పూలమాతో సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ సుదాకర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మోహన్‌కిషోర్‌నాయుడు, ఎంపిటిసి వేమాలయ్య, భాస్కర్‌రెడ్డి,



సిద్దిగుంటలో ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

జయరామిరెడ్డి, వినాయకరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, భాను, వంశీ, మునిరెడ్డి,వెంకటరమణారెడ్డి, రఘురాం, గురవారెడ్డి, వెంకట్రావు, ప్రసాద్, సుధాకర్, జయరమ్మై, యుగంధర్ ప్రసాద్, బాలగురవయ్య, మణి, శివ, కొమ్మనగుంటకు చెందిన మోహన్, రాజేంద్రప్రసాద్, రాఘవులు, వెంకటేష్ డిల్లీబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధం కండి: సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మనం మరో ఏడాదిన్నర కాలంలో ఎన్నికలకు వెళ్తున్నామని,అయినప్పటికి ఈ రోజు నుంచే సిద్ధం కావాలని ఏపీ సీఎం,వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గ కార్యకర్తలతో సీఎం జగన్ గురువారం ప్రత్యేకంగా బేటీ అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలూరు నుంచి వచ్చిన కార్యకర్తలను కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు.నియోజకవర్గాల వారిగా ముఖ్యమైన కార్య కర్తలను కలుసుకోవాలన్నదు ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. గడప, గడపకు కార్యక్రమాన్ని ప్రతి అసెంబ్లీ చేపడుతున్నామన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు తమ సంబంధిత అసెంబ్లీ నియోజకవరా ్గలో గడప,గడప కార్యక్రమంలో క్రియాశీలకంగా పాల్గొంటున్నా రన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని రీతిలో మనం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు.ప్రతి పేదవాడికి ఆర్ధికంగా నిలబడే శక్తిని ఇస్తున్నామన్నారు.వీటిని ప్రజలకు వివరించడం మన బాధ్యత అన్నారు.





# చింతూరు అటవీ అధికారుల మెరుపుదాడులు!

# భారీ స్థాయిలో అక్రమ కలప పట్టివేత

**చింతూరు ్రమోతుగూడెం, ప్రభాతవార్త:** అల్లూ ్లరి సీతారామరాజు జిల్లా చింతూరు అటవీ అధికారి (డిఎఫ్ఓ) వి.సాయిబాబా ఆధ్వర్యంలో మెరుపు దాడులు నిర్వహించారు. మోతుగూడెం గ్రామంలో గురువారం ఉదయం కార్పెంటర్ షెడ్లపై ఉన్న ఇళ్లపై తన సిబ్బందితో కలిసి ఈ దాడులు నిర్వహించారు. తనకు వచ్చిన సమాచారం ప్రకారం రేంజ్ సిబ్బంది అందర్ని అప్రమత ్తం చేసి మోతుగూడెం గ్రామంలో ఉన్న ఎనిమిది కార్పెంటర్ల షెడ్ల ్లలో మరియు షెడ్లు ప్రక్కన ఉన్న ఇళ్లు గ్రామ చివరన ఉన్న ప్రదేశాల్లో గోప్యంగా భద్రపర్చిన కలపను స్వాధీనం చేసుకున్నారు. మోతుగూడెం రేంజ్ కార్యాలయంకు వాటిని తరలించారు. డిఎఫ్ఓ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. పట్టుబడిన కలప తయారైన మంచాలు, సోపా సెట్లు మరియు విడిభాగాల సైజుల రూపంలో, మరియు భారీగా ఉన్న టేకు దుంగలు సైజులుగా ఉన్నాయని డిఎఫ్ఓ తెలిపారు. ఇందులో టేకు సైజులు 47 నెంబర్స్ 0.490 సి.ఎం.టి, టేకు రౌండ్స్ 13 నెంబర్స్ 0.592 రోజ్ ఉడ్ (జిట్రేగి) 51 నెంబర్స్ 0.860 సి.ఎంటిలుగా కొలతలుగా వచ్చినట్లు తెలిపారు. సుమారుగా అన్ని కలిపి (2.5) సిం.ఎం.టిలుగా లెక్క కట్ ్టనట్లు తెలిపారు. వాటి విలువ ప్రభుత్వ లెక్కల ప్రకారం లక్షా ఎనబై వేలు రూపాయలుగా ఉంటుందన్నారు. కార్పెంటర్లు వేలం పాట ద్వారా టేకు కలపను కొనుగోలు చేసి వస్తువుల తయారు చేసుకోవాలి గాని ఇందుకు విరుద్ధంగా అటవీ చట్టాలను వారు ఉల్ల ్లంఘించి అడవిలో ఉన్న టేకు చెట్లను నరికి షెడ్ల ్లకు పట్టు ్టకు వచ్చి అక్రమ వ్యాపారం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలో కూడా భారీగా అక్రమ కలప ఇక్కడ పట్టుకు వచ్చిన సంఘటనలు నెలకొని ఉన్నాయన్నారు. మళ్లీ ్ల ఇప్పుడు అదే తరహాలో కలప పట్టుబడిందన్నారు. ఈ దాడుల్లో రేంజ్ అటవీ క్షేత్రాధికారి కొండలరావు, డిఆర్ఓ సత్యనారాయణ రాజు, సెక్షన్ అధికారి చంద్రశేఖర్, విజయ్‌కుమార్, ఎఫ్‌బిఓలు వెంకట్‌రావు, రామదాసు, రాజమ్మా, సరితకుమారి, క్యాంప్ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలుండవు

**అసోసియేషన్ ఫర్ గ్లోబల్ రూరల్ అలర్ట్ (ఆగ్రా) చైర్మన్ అశ్వర్థనారాయణ స్వామి పిలుపు**

**అనంతపురం, అక్టోబర్ 13, ప్రభాతవార్త బ్యూరో:** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయని అసోసియేషన్ ఫర్ గ్లోబల్ రూరల్ అలర్ట్ (ఆగ్రా) చైర్మన్ అశ్వర్థనారాయణ స్వామి పిలుపునిచ్చారు. గురువారం ఆర్ట్స్ కళాశాలలో కేంద్ర రోడ్డు రవాణా, ప్రధాన రహదారులు మంత్రిత్వ శాఖ ఆగ్రా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవాణ శాఖ అధికారులు అలాగే పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. జాతీయ రహదారులపై ఇటీవల జరిగిన ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయని, వీటి నివారణకు జాతీయరహదారుల విభాగం వారు చా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అయితే రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఆగ్ర చైర్మన్ అశ్వర్థనారాయణ స్వామి అన్నారు. వాహనాల వేగాన్ని నియంత్రించాల్సి న అవసరం కూడా ఉందని, అలాగే మలుపుల వద్ద ఉండాల్సి న చిహ్నాలు సరిగా కనిపించాలని అభిప్రాయపడ్డారు. అలాగే అధికారులు కూడా కొన్ని సూచనలు చేశారు.

# సిపిఐ మహాసభల సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు : సిపి క్రాంతి రాణా టాటా

**విజయవాడ క్రైం,అక్టోబరు 13,ప్రభాతవార్త** నేడు సిపిఐ 24వ జాతీయ మహాసభలలో భాగంగా మాచినేని బసవపున్నయ్య స్టేడియంలో బహిరంగ సభను నిర్వహిస్తున్న దృష్ట్యా మధ్యాహ్నం 2 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ట్రాఫిక్‌ను మళ్ళించనున్నట్లు విజయవాడ సిపి క్రాంతి రాణా టాటా పేర్కొన్నారు. బహిరంగ సభకు ముందుగా మీసాల రాజారావు బ్రిడ్జి మీదుగా జిఎస్ రాజు రోడ్-గవర్నమెంట్ ప్రెస్ సెంటర్-అజిత్‌సింగ్‌నగర్ బ్రిడ్జి-డాబా కొట్ల సెంటర్-మాచినేని బసవ పున్నయ్య స్టేడియం వరకు సుమారు 25వేల మందితో ర్యాలీని నిర్వహిస్తున్నందున సీతన్న పేట గేటు నుండి బుడమేరు జంక్షన్ వరకు ఏ విధమైన వాహనాలను అనుమతించమని ఆయన స్పష్టం చేశారు. ఏలూరు లాకుల నుండి సికె రెడ్డి రోడ్,జిఎస్ రాజు రోడ్డు లోనికి ఏ విధమైన వాహనాలు బుడమేరు వైపుకు గాని,గవర్నమెంట్ ప్రెస్ వైపుకు గాని అనుమతించమని ఆయన స్పష్టం చేశారు. రైల్వే స్టేషన్ వైపు నుండి సింగ్‌నగర్ వూపుకు సికె రెడ్డి ద్వారా వెళ్ళాల్సి న వాహనాదారులు ఏలూరు లాకులు-అలంకార్ సెంటర్-సాంబమూర్తి రోడ్డు-బోసు బొమ్మ సెంటర్-ఘంటశాల సంగీత కళాశాల రోడ్-ఫుడ్ జంక్ష న్-మధురా నగర -పడ వల రేవు-గుణదల సెంట ర్- రామ వర ప్పాడు రింగ్-ఇన్నర్ రింగ్ రోడ్-కండ్రిక-పైపుల రోడ్ మీదుగా వెళ్ళాలని తెలిపారు. చిట్టినగర్ వైపు నుండి ఎర్రకట్ట మీదుగా నగరంలోకి వచ్చే వాహనాలు కెఆర్ మార్కెట్ మీదుటా వెళ్ళాలని, ఎర్రకట్ట మీదుగా సింగ్‌నగర -నూజివీడు వెళ్ళే వారు సివిఆర్ ఫ్లై ఓవర్ మీదుగా వెళ్ళే వారు వైవిరావు ఎస్టేట్,పైపుల రోడ్డు మీదుగా వెళ్ళాలన్నారు. ఫుడ్ జంక్షన్ నుండి సింగ్‌నగర్,నూజివీడు వెళ్ళే వారు మధ్యాహ్నం 2 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు బిఆర్టీఎస్ రోడ్డు,రామవరప్పాడు రింగ్,ఇన్నర్ రింగ్ రోడ్ ఫ్లై ఓవర్ మీదుగా వెళ్ళాలని పేర్కొన్నారు. మధ్యాహ్నం 2 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు నున్న,నూజివీడు వైపు నుండి కండ్రిక జంక్షన్ మీదుగా నగరంలోకి వచ్చే వాహనాలను కండ్రిక జంక్షన్ వద్ద నుండి మళ్ళించి,ఇన్నర్ రింగ్ రోడ్,రామవరప్పాడు రింగ్ మీదుగా నగరం లోకి వెళ్ళాలని తెలిపారు. పైపుల రోడ్,పాయకాపురం మీదుగా ఒన్‌టౌన్ వెళ్ళే వారు వైవిరావు ఎస్టేట్,సివిఆర్ ఫ్లై ఓవర్,మిల్క్ ప్రాజెక్ట్ మీదుగా వెళ్ళాలని తెలిపారు. పార్కింగ్ ప్రదేశాలు: ఇబ్రహీంపట్నం వనుండి కార్యకర్తలను తీసుకొని వచ్చే బస్సు లు,లారీలు గొల్లపూడి వై జంక్షన్ నుండి గొల్లపూడి బైపాస -సివిఆర్ ఫ్లై ఓవర్-వైవిరావు ఎస్టేట్-పైపుల రోడ్ నుండి వాంబే కాలని ఎక్సెల్ ప్లాంట్ రోడ్డులో పార్క్ చేయాలన్నారు.



# రాష్ట్రంలో రూ.645 కోట్లతో మంచినీటి పథకాలు

## జగనన్న లేఅవుట్‌లలో మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు - మరో 7 జిల్లాల్లో మంచినీటి పథకాల స్థాయి పెంపుకు నిర్ణయం - టెండర్లు ఆహ్వానించిన ఆర్‌డబ్ల్యుఎస్

**రాజంపేట అర్బన్, అక్టోబరు 13 ప్రభాతవార్త:** జలజీవన్ మిషన్(జెఎల్ఎం) నిధులతో రాష్ట్రంలో కొత్తగా నిర్మాణంలో ఉన్న జగనన్న లేఅవుట్‌లలో శాశ్వత ప్రాతిపదికన మంచినీటి పథకాలు ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. అలాగే మరో 7 జిల్లాల్లో మంచినీటి పథకాల స్థాయి పెంచేందుకు కూడ చర్యలు చేపట్టింది. ఇందుకుగాను 645 కోట్ల వ్యయంతో పనులు చేపట్టేందుకు అంచనాలు సిద్ధం చేసింది. అంతేగాకుండా ఆర్‌డబ్ల్యుఎస్ చీఫ్ ఇంజనీర్ ఈ పనులు చేపట్టేందుకు టెండర్లను కూడ ఆహ్వానించారు. టెండర్ల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా జగనన్న లేఅవుట్‌లలో నీటిసౌకర్యం పూర్తి కాకపోవడంతో పనులు ముందుకు సాగడంలేదు. చాలాచోట్ల నిధుల కొరతతో పనులు నిలిపివేశారు. ఫలితంగా లేఅవుట్‌లలో లబ్దిదారులు ఇళ్ల నిర్మాణం పనులను కూడ నిలిపివేశారు. దీంతో కేంద్ర ప్రభుత్వ పథకమైన జెఎల్ఎం ద్వారా 252 కోట్ల వ్యయంతో జగనన్న లేవుట్‌లలో శాశ్వత ప్రాతిపదికన మంచినీటి పథకాల ఏర్పాటుకు టెండర్లను పిలిచారు. ఈనెల 28 లోగా టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ చీఫ్ ఇంజనీర్ టెండరు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మండల స్థాయిలో ప్యాకేజిలు ఏర్పాటు చేశారు. మండలాల వారిగా ప్యాకేజిలకు టెండర్లు ఆహ్వానించారు. రివర్స్ టెండరు పద్ధతిలో టెండర్ల ప్రక్రియ జరుగుతోంది. ప్రస్తుతం చీఫ్ ఇంజనీర్ పిలిచిన టెండరు నోటీసు ప్రకారం 57 ప్యాకేజిలకు టెండర్లు పిలిచారు. అలాగే జెఎల్ఎం పథకం ద్వారానే శ్రీకాకుళం, అనకాపల్లె, గుంటూరు, పల్నాడు, బాపట్ల, అన్నమయ్య జిల్లాల్లో మంచినీటి పథకాల స్థాయి పెంపు(ఎఫ్‌హెచ్‌టిసి)కు 393 కోట్ల వ్యయంతో మండలాలవారిగా ప్యాకేజిలకు టెండర్లు పిలిచారు. ఈ టెడర్ల ప్రక్రియకు కూడ ఈనెల 28లోగా పూర్తి కానుంది. టెండర్ల ప్రక్రియ సకాలంలో పూర్తి చేస్తే కనీసం వచ్చే నెలాఖరు నాటికైనా పనులు ప్రారంభించేందుకు అవకాశం ఉంటుంది.



# గవర్నర్‌తో భేటీ అయిన బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ విన్ ఓవెన్

**విజయవాడ,అక్టోబరు 13,ప్రభాతవార్త ప్రతినిధి:**ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌తో బ్రిటిష్ డిప్యూటీ హై కమీషనర్ విన్ ఓవెన్ భేటీ అయ్యారు. గురువారం విజయవాడ రాజ్‌భవన్‌కు చేరుకున్న డిప్యూటీ హై కమీషనర్ బృందానికి గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోడియా స్వాగతం పలికారు. దర్బార్ హాలు వేదికగా రాష్ట్ర గవర్నర్,బ్రిటిష్ డిప్యూటీ హై కమీషనర్‌ల నడుమ అరగంటకు పైగా జరిగిన సమావేశంలో విభిన్న అంశాలు చర్చకు వచ్చాయి. ఇరు దేశాల మధ్య సంబంధాలు,విభిన్న అంశాలలో అమలవుతున్న సంయుక్త ప్రాజెక్టుతలపై వీరు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రత్యేకించి రాష్ట్రంలో విద్యారంగం అభివృద్ధి ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్న విధానం బాగుందని బ్రిటిష్ డిప్యూటీ హై కమీషనర్ గారెత్ విన్ ఓవెన్ ఈ సందర్భంగా ప్రశంసించారు. రాష్ట్రంల ఓని జాతీయ స్థాయి సంస్థలు,వాటి ఉన్నతిని గురించి మాట్లాడుతూ శ్రీహరికోట అంతరిక్ష కేం ద్రం నుండి విదేశాలకు చెందిన ఉపగ్రహాలను సైతం ప్రయోగిస్తున్న తీరును గవర్నర్ హరిచందన్ వివరించారు. కార్యక్రమంలో రాజ్‌భవన్ సంయుక్త కార్యదర్శి సూర్యప్రకాష్,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రుషికొండ తవ్వకాల విషయంలో ప్రభుత్వంపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖపట్టణంలోని రుషికొండ తవ్వకాల విషయంలో ఏపీ రాష్ట్ర ప్రభుత్వంపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.తవ్వకాలపై కేంద్ర అటవీశాఖా కమిటీ వేస్తామంటే ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించింది.ఈ విషయంలో ఏదో దాస్తున్నారని న్యాయస్ధానం అభిప్రాయపడింది.రుషికొండ తవ్వకాలపై తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యుడు వెలగపూడి రామకృష్ణబాబుతో పాటు పలువురు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసారు.వీటన్నింటిపై విచారణను నిర్వహిస్తున్న ఏపీ హైకోర్టు గురువారం విచారణ నిర్వహించింది.రుషికొండపై 9.88 ఎకరాలకు అనుమతిస్తే 20 ఎకరాల్లో తవ్వకాలు జరిపారంటూ పిటిషనర్ల తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు.ఈ తవ్వకాలకు సంబంధించిన గూగుల్ మ్యాప్‌ను ఆయన హైకోర్టుకు సమర్పించారు.ప్రభుత్వ పక్ష న్యాయవాది నిరంజన్‌రెడ్డి తన వాదనల వినిపిస్తూ అనుమతి ఉన్నంత మేరకే ప్రభుత్వం తవ్వకాలు చేస్తున్నట్లు చెప్పారు.దీనిపై స్పందించిన న్యాయమూర్తి మరైతే ఫోటోలు అబద్దాలు చెబుతాయా? అని ప్రశ్నించారు.తమకు కొంత సమయం కావాలని దీనిపై అఫిడవిట్ దాఖలు చేస్తామని ప్రభుత్వ న్యాయవాది కోర్టును అభ్యర్ధించారు.ఈ సందర్భంలోనే హైకోర్టు న్యాయమూర్తి రుషికొండ తవ్వకాల విషయంలో ప్రభుత్వం ఏదో దాస్తున్నట్లు అనిపిస్తోందన్నారు. అన్ని వివరాలు కోర్టుకు తెలియజెస్తామని ప్రభుత్వ న్యాయవాది స్పష్టం చేసారు.దీంతో కేసు తదుపరి విచారణను న్యాయమూర్తి నవంబర్3కి వాయిదా వేస్తూ ఆదేశాలు జారీ చేసారు.




# వామపక్ష, ప్రజాతంత్ర లౌకిక శక్తులు ఏకం కావాలి

## సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** దేశాన్ని అధోగతి పాల్జేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని ఓడించడమే లక్ష్యంగా వామపక్ష ప్రజాతంత్ర పార్టీలు,లౌకిక శక్తులు ఐక్యం కావాలని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా కోరారు. ఈ నెల 14 నుండి విజయవాడలో జరుగనున్న సిపిఐ అఃల భారత మహాసభలో పాల్గొనడానికి ఆయన నగరానికి వచ్చారు. ఈ సందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిజెపిని గద్దె దించడంలో ప్రాంతీయ పార్టీలు ప్రదాన భూమిక పోషించాలన్నారు. దేశ రాజకీయాలను మార్చడం,బిజెపికి ప్రత్యామ్నాయం చూపడమే ప్రధాన అజెండాగా మహా సభలో చర్చించనున్నట్లు పేర్కొన్నారు. మహాసభలకు దేశ,విదేశీ త్రపినిధులతో పాటు వామపక్ష పార్టీల నేతలను ఆహ్వానిస్తున్నామన్నారు. మహాసభ విజయవంతానికి పార్టీ జాతీయ కార్యదర్శి,ఆహ్వాన సంఘ అధ్యక్షులు డాక్టర్ కె.నారాయణ,పార్టీ కార్యదర్శి ఆహ్వాన సంఘ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ నేతృత్వంలో విశేష కృషి చేశారని,కార్యకర్తలు అహర్నిశలూ పనిచేస్తున్నారని అభినందించారు. సిపిఐ 1925లో ఏర్పడిందాని, అప్పటి నుండి 97 సంవత్సరాలుగా లౌకిక వాదం,సమాఖ్య వ్యవస్థ,రాజ్యాంగ పరిరక్షణ నినాదంతో ప్రజల తరపున రాజీ లేని పోరాటాలను నిర్వహిస్తోందన్నారు. మోడీ దేశాన్ని విచ్ఛిన్నం చేస్తూ, బహుళజాతి కంపెనీలకు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందన్నారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తోందన్నారు. పలు రాష్ట్రాలల్లో ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్నాయని, కొన్ని పార్టీలు బిజెపికి మద్దతిస్తున్నాయని పేర్కొంటూ ఆ పార్టీలు తమ వైఖరిచిని పునరాలోచించుకోవాలని కోరారు. అన్ని ప్రాంతీయ పార్టీలు ఏకతాటిపైకి వచ్చి బిజెపిని గద్దె దించడంలో బాగస్వాములు కావాలన్నారు. కొత్తగా పార్టీలు పెట్టుకునే హక్కు అందరికీ ఉందని, భారతీయ రాష్ట్ర సమితి పార్టీ విధి విధానాలను పరిశీలిస్తున్నామని ఒక ప్రశ్నకు జవాబుగా చెప్పారు.జాతీయ మహాసభల్లో పాల్గొనేందుకు 17 దేశాల నుండి ప్రతినిధులు వస్తున్నారని, జాతీయ కార్యదరవ్శ వర్గ సభ్యులు పల్లవ్‌సేన్ గుప్తా తెలిపారు. రష్యా,చైనా, బంగ్లాదేశ్,క్యూబా,గ్రీస్,ఫ్రాన్స్ ,టర్కీ,పోర్చుగీస్,నేపాల్,బ్రిటన్ తదితర దేశాల ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు.జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు అతుల్‌కుమార్ అంజన్ మాట్లాడుతూ ఈ మహాసభలో పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేయడంతో పాటు భవిష్యత్తు పోరాటాలను రూపొందించుకుంటామన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ,రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

# టిడిపి రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ నరేంద్ర జిజిహెచ్‌కు తరలింపు

**గుంటూరు లీగల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** గన్నవరం ఎయిర్‌పోర్టులో బంగారం స్మగ్లింగ్ జరిగిందన్న అంశంపై సోషల్ మీడియాలో వచ్చిన పోస్టుపై సిఐడి పోలీసులు 3వ నిందితుడిగా నమోదుచేసి బుధవారం రాత్రి అరెస్టుచేసిన తెలుగుదేశంపార్టీ రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ దారపనేని నరేంద్రను గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించాలని గుంటూరు 6వ మున్సిఫ్ మెజిస్ట్రేట్,సిఐడి కేసులు విచారించే ప్రత్యేక న్యాయసా ్ధనం న్యాయాధికారి కొల్లి శృతవింద గురువారం రాత్రి ఆదేశించారు.నరేంద్ర ప్రభుత్వ వ్యతిరేకమైన పోస్టులు చేశారంటూ జర్నలిస్టు అంకబాబు ఒకటవ నిందితుడిగా ఉన్న ఈ కేసులో నరేంద్రను ఎఫ్ఐఆర్‌లో 3వ నిందితుడిగా చేర్చి పోలీసులు అరెస్టు చూపించారు.ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం 6గంటల ప్రాంతల్లో మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచేందుకు కోర్టుకు తీసుకురాగా అప్పటికే ఆమె ఇంటికి వెళ్ళిపోవడంతో మెజిస్ట్రేట్ ఇంటిలో నరేంద్రను హాజరు పరిచారు.మెజిస్ట్రేట్‌కు నరేంద్ర తన వాగ్మూలంలో సిఐడి పోలీసులు తనను తీవ్రంగా హింసించారని దుస్తులు తొలగించి కాళ్ళు చాపించి మర్మాయవాలపై వికృత చర్యలు చేపట్టారని కాసేపటికి నడిపించి ఆయింట్‌మెంట్ రాశారని గోడకుర్చి, గుంజీళ్ళు తీయించారని వాగూ ్మలం ఇచ్చారు.రా త్రి 11.30గంటల నుంచి ఉదయం 5గంటల వరకు తనను చిత్రహింసలకు గురిచేశారని మెజిస్ట్రేట్‌కు వివరించారు.అనంతరం ఈ కేసులో సిఐడి పోలీసుల తరపున వాదనలు వినిపించేందుకు హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లు ప్రయత్నిస్తుండగా డిఫెన్స్ న్యాయవాదులు వ్యతిరేకించారు.గుంటూరు కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాత్రమే వాదనలు వినిపించాలని పిపికి హైకోర్టు న్యాయవాదులు సహకరించవచ్చని న్యాయమూర్తి పేర్కొనడంతో ఆ వివాదం సద్దుమణిగింది.అనంతరం నరేంద్ర తరపున డిఫెన్స్ న్యాయవాదులు దొద్దాల కోటేశ్వరరావు, హైకోర్టు న్యాయవాదులు ఎం లక్ష్మీనారాయణ, కె.కృష్ణారెడ్డి,చుక్కపల్లి రమేష్,సరిపూడి నాగేశ్వరరావు,ఎస్.ఆర్.రాజీవ్ ఆనంద్,మాగులూరి హరిబాబు,కట్టా కాళిదాసు, కొప్పాకుల నారాయణ తదితరులు నరేంద్ర తరుపున వాదనలు వినిపించారు.అరెస్టుల విషయంలో సిఐడి పోలీసులు ఉన్నతస్థాయి కోర్టుల మార్గదర్శకాలను పట్టించుకోవడం లేదని ఎఫ్ఐఆర్‌లో తొలుత పేరు లేకపోయినప్పటికీ తర్వాత అదనంగా నమోదు అన్యాయంగా చేశారని వాదించారు.చిత్రహింసలకు గురిచేసేందుకు ఇటువంటి కేసులు పెడుతున్నారని అన్ని సెక్షన్లలో కూడా బెయిల్ ఇచ్చే అవకాశం ఉన్నప్పటికి హింసే లక్ష్యంగా సిఐడి పోలీసులు పెట్టుకున్నారని న్యాయవాదులు వాదించారు.వాదనలు అనంతరం నరేంద్రకు కలిగిన గాయాలపై గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందించి నివేదిక తెప్పించాలని న్యాయాధికారి శృతవింద ఆదేశించారు.



న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచేందుకు తీసుకొచ్చిన నరేంద్ర

# జగ్గయ్యపేట మున్సిపల్‌పట్టణంలో శిలాఫలకాల కూల్చివేత రచ్చ

**జగ్గయ్యపేట, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్‌పట్టణంలో ప్రభుత్వవైద్యశాల ప్రహరిగోడ వద్ద గతంలో తెలుగుదేశం ప్రభుత్వహయాంలో కృష్ణాజలాల ప్రాజెక్టు సంబంధించిన శిలాఫలకాలను ధ్వంసం చేసిన సంఘటనలో అధికారపార్టీ వారి అకృత్యాలకు అధికారులు కూడా వంతపాడు తున్నారంటూ టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో టిడిపి కౌన్సిలర్లు, పార్టీ నాయకులు ఆందోళన నిర్వహించారు. గురువారం సాయంత్రం నిముషాల వ్యవధిలోనే పెద్ద సంఖ్యలో టిడిపి కార్యకర్తలు అక్కడికి చేరుకుని నిరసన వ్యక్తంచేస్తుండటంతో సిఐ నాగమురళి, పట్టణ ఎస్ఐ బివి రమణ, మున్సిపల్ కమిషనర్ రాంభూపాలరెడ్డి వచ్చి రాజగోపాల్‌తో చర్చించారు. శిలాఫలకాల కూల్చివేతపై పోలీసులు కేసు నమోదుచేసినా ఇంత వరకు ఎలాంటి పురోగతి లేదని, తాము ఏర్పాటుచేసిన శిలాఫలకాలను ఎవరు తొలగించారంటూ రాజగోపాల్ ప్రశ్నించారు. శిలాఫలకాలను తొలగించేందుకు ఎవరికి అనుమతి ఇచ్చారో వివరాలు ఇవ్వాలని కమిషనర్ రాంభూపాలరెడ్డిని అడిగారు. శిధిలాలను మున్సిపాల్టీ ద్వారా తొలగించటం జరిగిందని కమిషనర్ సమాధానం చెప్పటంతో ఆందోళన సద్దుమణిగింది. కాగా శిలా ఫలకాల కూల్చివేత అంతా టిడిపి, వైఎస్ఆర్‌సిపిలు ఉద్దేశ్య పూర్వకంగా రచ్చ చేసినట్లు ప్రజలు భావిస్తు న్నారు. ప్రశాంత వాతావరణానికి భంగం కలిగిస్తూ టిడిపి శిలాఫలకాలు పగులగొట్టి తొలగించటం, తిరిగి టిడిపి వారు సరిచేసుకున్న వాటిని తీసివేయటం, అధికారికంగా శిలాఫలకాలను తిరిగి ఏర్పాటుచేయిస్తున్నట్లు ప్రతిపక్షానికి సమాచారం చేరవేయకుండా అధికారులు వ్యవహరించటం వంటి అంశాలు అహంకారాలకు ఆజ్యంపోసినట్లుగా రూపాంతరం చెందినట్లు పట్టణంలో చర్చజరుగుతోంది.



ఎన్టీఆర్ విగ్రహ కూడలిలో ఆందోళనచేస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్, టిడిపి కౌన్సిలర్లు, పార్టీ నాయకులు.

## రాజాసింగ్‌లో ప్రవహించేది కాషాయ రక్తమే ఉషాబాయి

**హైదరాబాద్, అక్టోబరు 13,ప్రభాతవార్త:** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌లో ప్రవహించేది కాషాయ రక్తమేనని ఆయన సతీమణి ఉషాబాయి అన్నారు. ఈమేరకు గురువారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేశారు. హిందూ ధర్మం కోసం ఎన్ని కష్టాలనైనా ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉన్నారని తెలిపారు. తమకు అండగా ఉన్న పార్టీలకు కార్యకర్తలకు, అభిమానులకు ధన్యవాదాలు తెలియజేశారు. దేశం కోసం ధర్మకం కోసం నిరంతరం పనిచేసే రాజాసింగ్ ..అదే ధర్మం కోసం జైల్లో ఉన్న సంగతి మీకు తెలిసిందే. ఈసమయంలో హిందూ సమాజం, బిజెపి కార్యకర్తలు, రాజాసింగ్ అభిమానులంతా మాకు అండగా ఉంటూ ధైర్యాన్ని ఇచ్చారు. రాజాసింగ్, ఆయన కుటుంబం అనాథకాదు. ఇంత పెద్ద హిందూ సమాజం మాకు అండగా ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో రాజాసింగ్ పేరు చెప్పుకుంటూ కొందరు కుట్రలు చేస్తూ సొంత రాజకీయ లబ్ది కోసం ఆయన్ను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. హిందుత్వం పేరుతో కుట్రలు చేస్తు న్నారు. ఇలాంటి వారిపట్ల పార్టీ కార్యకర్తలు, రాజాసింగ్ అభిమానులు జాగ్రత్తగా ఉండాలి. రాజాసింగ్ ధర్మంకోసం ఎన్నిరోజులైనా జైల్లో ఉండేందుకు సిద్దంగా ఉన్నారు. ఆయను జైళ్లు కొత్తకాదు. రాజాసింగ్ క్రమశిక్షణ కలిగిన పార్టీ కార్యకర్త. ఆయన చేతిలో ఉండేది కమలం జెండానే. ప్రవహించేది కాషాయ రక్తమే.

## ఇప్పటి వరకూ 3,849.79 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** తెలంగాణలో జెన్‌కో పెద్ద ఎత్తున విద్యు త్‌ను ఉత్పత్తి చేస్తోంది. ఇటీవల కాలంలో రాష్ట్రంలో భారీగా వర్షాలు కురుస్తుం డడంతో రిజర్వాయర్లలో నీటి మట్టాలు కనీస నిల్వలు దాటి ఉన్నాయి. ఈ నేపధ్యం లో సాధ్యమైనంత ఎక్కువగా విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తోంది. ఇందులో భాగంగానే ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఈ నెల 10వ తేదీ వరకూ అంటే 6 నెలల 10 రోజులకు 3,849.79 మిలియన్ యూనిట్ల మేర విద్యుత్‌ను ఉత్పత్తి చేసింది.

# ఉత్తర హైదరాబాద్ కోసం ప్రాపర్టీ షో




**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** ఉత్తర హైదరాబాద్ కోసం దేశంలోనే రియల్ ఎస్టేట్ డెవలపర్లతో కూడిన అత్యున్నత సంస్థ కాన్ఫిడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) నప్రోపర్టీ షోను నిర్వహి స్తోంది. హైదరాబాద్ కోసం కొంపల్లిలోని ఆస్పియస్ కన్వెన్షన్ సెంటర్ వద్ద నవంబర్ 5, 6 తేదీల్లో ఈ హైదరాబాద్ ప్రోపర్టీ షోను నిర్వహిస్తున్నట్లు క్రెడాయ్ హైదరాబాద్ నాయకత్వ బృందం అధ్యక్షులు పి రామకృష్ణారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ తెలివైన, చురుకైన పరిపాలన కారణంగా హైదరాబాద్ నగర వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి, పరిశ్రమల అభివృద్ధి చెందుతున్న కారణంగా గృహ, వాణిజ్య రియల్ ఎస్టేట్‌కు డిమాండ్ గణనీయంగా పెరిగిందన్నారు. ఉత్తర హైదరాబాద్‌పై దృష్టి సారించి నిర్వహిస్తోన్న మొట్టమొదటి ప్రోపర్టీ షో ఇదని చెప్పారు. ఈ ప్రోపర్టీ షోలో అత్యుత్తమ ప్రాజెక్టులు ఉంటాయని, వీటిలో అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లు, విల్లాలు, ఫ్లాట్స్, కమర్షియల ప్రాంగణాలు ఉంటాయని తెలిపారు. బాలానగర్, కొంపల్లి, షామీర్‌పేట్, అల్వాల్, మేడ్చల్, పటాన్‌చెర్వు తదితర ప్రాంతాల్లోని ప్రోపర్టీలు అన్నింటినీ ఒకే గూటి కింద కనపించనున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పుడు గ్రిడ్ పాలసీని విడుదల చేసిందని, తద్వారా నగరమంతా వృద్ధికి భరోసా అందిస్తోందన్నారు. ఫలితంగా ఎన్నో కంపెనీలు తమ యూనిట్లను పారిశ్రామిక పార్కుల్లో పెడుతున్నాయని చెప్పారు.

టీఎస్ ఐపాస్ కింద పరిశ్రమలకు, టీఎస్ బీ పాస్ కింద ప్రాజెక్టులకు వేగవంతమైన అనుమతుల యంత్రాంగం ఉండడం వల్ల వృద్ధికి తగిన ప్రోత్సా హంతోపాటు, ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయని వివరించారు. జనరల్ సెక్రటరీ వి రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ పరిశ్రమలు, ఐటీ, మెడికల్, వేర్ హౌసింగ్ తదితర పరిశ్రమల కోసం ప్రభుత్వం ప్రత్యేక జోన్లగా అభివృద్ధి చేస్తోందన్నారు. ఇది ప్రతిభావంతులను ఆకర్షించడంతోపాటు, హైదరా బాద్‌లో రియల్ ఎస్టేట్ రంగానికి డిమాండ్‌ను పెంచుతోందని తెలిపారు. ఈ కారణంగానే నార్త్ హైదరాబాద్ ప్రోపర్టీ షోకు ప్రణాళిక చేసినట్లు వెల్లడించారు. ఇక్కడ ధరలు అందుబాటులోనే ఉన్నాయని, గృహ కొనుగోలుదారులు అతి తక్కువ ధరల ప్రయోజనం పొందవచ్చన్నారు.

# పోలీసుస్టేషన్‌కు చేరిన దేవస్థాన స్థల వివాదం నెల్లూరులో రాజకీయ దుమారం

**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు నగరం మినీ బైపాస్ డంరో షోరూమ్ పక్కన వేణుగోపాలస్వామి దేవస్థానానికి సంబంధించిన స్థలంలో ఓ గిరిజన కుటుంబం గుడిసెతో, చిన్నపాటి పట్టలు కట్టుకొని గత నాలుగేళ్లుగా దోసె, పాయ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వేణుగోపాలస్వామి దేవస్థాన సిబ్బంది వెళ్లినప్పుడు దేవాలయానికి కూడా విరాళాలు ఇస్తున్నట్లు సమాచారం. ఏమైందో ఏమో గాని వేణుగోపాలస్వామి దేవస్థానం అధికారులు, సిబ్బంది రాత్రి దోసెలు పోసుకుంటున్న ప్రాంతంలో ఆ మహిళ చిన్నపాటి గుడిసె పైన పట్టా కట్టిన నిర్మాణాన్ని కూలదోయడంతో గురువారం తారాస్థాయికి చేరిన వివాదం నాలుగవ పట్టణ పోలీసుస్టేషన్‌కు చేరింది. దీంతో బాధిత మహిళ తనకు అన్యాయం జరిగిందని దేవస్థాన సిబ్బంది, చైర్మన్‌పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారు. అప్పటి నుంచి ఈ వివాదం రాజకీయ మలుపు తిప్పుకుందది. నాలుగవ పట్టణ సీఐ గిరిజన మహిళ ఇచ్చిన ఫిర్యాదును పరిశీలించి దేవస్థానం చైర్మన్, సిబ్బంది, రాజును విచారణ కోసం పిలిచారు. దీంతో వెంకటగిరి ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఆనం రామనారాయణంరెడ్డి సాయంత్రమే నాలుగో పట్టణ పోలీసు స్టేషన్‌కు వచ్చి వేణుగోపాలస్వామి దేవస్థానం చైర్మన్ మజ్జిగ చంద్రమౌళిరెడ్డి, సిబ్బంది రాజును పిలిపించడంపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అది ముమ్మాటికి దేవస్థానం స్థలమని ఆక్రమణలు తొలగిస్తే ఏమైనా నేరమా, దీనికే విచారణకు ఎలా పిలిపిస్తారు అంటూ పోలీసులను ప్రశ్నించారు. అనంతరం ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ఆలయ భూములను కాపాడాలని చూస్తే తిరిగి అక్రమ కేసులు పెడతారని ఆరోపించారు. ఆ కేసులకు పోలీసులు వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. కేసులు నమోదు చేసేలా కొందరు నెల్లూరు నగరంలోని పెద్దలు పోలీసులపై ఒత్తిడి తెస్తున్నారని తెలిపారు. ఆలయ చైర్మన్ చంద్రమౌళిరెడ్డి, ఆలయ ఉద్యోగి రాజుని అక్రమంగా స్టేషన్‌కు పిలిపించారని నేను స్వయంగా డిఐజికి, ఎస్పీకి తెలియజేస్తే వారు నాకు కాల్ చేసి పంపించారని చెప్పారన్నారు. అక్కడే ఉన్న నాలుగో పట్టణ పోలీసుస్టేషన్ సిబ్బంది చైర్మన్‌ను, సిబ్బందిని పంపలేదు. రాష్ట్ర, జిల్లా ఉన్నతాధికారులకు కూడా అబద్దాలు చెప్పారన్నారని పేర్కొన్నారు.

ఎట్టకేలకు పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలతో వారిని స్టేషన్ నుంచి విడిపించుకుని తీసుకెళ్లారు. అన్న వివేకానందరెడ్డి తప్ప మా కుటుంబమంతా ఉన్నామని, నెల్లూరు నగరంలో ఎవ్వరికీ ఏమి జరగకుండా చూసుకకుంటామని నగర ప్రజలకు హామీ ఇచ్చారు.



పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్పీతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనం

# మోనోక్రోటోఫాస్‌పై నిషేధం

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వరా పెస్టిసైడ్స్ అండ్ ఇన్‌సెక్టిసైడ్స్ వారి మోనోక్రోటోఫాస్ క్రిమిసంహారిక పురుగు మందుపై నిషేధం విధిస్తూ తెలంగాణ వ్యవసాయ శాఖ నిర్ణయించింది. ఈ మేరకు గురువారం ఒక ప్రకటనలో వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ వీటి వివరాలను తెలిపారు. వెంకటేశ్వరా పెస్టిసైడ్స్‌కు చెందిన బ్యాచ్ నెంబరు ఎం-009 కలిగిన క్రిమిసంహారిక పురుగు మందు మోనోక్రోటోఫాస్ నాసిరకం కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. వరంగల్‌లోని పురుగు మందుల పరీక్షా కేంద్రంలో ఈ బ్యాచ్ నెంబరు కలిగిన మోనోక్రోటోఫాస్‌ను పరీక్షించగా ఇందులో నాసిరకంగా తేలిందని చెప్పారు. ఈ బ్యాచ్ నెంబరు కలిగిన మోనోక్రోటోఫాస్ పురుగు మందును అమ్మడం, నిల్వ చేయడం, వినియోగించడాన్ని నిషేధించామని, ఈ విషయాన్ని రైతులు దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు.

# షూటింగ్ సిద్ధమవుతున్న సూపర్‌స్టార్...



సూపర్‌స్టార్ మహేష్‌బాబు తన కొత్త చిత్రం ఎస్‌ఎస్‌ఎంబి 28 షూటింగ్ నుంచి కొంత విరామం తీసుకున్న సంగతి తెలిసిందే. ఆయన మాతృమూర్తి మరణంతో షూటింగ్‌కు గ్యాప్ వచ్చింది. ఇపుడు తాజా సమాచారం ప్రకారం రానున్న వారం నుంచి సూపర్‌స్టార్ ఈసినిమాసెట్స్‌లోకి అడుగుపెట్టనున్నారని తెలిసింది.. ఈ తాజా షెడ్యూల్‌లో కుటుంబ సన్నివేశాలను చిత్రీకరించ నున్నారు.. అయతే ఈచిత్రానికి సంబంధించిన టైటిల్‌నుత్వరలోనే రివీల్ చేసే అవకాశం ఉందని తెలిసింది. ఈచిత్రంలో పూజాహెగ్డే హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈ షెడ్యూల్‌లో పూజాకూడ జాయిన్ అయ్యే అవకాశాలున్నాయని సమాచారం.. త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్నన ఈచిత్రంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.. మహేష్-త్రివిక్రమ్ కాంబినేషన్ కావటం తో ఈచిత్రంపై అంచనాలు నెలకొన్నాయ.. హారిక అండ్ హాసినిఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈచిత్రానికి మ్యూజికల్ సెన్సేషన్ థమన్ సంగీతం అందిస్తున్నారు

# 'ఇండియన్ ఆఫ్ ది ఇయర్' పురస్కారం




దక్షిణాది స్టార్ హీరో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తాజాగా వరుసగా అల వైకుంఠపురములో, పుష్ప ది రైజ్ మూవీస్‌తో హీరోగా భారీ సక్సెస్‌ను అందుకున్నారు. అంతేకాదు నటుడిగా దేశవ్యాప్తంగా ఆడియెన్స్ నుంచి మంచిక్రేజ్ సొంతం చేసుకున్నారు.ఇక పుష్ప మూవీలో పుష్పరాజ్ పాత్రలో తన సహజ నటనతోప్రేక్షకాభిమనుల మనసు దోచి నేషనల్ వైడ్ మరింతగా పాపులారిటీని సొంతం చేసుకున్న అల్లు అర్జున్, ఇప్పటికే ఈ పాత్ర ద్వారా సైమా, ఫిల్మ్‌ఫేర్ అవార్డులు సొంతం చేసుకున్నారు.. ఇయితే తాజాగా ప్రముఖ మీడియా సంస్థ తరపున ఎంటర్‌టైన్‌మెంట్ జ్యూరీ కేటగిరీలో ఇండియా ఆఫ్ ది ఇయర్ 2022ను అవార్డు సొంతం చేసుకున్నారు.. కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ ఈ అవార్డును బన్నీకి మంగళవారంమే అందించారు. కాగా ఈ అవార్డును కోవిడ్ మహమ్మారిపై పోరాటం చేసిన వారియర్స్‌కు ఈచిత్రాన్ని అంకితం చేస్తున్నట్టు అల్లు అర్జున్‌పేర్కొన్నారు.

# 'గాడ్ ఫాదర్'కు అద్భుతమైన కలెక్షన్లు: నిర్మాత ఎన్వీ ప్రసాద్



ఇండియన్ చిత్ర పరిశ్రమలో ఇద్దరు మెగాస్టార్లు చిరంజీవి, సల్మాన్‌ఖాన్ కలిసి నటించి చిత్రం గాడ్ ఫాదర్.. మోహన్ రాజా దర్శకత్వం వహించారు.. తమన్ సంగీతం అందించారు. కొణిదెల సురేఖ సమర్పణలో కొణిదెల ప్రొడక్షన్స్, సూపర్‌గుడ్ ఫిల్స్ బ్యానర్‌పై అర్‌బిచౌదరి, ఎన్వీ ప్రసాద్ ఈచిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మించారు.. ఈనెల 5న విడుదలైన ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుంది.. ఈనేపథ్యంలో నిర్మాత ఎన్వీ ప్రసాద్ మీడియాతో మాట్లాడారు.

**ఈచిత్రం కలెక్షన్లు ఎలా ఉన్నాయి?**

ప్రేక్షకుల నుంచిట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది.. అన్ని చోట్ల అద్భుతమైన కలెక్షన్లు ఉన్నాయి.. సినిమాను ఎవరికీ అమ్మలేదు.. మేం సొంతంగా విడుదల చేశాం.. రెవెన్యూ చాలాస్ట్రాంగ్‌గా ఉంది.

**కలెక్షన్స్‌లో ఇంత భారీ నెంబర్స్ ఊహించారా;?**

కలెక్షన్స్ మేం ఊహించిన దానికంటే అద్భుతంగా ఉన్నాయి.. లూసీఫర్‌ను అందరూ చూశారు.. ఆసినిమాను రీమేక్ చేయటం ఒక సాహసం.. అలాంటి సినిమాని మార్పులు చేసి విజయం సాధించటం మామూలు విషయం కాదు.. ఓవర్సీస్‌తోపాటు హిందీ కలెక్షన్లు కూడ బలంగా ఉన్నాయి.. హిందీతో మొదటివారం పదికోట్లు రెవెన్యూ కలెక్ట్ చేయటం చిన్న విషయం కాదు.. తమిళనాడులో పొన్నియన్ సెల్వన్ అద్భుతంగా ఆడుతోంది.. అది వారి కల్చర్ మూవీకి గౌరవం ఇచ్చి అక్కడ గాడ్ ఫాదర్ రిలీజ్‌ను అపుకున్నాం.. అక్టోబర్ 14న గాడ్ ఫాదర్‌ను తమిళనాడులోరిలీజ్ చేస్తున్నాం.

**ఈచిత్రం విజయంపై చిరంజీవిని కలిసినపుడు ఏమన్నారు?**

సక్సెస్‌మీట్‌లో మేమందరం మాట్లాడాం.. సమిష్టి కృషితో సినిమా చేవాం.. చాలా సాహసతో కూడిన సినిమా ఇది.. ప్రేక్షకులకు కావాల్సిన వినోదం ఇచ్చాం... మేం ఊహించిన దానికంటే ఎక్కువ కలెక్షన్లు వస్తున్నాయి.. నిర్మాణ సంస్థగా చాలా ఆనందంగా ఉంది.. ఒక గొప్ప విజయం ఇచ్చిన తృప్తి మాలో ఉంది. గాడ్‌ఫాదర్ విజయం పట్ల మేం చాలా గర్వంగా ఫీలవుతున్నాం.. మా బ్యానర్‌కు మైల్‌స్టోన్ సినిమా.. ఇదే ఉత్తేజంతో రాబోయే రోజుల్లో మరిన్ని చిత్రాలు తీయటానికి ఆక్సిజన్‌లా పనిచేసింది.. యూనిట్ అంతా పడిన కష్టానికి తగినఫలితం ప్రేక్షకులు గొప్ప విజయం రూపంలోఇచ్చారు..

**చిరంజీవి సినిమాలంటే పాటలు, డ్యాన్సులు ఉంటాయి కదా..అవి లేకుండా మూవీ చేయటం రిస్క్ అన్పించలేదా?**

పాటలు, అద్భుతమైన డ్యాన్స్ అని తెలుగు సినిమాకు పరిచయం చేసింది చిరంజీవిగారు.. ఎంతోమంది అయన అడుగుజాడల్లో నడుస్తున్నారు..ఒక కొత్త తరహాలో చిరంజీవిగారిని చూపించాలని ఒక ఛేంజ్ ఓవర్ ఫిల్మ్‌చేశాం... దీనికి ప్రేక్షకులు ఆశీర్వదించారు.. .ఇది పెద్ద మార్పునకు సంకేతం..

**దర్శకుడు మోహన్‌రాజా గురించి?**

మోహన్‌రాజా చాలా హార్డ్ వర్క్ చేసి అద్భుతమైన మార్పులు చేశారు.. తమన్‌కూడ తన అద్భుతమైన సంగీతంతో సినిమాకు ఆరోప్రాణంగా నిలిచారు.

**టిక్కెట్ ధరలు పెంచకపోవటం కూడ కలిసొచ్చిందని భావిస్తున్నారా?**

టికెట్ ధరలు పెంచాలనే ఆలోచన మొదటి నుంచి లేదు.. మన సినిమాలకు మన ఆడియెన్స్‌కి ఈ రేట్లు సరిపోతాయి.. గాడ్ ఫాదర్ ఎగ్జిబిటర్లు ఇందరూ చాలా ఆనందంగా ఉన్నారు. కోవిడ్ నుంచి కూడ ఇండస్ట్రీ దాదాపు బయటపడింది.. ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని వారి అభిరుచికి తగిన కథలు ఎంపిక చేసుకోవాలి.

# మాల్దీవుల నుంచి రాక





రష్మిక మందన్న, విజయ్ దేవరకొండ చిన్నపటి వెకేషన్ కోసం మాల్దీవులకు వెళ్లారు.. కలిసి వెళ్లకపోయినా కలిసి వెకేషన్‌ను ఎంజాయ్ చేశారంటూవారిసోషల్ మీడియా పిక్స్ వెల్లడించాయి.. గత రాత్రి రష్మిక, విజయ్ దేవరకొండ సెలవుల నుంచి తిరిగి వస్తుండగా,ముంబై విమానాశ్రయం లో విడివిడిగా కన్పించారు.. రష్మిక తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా తన ట్రిప్ ముగిసింది అన్ని వెల్లడించటానికి ఒక ఫొటోను షేర్ చేయటం జరిగింది.. ఇక సినిమాలు విషయానికొస్తే విజయ్ దేవరకొండ రష్మిక మందన్నా వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉంది







# 'కింగ్' నూరవ చిత్రంపై ఆసక్తి

'కింగ్' అక్కినేని నాగార్జున ప్రస్తు తం బిగ్‌బాస్ 6 షూటింగ్‌లో ఉన్నారు. మరోవైపు ఆయన కొత్త చిత్రం ది ఘోస్ట్ ఇటీవలనే దసరా కానుకగా విడుదలైంది.. ఇపుడు ఆందరి చూపు నాగ్ చేయబోయే 100వ చిత్రంపై ఉంది. ఆయితే ఆయన ఇంకా ఏవిధమైన ప్రాజెక్టును ప్రకటించ లేదు.. పైగా దర్శకుని పేరుకూడ ప్రకటించ లేదు. కాగా ఈచిత్రానికి గాడ్ ఫాదర్ ఫేమ్ మోహన్‌రాజా దర్శకత్వం వహించనున్నట్టు తెలుస్తోంది.. అయితే 100వ చిత్రానికి నాగ్ అంతగా తొందర పడటం లేదని తెలుస్తోంది.. మంచి సబ్జెక్టు కోసం వెయిట్ చేసి సినిమాను సెట్స్‌మీదకు తీసుకెళ్లాలని అనుకుంటున్నారని తెలుస్తోంది..



## ఆస్థాయిని నేనేకాదు ఎవరూ అందుకోలేరు....

అతిలోకసుందరి దివంగత శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ తన తల్లి వారసత్వాన్ని కొనసాగిస్తుం దని, అభిమానులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు.. అప్పట్లో అమ్మ ఉన్నపుడు జాన్వీ తన తొలిసినిమా ప్రారంభమైంది.. అయితే జాన్వీ సినిమాను వెండి తెరపై చూడకముందే ఆమె తల్లి కన్నుమూశారు. జాన్వీ తొలి సినిమా ఒకింత నిరశ పరిచినా.. వరుసగా సినిమాలు చేస్తూ తల్లికి తగ్గ కూతురుగా అన్పించుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది.. కాగా అమ్మడు సోషల్‌మీడియాలో చాలా యాక్టివ్ అనే సంగతి తెలియంది కాదు.. నిత్యం షేర్ చేసే హాట్ ఫొటోలు, అవార్డుల వేడుకలకు హాజరయ్యే విధానంగా చూసి అంతా అవాక్కవుతున్నారు.. స్కిన్‌షో విషయంలో తమె హాలీవుడ్‌హీరోయిన్స్ రేంజ్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. అయితే తాజా ఇంటర్వ్యూలో జాన్వీ తన తల్లి గురించి ప్రస్తావించింది.. అంతేకాదు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది.. అమ్మస్టార్ డమ్‌ను ఎవరూ టచ్ చేయలేరు.. ఆమె స్టార్‌డమ్ దగ్గరికి నేను మాత్రమే కాదు ఎవరూ కూడ వెళ్లలేరు..అంటూ జాన్వీ తన తల్లిగొప్పతనం చెప్పింది..

# బన్నీపై ఆసక్తికర కామెంట్స్



అల్లు అర్జున్ తాజా బ్లాక్ బస్టర్ పుష్ప ఎంతటి ఘనవిజయం అందుకుందో తెలిసిందే.. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై రూపొందిన ఈచిత్రంలో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటించింది.. క్రియేటివ్ డైరక్టర్ సుకుమార్ దర్శకత్వంలో రూపొందింది. తాజాగా ఫిల్మ్‌ఫేర్ వేడుకల్లో ఈచిత్రం అవార్డుల పంటను దక్కించుకుంది.. కాగా బన్నీ చిత్రానికి అవార్డులతోపాటు బెస్ట్‌యాక్టర్‌గా ఎంపికైన బన్నీ పట్ల ప్రముఖ హీరోయిన్ మృణాల్ సింగ్ ఠాకూర్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ పెట్టారు.. హీరో అల్లు అర్జున్ పుష్ప రాజ్‌గా మూవీలో సూపర్‌గా పెర్ఫార్మ్ చేశారని, ఆయనకు అవార్డు రావటం ఎంతో ఆనందంగా ఉంద న్నారు.. తన స్టైల్‌లో తగ్గేదే..లే అంటూ ఖతర్నాక్‌గా సరదాగా తనఅభిప్రాయాన్ని వ్యక్తం చేశారామె.. మృణాల్ చేసిన కామెంట్స్ వీడియో అల్లు అర్జున్ అభిమాని ఒకరు సోషల్ మీడియా అకౌంట్స్‌తో పోస్ట్ చేశారు. ప్రస్తుతం నెట్‌లో వైరల్‌గా మారింది.

# పదేళ్లకు జనరేషన్ మారుతుంటుంది: అందుకే 'అడవి'ని రిలీజ్ చేస్తున్నాం

పదేళ్లకు ఒకసారి యూత్ జనరేషన్ మారుతూ ఉంటుందని, అందుకే రీ రిలీజ్ సినిమాలకు విశేషమైన స్పందన వస్తోందని ప్రముఖ దర్శక, నిర్మాత రాంగోపాల్‌వర్మ అన్నారు. గతంలోనితిన్, ప్రియాంక కొఠారి జంటగా రామ్‌గోపాల్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కిన అడవి సినిమాను విశాఖ టాకీస్ పతాకంపై నిర్మాత నట్టికుమార్ విడుదలచేసిన సంగతి విదితే.. మళ్లీ రీ రిలీజ్ సినిమాలు




ఊపందు కున్న తరుణంలో దాదాపు 12 ఏళ్ల తర్వాత ఆ సినిమా ను ఈనెల 14న రిలీజ్ చేస్తున్నారు.. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఆర్జీవి మాట్లా డుతూ, జనరేషన్ మారు తున్న ప్రతిసారి గతంలో వచ్చిన కొన్ని చక్కటి సినిమా లను చూడాలని మారుతున్న యువత కోరుకుంటోందన్నారు. అప్పట్లో ఎలా తీశారు. ఎందుకు తీశారు. ఇంకా టెక్నికల్‌గా ఇపుడు వచ్చిన అప్‌డేట్స్ వంటివి చూడాలని జనరేషన్ ఆశిస్తుంటుం దన్నారు. అడవి సినిమానే తీసుకుంటే ఫారెస్ట్ ఫొటోగ్రఫీ ,సాంగ్స్, సౌండ్, వంటివన్నీ సినిమాకు హైలెట్‌గా ఉంటాయన్నారు.. ఇక తాను గతంలో చేసిన పలు హిట్ చిత్రాలనుకూడ రీరిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నామని వర్మ తెలిపారు. రైట్స్ ఉన్న ఆయా సినిమాల నిర్మాతలతో సంప్రదించి కొన్ని సినిమాలను రీ రిలీజ్ చేయాలని అనుకుంటున్నానని అన్నారు.. నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ నట్టి కుమార్‌తో కలిసి కొన్ని సినిమాలను చేస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం తాను చేస్తున్న కొత్త సినిమాకు ఇంకా టైటిల్ నిర్ణయించ లేదని అన్నారు. అడవి చిత్ర నిర్మాత నట్టికుమార్ మాట్లాడుతూ, ఈచిత్రాన్ని దాదాపు 100 థియేటర్లలో విడుదల చేయనున్నామని తెలిపారు.

# ప్రాజెక్టు కె టైటిల్‌పై ఇంట్రెస్టింగ్ టాక్



పాన్‌ఇండియా స్టార్ హీరో ప్రభాస్ హీరోగా చేస్తున్న పలు భారీచిత్రాలు విషయం తెలిసిందే.వీటిల్లో పాన్ వరల్డ్‌స్థాయి సినిమా కూడ ఉంది.. అదే ప్రాజెక్టు కే... యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు నాగ అశ్విన్ ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. యూనిక్ సైన్స్‌ఫిక్షన్ , ఫాంటసీ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతోంది.. భారీ తారాగణం ఈచిత్రంలో కష్టపడి పనిచేస్తున్నా.. కాగా బిగ్‌బి అమితాబ్ బర్త్‌డే ప్రీలుక్ పోస్టర్‌లో కొంచెం కొత్త డిజైన్‌లో ప్రాజెక్ట్ కే అని కన్పించగా, సినిమా టైటిల్‌ఇక ఇదే కావచ్చుని అంతా ఫిక్స్ అవుతున్నారు.. అయితే అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.. పూర్తివివరాలు తెలియాలంటే కొద్దిరోజులు వెయిట్ చేయాల్సిందే మరి.

# ఓటిటిలో అనూహ్య స్పందన



యువనటుడు శ్రీవిష్ణు హీరోగా ప్రదీప్ వర్మ దర్శకత్వంలో బెక్కెం వేణుగోపాల్ ప్రతిష్టాత్మకంగా నిర్మించి తాజా చిత్రం అల్లూరి.. కయదు లోహర్ హీరోయిన్‌గా నటించింది.. ఈమూవీ ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయం అందుకుంది.. నీతినిజాయితీ గల పోలీస్ అదికారిగా ఈ సినిమాలో శ్రీవిష్ణు తన అద్భుత నటనతో అందరినీ ఆకట్టుకున్నారు. ఇటీవల ఈ సినిమా ప్రముఖ ఓటిటి మాధ్యమం ఆహా ద్వారా బుల్లితెర ఆడియెన్స్ ముందుకు వచ్చింది.. అయితే ఈ సినిమాకు ప్రస్తుతం ఓటిటి ఆడియెన్స్‌నుంచి భారీ స్పందన లభిస్తోంది.. ఈసినిమా ఇప్పటి వరకు 35 మిలియన్ నిమిషాల వ్యూస్‌ను అందుకుంది.. ఈ మేరకు ఆహా తన సోషల్ మీడియా అకౌంట్స్‌ద్వారా అధికారికంగా ప్రకటించింది.. ఈచిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందించారు.

# పెద్దలకు, ప్రేమికులకు అర్థమయ్యేలా..

శ్రీకాంత్ గుర్రం, బుజ్జి (హేమలతారెడ్డి) జంటగా రాబోతున్న చిత్రం 'నిన్ను చూస్తు'.. ఈచిత్రానికి కె.గోవర్ధనరావు దర్శకత్వం వహించారు.. వీరభద్ర క్రియేషన్స్ బ్యానర్‌లో నిర్మితమవుతున్న ఈచిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది.. ఈసందర్భంగా ఆడియోను ప్రముఖ సంగీత దర్శకుడు మణిశర్మ విడుదల చేశారు. ఈ పాటలకు మంచి స్పందన వస్తోంది. ఈచిత్రం ఈనెల చివరి వారంలో విడుదలకు సిద్ధమైందని నిర్మాత హేమలతారెడ్డి తెలిపారు. ఈచిత్రం ఆడియోను మణిశర్మగారు విడుదల చేయటం చాలా సంతోషంగా ఉందన్నారు.. కుటుంబంలో



ఎన్ని సమస్యలున్నా ప్రేమ ఎపుడూ ఓడిపోకూడదు అనే ఆలోచనతో పెద్దలకు ప్రేమికులకు అర్థమయ్యేలా ఈచిత్రం ఉంటుందన్నారు. సీనియర్ నటుడు సుమన్, సుహాసిన్, భానుచందర్, షాయాజీషిండే గార్ల సపోర్ట్ సినిమాకు ప్లస్ అయ్యిందన్నారు. దర్శకుడు చెప్పిన కథ నచ్చుటంతో ఈచిత్రాన్ని నిర్మించినట్టు తెలిపారు. ఇందులో రమణ్ రాథోడ్ అద్భుతమైన సంగీతం అందించార న్నారు. ఈనెల 21న ప్రసాద్ ల్యాబ్స్‌లో గ్రాండ్ ప్రీరిలీజ్ ఈవెంట్ జరుగుతుందని చివరి వారంలో విడుదల చేస్తామన్నారు..

# కళ్లు కళకళలాడాలంటే..




సరిపడినంత నిద్ర లేకపోవడం, థైరాయిడ్, ఉప్పు అధికంగా ఉన్న ఆహారపదార్థాలు ఎక్కువగా తీసుకోవడం, మొదలైన కారణాల వల్ల కళ్ల చుట్టూ వాపు, కళ్ల కింద నల్లటి వలయాలు, కళ్లు అలసిపోయినట్లుగా కనిపించడం.. వంటి సమస్యలు తలెత్తుతుంటాయి. మరి, ఈ సమస్యలకు చెక్ పెడుతూ సోగ కళ్లను సొంతం చేసుకోవాలంటే ఏం చేయాలో తెలుసుకుందాం..

**కీరాదోసతో కూల్‌గా..** ముందుగా కీరాదోసను పలుచని చక్రాల్లా కోసుకొని కాసేపు ఫ్రిజ్‌లో ఉంచాలి. తర్వాత వాటిని బయటకు తీసి కళ్ల మీద పెట్టుకొని పది నిమిషాలు రిలాక్స్ అయితే చాలు. కళ్ల చుట్టూ ఉన్న వాపు తగ్గి మొము కాంతులీనుతుంది. కీరాదోసకు బదులుగా యాపిల్‌ను కూడా ఉపయోగించవచ్చు. ఫ్రిజ్‌లో భద్రపరచిన యాపిల్ తీసుకొని పలుచని ముక్కల్లా కోసి నేరు కళ్ల మీద పెట్టుకుంటే సరి. అందులో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాల కారణంగా కళ్ల చుట్టూ ఉన్న వాపు ఇట్టే తగ్గిపోతుంది.



**రోజ్‌వాటర్‌తో...** రోజ్‌వాటర్‌లో ముంచిన దూదిని కళ్లపై పెట్టుకొని పలుచని వస్త్రంతో కప్పేయాలి. ఈ విధంగా 15 నుంచి 20 నిమిషాలు చేసిన తర్వాత కళ్లను చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఫలితంగా వాపు తగ్గి, అలసిన కళ్లు తిరిగి సాధారణ స్థితికి చేరుకుంటాయి.

**చల్లని స్పూన్‌తో...** ఒక స్టీల్ స్పూన్ తీసుకొని ఫ్రిజ్‌లో పెట్టి కాసేపు ఉంచాలి. తర్వాత దాన్ని ఫ్రిజ్ నుంచి బయటకు తీసి చల్లని నీళ్లతో కడగాలి. ఇప్పుడు దానిని కళ్ల మీద పెట్టుకోవడం లేదా స్పూన్‌ని ఉపయాఎగించి కళ్ల చుట్టూ మృదువుగా మర్దన చేసుకోవడం వల్ల కంటి చుట్టూ ఉన్న వాపు తగ్గి కళ్లు ప్రకాశవంతంగా మారతాయి.



**బేబీ ఆయిల్‌తో...** గోరువెచ్చని నీటిలో కొన్ని చుక్కట బేబీ ఆయిల్ వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంలో ముంచిన దూది కళ్లపై ఉంచి 14 నుంచి 20 నిమిషాల పాటు అలా పడుకొని విశ్రాంతి తీసుకోవాలి. బేబీ ఆయిల్‌లో ఉండే విటమిన్ 'ఇ' వల్ల ఉబ్బిన కళ్లు తిరిగి సాధారణ స్థితికి చేరుకుంటాయి. ❑

# ఓ చిన్న పల్లె నుంచే పెను మార్పు



వాళ్లలో ఎవరూ చదువుకోలేదు. ఊరుదాటిందీ తక్కువే. కానీ ఓ బృందంగా వాళ్ల క్రమశిక్షణ, నమ్మకం, పట్టుదల, ఎదగాలన్న తపన అధికారుల్ని ఆకట్టుకున్నాయి. ఆ లక్షణాలే లక్షలు పెట్టుబడిగా అందించి మరీ వాళ్లని వ్యాపారులుగా మార్చేలా చేశాయి. అధికారుల నమ్మకాన్ని వమ్ముచేయకుండా ఓ చిన్న పల్లె నుంచే పెను మార్పుని తెస్తోందా మహిళా బృందం! ఆ మహిళలెవరు. వాళ్లు తెస్తోన్న మార్పేమిటంటే..

గిరిజనుల్లో బాగా వెనకబడిన తెగల్లో కొలాం ఒకటి. వీరిని ఆదిమ గిరిజనులు (ప్రిమిటివ్ ట్రైబల్ గ్రూప్స్)గా పరిగణిస్తారు. వీరు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 45 వేలమంది ఉన్నారు. ప్రభుత్వం ఎన్నో పథకాల్ని తెస్తున్నా పోషకాహారలోపం, రక్తహీనత, తక్కువ బరువు.. మొదలైన సమస్యలు ఆ తండాల్లో తాండవిస్తాయి. ఈ సమస్యను ఎలాగైనా పరిష్కరించాలనుకున్నారు ఐటిడిఎ ఉట్నూరు అధికారులు. ఆ బాధ్యతను ఆసిఫాబాద్ మండలంలోని కౌటగూడకు చెందిన ఓ మహిళా సంఘానికి అప్పగించారు. దీన్లో మంజుల, పుష్పలత, సహా పది మంది ఉన్నారు. కొలాం తెగకే చెందిన వీళ్లు పోడు భూముల్ని సాగు చేస్తుంటారు. వ్యవసాయ కూలీలుగానూ వెళ్తుంటారు. తమ సంఘానికి వచ్చిన రుణాలతో చిన్న దుకాణాలు నడిపే వారు ఒకరిద్దరు. మరికొందరు పశువులు కొన్నారు. వ్యసాయానికి పెట్టుబడిగా ఉపయోగించడం చేసేవారు. లాభనష్టాలతో సంబంధం లేకుండా సకాలంలో వడ్డీతో సహా రుణ మొత్తాన్ని చెల్లించేవారు. వీరి ఆర్థిక క్రమశిక్షణ, శ్రమించే గుణం చూసిన అధికారులు పోషకాహార తయారీ బాద్యతని అప్పగించాలనుకున్నారు. ఒక్కొక్కరూ రూ.50వేలు చొప్పున అయిదు లక్షలు పోగుచేసి పెట్టుబడి పెడితే ఆహార పదార్థాలు తయారుచేసే యూనిట్ నెలకొల్పడంలో సాయపడతామనీ, ఏడాది పొడవునా ఉపా నొందిచ్చన్నారు. గ్రామ, మొదలం దాటి వెళ్లింది లేదు. యంత్రాలూ, వ్యాపారాలూ, అయ్యే పనేనా అని మొదట సందేహించారు. అధికారులే తయారీ ఉత్పత్తులు కొంటామని భరోసా ఇవ్వడం, వాటిద్వారా తమ తెగ వాళ్లకే ఆరోగ్యం మెరుగవ్వడం లాంటి విషయాలు ఆలోచింపజేశాయి. చివరకు అంగీకరించారు. కూలీ డబ్బులూ, పంట అమ్మగా వచ్చిన మొత్తం అప్పులు చేసి.. డబ్బు తెచ్చారు.

**ఇక్రిశాట్‌లో శిక్షణ....** హైదరాబాద్‌లోని ఇక్రిశాట్‌లో గతేడాది జులైలో చిరుధాన్యాలతో ఆహార పదార్థాల తయారీని నేర్చుకున్నారు. చిరుధాన్యాల్లో ఉండే పోషకాల గురించి వివరంగా తెలుసుకున్నారు. అపైన ఆసిఫాబాద్ మండలం సాలేగూడలో ఆగస్టులో శ్రీ ఆంజనేయ డ్రైఫూట్స్ ఇండస్ట్రీని ప్రారంభించారు. రూ.5 లక్షలకు అదనంగా ఐటిడిఎ రూ.24 లక్షలు రుణంగా ఇవ్వడంతో ఆహార పదార్థాల తయారీ, ప్యాకింగ్ యంత్రాలు కొనుగోలు చేసి తయారీ యూనిట్‌ని ప్రారంభించారు. ఐటిడిఎ అధికారులూ, ఇక్రిశాట్ పరిశోధక విద్యార్థులూ దగ్గరుండి నెలపాటు తోడ్పాటునందించారు.

**బిసిసి ముడిసరుకు...** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కొలాం తెగకు చెందిన వారిలో దాదాపు 12 వేల మంది రక్తహీనత, బరువు తక్కువ సమస్యలతో బాధపడుతున్నారని అధికారులు గుర్తించారు. వీరందరికీ ఈ మహిళా సంఘం చిరుధాన్యాలతో చేసిన ఆహార పదార్థాలను అందిస్తోంది. గిరిజన సహకార సంస్థ ముడి సరుకులు అందించడమే కాకుండా ఇక్కడ తయారైన ఆహార పొట్లాలను కొని అంగన్వాడీ కేంద్రాలకు అందిస్తోంది. ప్రస్తుతం స్వీట్‌మీల్ పొడి కెజి రూ.100, జావార్ మీల్ పొడిరూ.80 చొప్పున విక్రయిస్తున్నారు. వీటిని వేడి నీటిలో కలిపి తినేయొచ్చు. జొన్నలు, కొర్రలు, సామలు, పెసరపప్పు, శనగలు, పల్లీలతో జావార్ మీల్, మల్టీ గ్రెయిన్ మీల్ తయారుచేయగా.. జొన్నలు, కిస్మిస్, బాదం, బెల్లంతో స్వీట్ మీల్ తయారుచేస్తున్నారు. ఈ ఆహారం అందిస్తూ 45 రోజులకోసారి హిమోగ్లోబిన్ స్థాయిల్ని పరీక్షిస్తూ, పిల్లల బరువునీ ఆరా తీస్తూ వచ్చారు అధికారులు. ఏడాది తిరిగేసరికి ఈ ప్రాంతాల్లో ప్రసూతి మరణాలు 21 నుంచి 7కు తగ్గాయి. గర్భిణుల రక్తహీనత మరణాలు 18 నుంచి సున్నాకు చేరాయి. బరువు తక్కువగా ఉన్న పిల్లల సంఖ్య 13,100 నుంచి 4100కు తగ్గింది. రోజుకు వెయ్యి కిలోల ఆహార ఉత్పత్తుల తయారీ, ప్యాకింగ్ చేస్తున్నారీ మహిళలు. ఖర్చులు పోను వాటిపైన రూ.16 వేల లాభం వస్తోంది. మరోవైపు సొంత వారి ఆరోగ్యాన్ని కాపాడుతున్నారు. ఏడాదిలోనే ఒక్కొక్కరికీ రూ.1.5-2 లక్షల ఆదాయం వచ్చింది. ఒకప్పుడు కలగానే ఉన్న పిల్లల ఉన్నత చదువుల్ని ఇప్పుడు నిజం చేసుకుంటున్నారు. తాము బడి ముఖం చూడకపోయినా పిల్లల్ని నగరాల్లో ఇంజినీరింగ్, నర్సింగ్.. లాంటివీ చదివిస్తున్నారు. త్వరలో బయట వారికీ తమ ఉత్పత్తుల్ని అమ్మడం ద్వారా వ్యాపారాన్ని మరింత విస్తరిస్తామంటున్నారు. ❑

# ఇల్లాలికిష్టమైన శనగలు

సాయంత్రం అలా షికారుకి వెళ్తోంటే చాట్ బండార్ ఘుమఘుమలు ఆకర్షిస్తాయి. మనకు తెలియకుండానే అడుగులు అటు వైపు పడతాయి. పానీపూరీ, ఆలూచోలే, రగడచాట్, టిక్కా తయారీలో ప్రధానమైనవి శనగలే. వీటి ఎన్నో రకాలున్నా చిన్నగా, పొగాకు రంగులో ఉండే దేశీ, లేత గోధుమ రంగులో కాస్త పెద్దగా ఉండే కాబూలీ రకాలు ముఖ్యమైనవి. ఇంతకీ శనగలు మనమెందుకు తప్పకుండా తీసుకోవాలో, వాటితో శరీరానికి ఎన్ని పోషకాలు అందుతాయో తెలుసుకుందాం..



- శనగల్లో ప్రొటీన్లు కాపర్, ఐరన్, జింక్, భాస్వరం, మెగ్నీషియం, థయామిన్, పొటాషియం, పిండి పదార్థాలు, విటమిన్లు ఉన్నందున మంచి పోషక ఆహారం. చారెడు నానబెట్టిన శనగలు తింటే నీరంస, నిస్సత్తువ ఆవరించవు.
- తేలిగ్గా స్నాక్స్ చేయొచ్చు కనుక ఇల్లాలికి ఇవి మహా ఇష్టం. కాయ గూరలేవీ లేకుంటే అల్లం, వెల్లుల్లి, మసాలా దట్టించి శనగల కూర చేసుకోవచ్చు. అన్నం, చపాతీ.. ఎందులోకైనా అదుర్సే.
- మాంసాహారం తినని వారికి ఇవి మంచి ప్రత్యామ్నాయం. బరువు పెరగనీయవు, శరీరానికి పటుత్వం లభిస్తుంది.
- గ్లైసెమిన్ లక్షణాలు తక్కువగా ఉండటాన శరీరం వీటిని గ్రహించడానికి, జీర్ణమవడానికి కాస్త ఎక్కువ సమయమే పట్టినా. గ్లైసెమిక్, ఎమిలోజ్‌ల కారణంగా రక్తంలో చెక్కెర, ఇన్సులిన్‌ల స్థాయి వేగంగా పెరగదు. మధుమేహంతో బాధపడుతున్నవారికి మేలైనవి.
- వీటిలో ఉన్న క్యాల్షియం, మెగ్నీషియం, ఇతర పోషకాలు ఎముకలను దృఢంగా ఉంచుతాయి. కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తాయి. దాంతో హృద్రోగాలు వచ్చే అవకాశం తక్కువ.
- సెలీనియం, కొలిన్, జింక్ తదితరాల వల్ల మెదడు పనితీరు బాగుంటుంది. సంతానోత్పత్తి సామర్థ్యం పెరుగుతుంది.
- పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ వంటి జీవప్రక్రియ రుగ్మతలు తగ్గుతాయి. శనగలు పేగుల కదలికలను వేగవంతం చేయడంలో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది.
- దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న వారికి మంచి ఆహారం.
- రుచిగా ఉంటూ, చవకగా దొరికే శనగలతో పంజాబీ చోఎలే, చనా మసాలా, షామీ కబాబ్, చోలే భటూరా, శనగల పులావ్, చాట్, పాలక్ చోలే, కడాలా కర్రీ, ఆలూ చనా కర్రీ లాంటి ఎన్నో రకాల వంటకాలు చేసుకోవచ్చు. ❑

# ఆన్‌లైన్ షాపింగ్‌తో జాగ్రత్త



దీపావళి పండగ రోజులు సమీపిస్తున్నాయి. నెట్టింట అడుగుపెడితే చాలు.. చుట్టూ కళ్లు చెదిరే ఆఫర్లు మరి అవి సురక్షితమేనా?

- ఇప్పుడు ఆన్‌లైన్‌లో వ్యాపారం చేస్తున్న వారెందరో! అయితే అవన్నీ సురక్షితమైనవే అని చెప్పలేం. కాబట్టి సరిచయమున్న, నమ్మకమైన వాటిల్లోనే కొనుగోళ్లు చేపట్టండి. కొత్తదానన్ని ప్రయత్నించినా.. అవసరమైన దానికంటే ఎక్కువ సమాచారం ఇవ్వకండి. పర్సనలైజ్‌డ్ ఎక్స్‌పరీయన్స్ పేరుతో లింగం, వయసు, పుట్టినరోజు వంటివి అడగడం సహజమే! దానికి తోడు ఆధార్ బ్యాంక్ అకౌంట్ సేవ్ చేయడం లాంటివి అడుగుతోంటే ఆలోచించాల్సిందే !
- పాస్‌వర్డ్‌లను సాధారణంగానే మరిచిపోతుంటాం. అందుకే చాలామంది అన్నింటికీ ఒకే పాస్‌వర్డ్ పెడుతుంటారు. అదే తప్పంటారు నిపుణులు తరచూ ఉపయోగించే ఆన్‌లైన్ షాపింగ్ సైట్లకూను ఒక్కోదానికి ఒక్కో పాస్‌వర్డ్ తప్పనిసరి అంటున్నారు. అలాగని తేలికైన వాటిని ఎంచుకోవద్దట. అక్షరాలు, నంబర్లు ప్రత్యేక గుర్తులతో కూడి ఉండేలా చూసుకోవాలి.
- తగ్గింపు.. సంస్థలు వినియోగదారులను ఆకర్షించే మంత్రం. ధర తగ్గతోంది కాబట్టి, మనమూ తీసుకోవడానికి ఆసక్తి చూపుతాం. కానీ ఎంతవరకూ? నలభై, యాభై వేల రూపాయలది రూ.4-5 వేలకు వస్తుందంటే నమ్మశక్యమేనా! అలాంటివాటిని నమ్మకపోవడమే మంచిది. లేకుంటే డబ్బులు కోల్పోవడమో, పాడైపోయిన లేదా తక్కువ నాణ్యతవి అందుకోవడమో జరుగుతుంది. ఏదైనా మనకు నష్టమే.
- పండగలు, వేడుకల్లో స్నేహితుకలు గిఫ్ట్ ఇవ్వాలనుంటాం. ఏం తీసుకోవాలో తెలియనప్పుడు గిఫ్ట్‌కార్డులను ఇవ్వడం ఇప్పుడు సాధారణమైంది. నమ్మకమైన సంస్థదే తీసుకోండి. వీటికీ కొన్ని నిబంధనలుంటాయి. వాటన్నింటినీ జాగ్రత్తగా గమనించాకే తీసుకుంటే అవతలివారికి ప్రయాజనకరం. ❑

# కండిషనర్ రాస్తున్నారా?



ఎన్ని రకాల ఉత్పత్తులు వాడుతున్నా జుట్టు రాలుతుంటే ఈ సహజ కండిషనింగ్ ప్యాక్‌లు వాడి చూడండి. ఫలితం ఉంటుంది.

- రెండు గుడ్ల తెల్లసొనలో చెంచా చొప్పున ఆలివ్ నూనె. వెనిగర్, తేనె వేసి బాగా కలపాలి. ఆపై దీన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకూ పట్టించాలి. ఆపై హెయిర్‌క్యాప్ పెట్టి, పది నిమిషాల తర్వాత గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేస్తే సరి.
- కప్పు అరటిపండు గుజ్జులో కొద్దిగా పాలు, చెంచా చొప్పున తేనె. ఆలివ్‌నూనె.. గుడ్డు కలిపి బాగా మిక్స్ చేయాలి. ఈ మిశ్రమాన్ని తలకు ప్యాక్ వేస్తే మంచి కండిషనర్‌లా పనిచేస్తుంది. వెంట్రుకలు రాలే సమస్య తగ్గుతుంది.
- చెంచా కొబ్బరినూనెలో చెంచా చొప్పున తేనె, నిమ్మరసం, గులాబీనీరు, పెరుగు వేసి బాగా కలపాలి. తలస్నానం చేశాక ఈ మిశ్రమాన్ని జుట్టుకు రాసి రెండు నిమిషాల ఆగి మరోసారి చన్నీళ్లతో శుభ్రం చేస్తే చాలు. ❑

## చెలి చిట్కా

కూరల్లో ఉప్పు ఎక్కువైతే కాస్త బియ్యం పిండి కలపండి. రుచిగా ఉంటుంది.



# ఉపవాసం ఎలా చేయాలి..

వారంలో ఒకరోజు ఉపాసం ఉండేవారు కొందరైతే.. మహాశివరాత్రి, ఏకాదశి తిథులూ, ఇతర ప్రత్యేక మాసాలు, పర్వదినాల్లో ఉపావాస దీక్షను పాటిస్తారు మరికొందరు. నిజానికి ప్రత్యేక పర్వదినాలలో పూజలతో స్తోత్ర పారాయణాలతో దైవ చింతనలో గడపాలని మన పెద్దలు చెబుతారు. అలాంటప్పుడు ఆహారం తీసుకోకపోవడం ఉపవాసంగా భావిస్తారు.



కానీ అసలు ఉపవాసం అంటే.. ' ఉపే -సమీపే వాసం( ఉప వాసం. సతు కాయస్య శోవనమ్ అని పెద్దలు సెలవిచ్చారు. అంటే దైవ చింతనకు దగ్గర ఉండటం ఉపవాసం. అంతేకాని ఏమీ తినకుండా శరీరాన్ని వుష్కింప చేయడం కాదని మన సంప్రదాయం స్పష్టంగా చెప్పింది. కడుపునిండా తింటే కంటినిండా నిద్ర వస్తుంది. ప్రకృతి అవసరాల కోసం ఒకటికి రెండుసార్లు వెళ్లాల్సి వస్తుంది... భోజనం సిద్ధం చేసుకోవడానికీ కొంత సమయం పెట్టుకోవాలి. వీటన్నింటి కారణంగా దైవచింతనలో ఎక్కువ సైమయం గడిపే అవకాశం ఉండదు కాబట్టే ఉపవాసం రోజున బోజనం మానేసే ఆచారం దలయ్యింది. నేటి దేశకాల పరిస్థితుల దృష్ట్యా ఉపవాసం చేయాలనుకున్నప్పుడు పండ్లు, పాలు వంటి సాత్త్విక ఆహారం పరిమితంగా తీసుకుని వీలైనంత ఎక్కువ సమయం దైవచింతనకు గడపవచ్చు. కాకపోతే ఉపవాసం పేరుతో ఒక రోజు భోజనం మానేయడం వల్ల ప్రయోజనం లేకపోలేదు. మనిషికి విరామం అవసరమైనట్టే మన జీర్ణకోశానికి కూడా అప్పుడప్పుగడూ విశ్రాంతి కల్పించడం తప్పనిసరి. వారానికో, పక్షానికో, నెలకో ఒక రోజు లేదా కనీసం ఒక పూట ఆహారం తీసుకోకుండా ఉంటే జీర్ణకోశానికి విశ్రాంతి లభిస్తుంది. తద్వారా జీర్ణప్రక్రియ మరింత చురుగ్గా సాగుతుంది. ఆరోగ్యమూ మెరుగుపడుతుంది. ఈ కారణం లోనూ ఉపవాసం పేరిట అప్పుడప్పుడూ భోజనం మానుకోవడం మంచిదే.



ఆధ్యాత్మికం

# చపాతీ పిండిని ఫ్రిజ్‌లో..



గోధుమ పిండితో చపాతీ, పూరీ, పరాఠా, ప్యాన్ కేక్స్.. వంటి వివిధ రకాల వంటకాలు చేసుకోవడం మనకు అలవాటే. అయితే పిండి మిగిలిపోయినప్పుడు, ఎక్కువగా ముందే కలుపుకొన్నప్పుడు.. దాన్ని ఫ్రిజ్‌లో పెట్టుకొని మరో పూట ఉపయోగించుకోవాలనుకుంటారు చాలామంది. అయితే దీనివల్ల పలు రకాల అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు.

అదే కారణమా? .. పిండి కలిపిన రెండు గంటల తర్వాత అందులో రసాయనిక మార్పులు జరగడం.. బ్యాక్టీరియా, ఫంగస్‌లు అభివృద్ధి చెందడం మొదలవుతుంది. తద్వారా అందులో కొన్ని రకాల విషతుల్యాలు పెరిగిపోతాయి. ఇవి వివిధ రకాల జీర్ణ సంబంధిత సమస్యలకు దారితీస్తాయి. పైగా లోపలి పొర తాజాగానే ఉన్నా.. పై పొర నల్లగా మారడం మన గమనిస్తాం. అంటే దానిపై ఫంగస్ వృద్ధి చెందిందని అర్థం అంటున్నారు నిపుణులు. ఇలాంటి పిండితో చపాతీలు చేసుకోవడం వల్ల అవి రుచించకపోగా ఆరోగ్యానికీ హాని చేస్తాయి. కాబట్టి పిండి కలిపిన రెండు గంటల్లోపే దాన్ని ఉపయోగించకునేలా, అవసరం ఉన్నంత మేర ఏ పూటకు ఆ పూట కలుపుకోవడమే మేలంటున్నారు నిపుణులు.

**ఈ సమస్యలొస్తాయ్ !** ◆ మిగిలిపోయిన పిండిని ఎక్కువ సమయం ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల వాటిలోని పోషకాలు నశిస్తాయి. సాధారణంగా గోధుమ పిండిలో క్యాల్షియం, ఐరన్, మెగ్నీషియం, జింక్, అమైనో ఆమ్లాలు.. వంటివి ఉంటాయి. గంటలు గడిచే కొద్దీ ఇవి తొలగిపోయి.. సూక్ష్మక్రిములు వృద్ధి చెందుతాయి. ఫలితంగా అజీర్తి, కడుపునొప్పి, విరేచనాలు వంటిజీర్ణ సంబంధ సమస్యలు తలెత్తుతాయి. ◆ పిండిని ఎక్కువ సేపు ఫ్రిజ్‌లో పెట్టడం వల్ల.. ఫ్రిజ్‌లోని వాయువులు పిండిలోకి చేరే ప్రమాదం ఉంది. ఇది వివిధ రకాల అనారోగ్యాలకు, ఒకోకసారి ఫుడ్ పాయిజనింగ్‌కూ కారణముతుందని చెబుతున్నారు నిపుణులు. ◆ నానబెట్టన పిండి గంటలు గడిచే కొద్దీ త్వరగా పులుస్తుంది. అయితే ఇది మరీ ఎక్కువగా పులియడం వల్ల అందులో వృద్ధి చెందే బ్యాక్టీరియా హానికరంగా మారుతుంది. ఇలాంటి పిండితో చపాతీలు చేసుకొని తినడం వల్ల అది అరగకపోగా.. కడుపంతా పట్టేసినట్లుగా అవుతుంది. తద్వారా మలబద్ధకం సమస్య తలెత్తుతుంది. ◆ ఇలాంటి పిండితో చపాతీలు చేసుకొని తీసుకోవడం వల్ల రోగనిరోదక వ్యవస్థ పైనా ప్రతికూల ప్రభావం పడుతుంది. ఫలితంగా వివిధ రకాల ఇన్ఫెక్షన్ల బారిన పడే ప్రమాదం ఎక్కువంటున్నారు నిపుణులు. ◆ కొంతమంది పిండి కలిపే క్రమంలో కొద్దిగా పాలు, ఇతర పాల పదార్థాల్ని కూడా ఉపయోగిస్తుంటారు. అయితే దీనివల్ల పిండి త్వరగా పాడై పోయే ప్రమాదం ఉంటుందట. ◆ సమయం గడిచే కొద్దీ పిండిలోని స్టార్ చక్కెరలుగా రూపాంతం చెందుతాయని, వీటిని తీసుకుంటే మధుమేహ సమస్య పొంచి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. సాధ్యమైనంత వరకు పిండిని ఏ పూటకు ఆ పూటే, సరిపడే మోతాదులో కలుపుకోవడం మేలంటున్నారు నిపుణులు. అయితే ఒకవేళ మిగిలితే ఫ్రిజ్‌లో భద్రపరిచేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. మిగిలిన పిండిని అల్యూమినియం ఫాయిల్ కవర్‌లో, లోపల గాలి లేకుండా దగ్గరికి చుట్టి ఫ్రిజ్‌లో పెట్టవచ్చు. ❑



## ఫైనల్స్‌కు దూసుకువెళ్లిన
# భారత్ మహిళలజట్టు

**సిల్‌హెటి:** మహిళల ఆసియాకప్‌లో భారత్ ఫైనల్‌కు దూసుకువెళ్లింది. థాయిలాండ్‌పై 74 పరుగుల తేడాతో విజయంసాధించి ఫైనల్‌కు చేరింది. మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన భారత్ 20 ఓవర్లకు ఆరువికెట్లు కోల్పోయి 148 పరుగులుచేసింది. ఓపెనర్ షఫాలివర్మ 28 బంతుల్లో ఒకసిక్స్ ఐదుఫోర్లతో 42పరుగులుచేసింది.
కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ నాలుగుఫోర్లతో 36 పరుగులుచేసింది. జెమీమారోడ్రిగ్స్ 27, పూజావస్త్రాకర్17, స్మృతిమంధాన 13 పరుగులుచేసాడు. థాయిలాండ్ బౌలర్లలో టిప్పోచ్ మూడు వికెట్లు తీయగా బూచతం, ఫన్నిత మాయ, తిపట్సా పుట్టావోంగ్ తలో వికెట్‌తీసారు.
149 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన థాయిలాండ్ 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 74 పరుగులుమాత్రమే చేసింది. కెప్టెన్ నరుఎమోల్‌చైవాయి 21పరుగులుచేయగా నత్తబూచతం 21 పరుగులుచేసింది.
భారత బౌలర్లలో దీప్తిశర్మ నాలుగు ఓవర్లలో ఏడుపరుగులిచ్చి మూడు వికెట్లు తీసింది. రాజేశ్వరి గైక్వాడ్ రెండు వికెట్లు తీయగా రేణుకసింగ్, రాణా, షఫాలివర్మ తలోవికెట్ తీసారు. భారత్ ఫైనల్‌లో పాకిస్థాన్‌లేదా శ్రీలంకతో తలపడే అవకాశం ఉంది.

## దాదా తొలగింపు వెనుక
# ధోనీ హస్తం?




**ముంబయి:** బిసిసిఐ అధ్యక్షపదవినుంచి సౌరభ్ గంగూలీని తప్పించడంలో తెరవెనుక మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్‌ధోనీ పాత్ర ఉందా? ఎందుకు ధోనీ చేయాల్సి వచ్చిందన్న అంశంపై ఉత్కంఠభరితమైన చర్చ కొనసాగుతోంది. బిజెపి రాజకీయాలకు గంగూలీ బలయ్యాడని టిఎంసి ఎంపిలు ఆరోపిస్తే జైషా వెన్నుపోటువల్లనే బిసిసిఐచీఫ్‌గా తప్పుకున్నాడని దాదా ఫాన్స్ ఆరోపించారు. అలాగే కర్మఫలం అనుభవించక తప్పదని కోహ్లిఫ్యాన్స్ చీర్స్ కొడుతున్నారు. టీమ్ ఎంపికలో అతిజోక్యం, బోర్డులో దాదాగిరి సభ్యులకు నచ్చలేదని దాంతో రెండోసారి బిసిసిఐ అధ్యక్షుడుగా కొనసాగేందుకు నిరాకరించారని ప్రముఖ క్రీడావెబ్‌సైట్లు విశ్లేషిస్తున్నాయి. తాజాగా దాదా తొలగింపు వెనుక ధోనీ హస్తం కూడా ఉందని అంచనా. సిఎస్కె యజమాని మాజీబిసిసిఐ ఛీఫ్ శ్రీనివాసన్‌తో గంగూలీ ధోనికి చెక్‌పెట్టాడని ప్రచారం ఊపందుకుంది. బిసిసిఐకి అధ్యక్షుడిగాపనిచేసిన శ్రీనివాసన్ గంగూలీ పనితనంపై విమర్శలు చేసారట. రోజర్‌బిన్నీని బిసిసిఐచీఫ్‌గా నియమించాలని బిసిసిఐ సమావేశంలో బలంగా వాదనలు వినిపించారనట. సిఎస్కెబాస్ ఏంచేసినా వెనుక మహేంద్రసింగ్‌ధోనీ హస్తం ఉంటుందనన్నది తెలిసిందే. బిసిసిఐచీఫ్‌గా బాధ్యతలుచేపట్టిన వెంటనే గంగూలీ ధోనీకి చెక్‌పెట్టాడు. భవిష్యత్తుకోసం నిర్ణయాలు తప్పవన్నాడు. దీనితోనే ధోనీ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. భారత జట్టుకు మూడు ఐసిసి టైటిళ్లు అందించినధోనీకి బిసిసిఐ కనీసం వీడ్కోలు మ్యాచ్‌కూడా ఏర్పాటుచేయలేదని కనీసం ప్రయత్నం కూడాచేయలేదని అందువల్లనే ధోనీ అక్కసుతో ఉన్నట్లు ధోనీ ఫ్యాన్స్ వాదన.అయితే రిటైర్మెంట్ తర్వాత టి20 ప్రపంచకప్, 2021 టోర్నీకి మెంటార్‌గా నియమించారు.
రవిశాస్త్రి, కోహ్లీల సామర్థ్యంపై నమ్మకంలేకనే గంగూలీ ఈపనిచేసా డని టీమ్ ఎంపికకూడా ఆతడే చేసాడన్న ప్రచారంజరిగింది. గంగూలీని తప్పించడం వెనుక ధోనీహస్తం ఉన్నట్లు అత్యధికప్రచారం జరుగుతోంది. అయితే ఈఆరోపణలను పట్టించుకోకుండా అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, ఏరోజయినా, ఎవ్వరయినా తప్పుకోవాల్సిందేనని చెప్పి గంగూలీ హుందాగా వ్యవహరించేందుకు ప్రయత్నిస్తున్నాడు.

# ఎప్పుడైనా ఎవ్వరైనా తప్పుకోవాల్సిందే!
## బిసిసిఐ చీఫ్ సౌరభ్ గంగూలీ

**న్యూఢిల్లీ:** బిసిసిఐ ఛీఫ్‌పదవిలోగంగూలీ శకం ముగిసింది. బిసిసిఐ అధ్యక్షుడుగా మరోసారి కొనసాగేందుకు బోర్డు పెద్దలు అంగీకరించలేదన్న ప్రచారం పెరిగింది. కొత్త అధ్యక్షుడుగా 1983 ప్రపంచకప్ విజేత జట్టు క్రికెటర్ రోజర్‌బిన్నీ బాధ్యతలుచేపడతాడనే చెపుతున్నారు. అధ్యక్షపదవికి బిన్నీ నామినేషన్ దాఖలుచేసాడని సమాచారం. రెండోసారి అధ్యక్షుడుగా దాదాను కొనసాగించేందుకు బోర్డుసభ్యులు అంగీకరించకపోవడంపై చర్చనీయాంశం అయింది. బిజెపి పార్టీలో చేరకపోవడం వల్లనే ఆతనిపై వేటువేసారని తృణమూల్ కాంగ్రెస్ ఎంపిలు ఆరోపిస్తుంటేమిత్రుడిగా ఉండి జైషా వెన్నుపోటు పొడిచాడని గంగూలీ అభిమానులు చెపుతున్నారు.
కర్మఫలం అనుభవించాల్సిందేనని కోహ్లిఫాన్స్ సంబరాలతో ఉన్నారు. తాజాగా ఒక ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న దాదా స్పందించాడు. బంధన్ బ్యాంక్ కార్యక్రమంలో పాల్గొన్న దాదా బిసిసిఐ అధ్యక్ష బాధ్యతలనుంచి తప్పుకుంటున్నట్లు తెలిపాడు. అడ్మినిస్ట్రేటర్‌గా చాలాకాలం పనిచేసిన తాను దానికి మించినపనిని చేపట్టేందుకు సిద్ధం అన్నాడు. అడ్మినిస్ట్రేటర్‌గా జీవితకాలం ఉండటం వీలుపడదని ఏరోజైనా తప్పుకోవాల్సిందేనన్నాడు. భారతకెప్టెన్‌గా సేవలందించానని,క్యాబ్ చీఫ్‌గాను, బిసిసిఐ చీఫ్‌గా కూడా పనిచేసానని ఇపుడు అంతకుమించిన పనులు చేస్తానన్నాడు. ఈరెండుబాధ్యతలునిర్వర్తించడం కూడా గొప్పగా ఉందని చరిత్రను నమ్మనని, ఎవరైనా ఒక్కరోజులో అంబాని, నరేంద్రమోడీలు కాలేరని, ఆస్థాయికి చేరాలంటే నెలలకొద్దీ కష్టపడాల్సి ఉంటుందని దాదా చెప్పాడు.

## వార్నర్‌పై నిషేధం ఎత్తివేతకు
# క్రికెట్ ఆస్ట్రేలియా సమీక్ష!




**కాన్‌బెర్రా:** క్రికెట్ ఆస్ట్రేలియా డేవిడ్‌వార్నర్‌పరంగా కీలకనిర్ణయానికి వచ్చింది. ఆతనిపై విధించిన జీవితకాల కెప్టెన్సీ నిషేధాన్ని ఎత్తివేసేందుకు నిర్ణయించింది. నేడుజరిగే క్రికెట్ ఆస్ట్రేలియాబోర్డు సమావేశంలో తొలిస్టెప్‌గా కెప్టెన్సీ బ్యాన్‌కోడ్‌ను సమీక్షించనున్నది. డేవిడ్‌వార్నర్ జీవితకాల నిషేధాన్ని పూర్తిగా ఎత్తివేసే అంశంలో ప్రపంచకప్‌ముందు ఒక నిర్ణయం ప్రకటిస్తుందని అంచనా. 2018లో న్యూలాండ్స్ బాల్ ట్యాంపరింగ్ కుంభకోణంలో డేవిడ్‌వార్నర్ కీలకంగా ఉన్నట్లు నిర్ధారించిం ఆతడిని ఒకసంవత్సరంపాటు అన్నిరకాల క్రికెట్‌నుంచి సిఎ బ్యాన్‌చేసింది. ఇక తన కెరీర్‌లో ఎప్పటికీ కెప్టెన్సీ చేపట్టకూడదన్న నిర్ణయంతో వార్నర్‌పై లైఫ్‌టైమ్ బ్యాన్ విధించింది. ఇటీవలే ఆరోన్‌ఫించ్ వన్డేలకు గుడ్‌బై చెప్పడంతో సరైన లీడర్‌కోసం చూస్తున్న ఆసీస్‌మేనేజ్‌మెంట్ వార్నర్‌ను తదుపరి వన్డేకెప్టెన్‌చేసేందుకు ఈ బ్యాన్ ఎత్తివేసే ఆలోచనలో ఉంది. అనేక మంది మాజీలు, క్రికెటర్లనుంచి సూచనలు రావడంతో క్రికెట్ ఆస్ట్రేలియా తక్షణమే స్పందించింది. డేవిడ్‌గ్రౌండ్‌లో చెలరేగిపోతున్నాడని బోర్డు ఛైర్‌పర్సన్ లాచ్లాన్ హెండర్సన్ పేర్కొన్నారు. నిషేధం ఎత్తివేతకు నైతిక నియమావళిని సమీక్షించాలని, ఆంక్షలను సవరించాలా లేక కొత్తగా చేర్చాలా అనేది నిర్ణయిస్తామని బోర్డు సిఇఒ నిక్ హాక్లీ సంకేతాలిచ్చారు. వార్నర్ టెస్ట్ వైస్ కెప్టెన్‌గాకూడా పనిచేసాడు. వార్నర్ ఆస్ట్రేలియాకు కెప్టెన్‌గాపనిచేసేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలిపాడు. ఇక సర్వసభ్యసమావేశంలో క్రికెట్‌ఆస్ట్రేలియా 2021:22 సంవత్సరానికిగాను 5.1 మిలియన్ ఆస్ట్రేలియా డాలర్ల నికరనష్టంప్రకటించింది. మనకరెన్సీలో సుమారు రూ.26 కోట్లకుపైగా ఉంటుంది. అంతర్జాతీయ క్రీడా మీడియాహక్కుల మార్కెట్‌లో తిరోగమనం కారణంగా ఆదాయంలో 3.5శాతం తగ్గిందని క్రికెట్ ఆస్ట్రేలియా వెల్లడించింది. బిగ్‌బాష్ లీగ్‌కు ఆదరణపెంచే లక్ష్యంతోనే వార్నర్‌కు అలాగే స్టొయినిస్, మాక్స్‌వెల్‌లాంటిప్లేయర్లకు ప్రత్యేక ప్యాకేజిలనుకూడా ఇటీవలేక్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది.



# ఆసియాకప్‌ఫైనల్స్‌లో భారత్ వర్సెస్ శ్రీలంక

**సిల్హెట్:** మహిళల ఆసియాకప్ ఫైనల్ బెర్త్‌ను పాకిస్థాన్ మహిళలజట్టు తృటిలోకోల్పోయింది. శ్రీలంకతో గురువారం ఉత్కంఠగాసాగిన సెమీ ఫైనల్‌మ్యాచ్‌లో పాకిస్థాన్ ఒక్కపరుగుతేడాతో ఓటమి పాలయింది. సస్పెన్స్ థ్రిల్లర్‌సినిమాను తలపించిన ఈ లోస్కోరింగ్‌గేమ్‌లో విజయంతో శ్రీలంక ఈనెల 15న భారత్‌తోజరిగే ఫైనల్‌తో తలపడుతుంది. గురువారంజరిగిన సెమిఫైనల్‌లో భారత్ 74 పరుగులతో థాయిలాండ్‌పై విజయం సాధించిన సంగతి తెలిసిందే. పాకిస్థాన్ చివరి బంతికి మూడు పరుగులుచేయలేక ఓటమి పాలయింది. తొలుత బ్యాటింగ్‌చేసిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో ఆరువికెట్లకు 122పరుగులుచేసింది. లంకజట్టులో హర్షితా సమరవిక్రమా 41 బంతుల్లో ఫోర్‌తో 35, అనుష్కసంజీవని 26పరుగులతో టాప్‌స్కోరర్లుగా నిలిచారు. ఇతర బ్యాటర్లు విఫలం అయ్యారు. పాక్‌బౌలర్లలో నస్రా సంధు 17 పరుగులిచ్చి మూడు వికెట్లు, నదియా ఇక్బాల్, నిదా దార్, అన్వర్ తలో వికెట్‌తీసారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్లుకు 121పరుగులుమాత్రమేచేసి ఓటమి పాలయింది. బిస్మా మరూఫ్ 41 బంతుల్లో 4ఫోర్లతో 42, నిదాధార్ 26 బంతుల్లో 26 పోరాడినా ఫలితంలేకపోయింది. చివరి ఓవర్‌లోపాకిస్థాన్ విజయానికి తొమ్మిది పరుగులు అవసరం కాగా ఆరుపరుగులేవచ్చాయి. చివరి బంతికి మూడు పరుగులు కావాల్సిన సమయంలో చాకచక్యంగా వ్యవహరించిన శ్రీలంక రనౌట్‌చేసి విజయం అందుకుంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.